# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, డిశంబరు 17, 2004

12 వ శా. స. II స. వాల్యూం -- VIII నంబరు --3

శక సంవత్సరము - 1926, అగ్రహాయణ - 26

**FRIDAY, THE 17th DECEMBER, 2004**

**12 L.A. II S. VOL-- VIII No. - 3**

26 - Agrahayan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాష్‌ఖాన్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( రెండవ సమావేశపు తొమ్మిదవ రోజు )

**శుక్రవారము, డిశంబరు 17, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**17-12-2004**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానము గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. ప్రకటన

5. సభా సమక్షములో ఉంచిన పత్రములు

6. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగసంస్థల సమితి నివేదికలు సభకు సమర్పణ

7. ప్రభుత్వ బిల్లులు

   1. 2004, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు
   2. 2004, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసన (సవరణ) బిల్లు

      (ప్రవేశపెట్టబడినవి)

8. సంతాప ప్రతిపాదనలు

   1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎస్. లక్ష్మా రెడ్డి గారి మృతి పట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బాదిరెడ్డి అప్పన్న దొర గారి మృతి పట్ల

9. పన్నెండవ శాసనసభ రెండవ సమావేశపు గణాంక వివరములు

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము గురించి

MR. SPEAKER: I have received adjournment motion given notice of by Sri Kala Venkat Rao and others regarding collection of electricity dues of S.C., S.T., which were waived has been disallowed.

The other adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding need to discuss G.O. 610 as Government failed to implement the said G.O. and the recommendations of the House Committee report has also been disallowed.

The other adjournment motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding agitation among employees and unemployed due to indifference of the Government in implementing G.O. 610 and recommendations of the House Committee report has also been disallowed.

The other adjournment motion given notice of by Sri G. Kishan Reddy and others regarding need to discuss innumerable problems faced by farmers, rural artisans, toddy tappers etc., and to amend G.O.421 to protect the farmers has also been disallowed.

The last adjournment motion given notice of by Sri Komireddy Ramulu regarding Grants for newly upgraded Metpalli Municipality for providing civic amenities, providing house sites to poor slum dwellers and beedi workers has also been disallowed.

Now, we are going into question hour. Question No.1150, Minister for Minorities Welfare and Fisheries.

{At this stage, Hon'ble Members belonging to T.D.P., C.P.I (M), C.P.I., B.J.P. & Sri Komireddy Ramulu stood at their respective seats and demanded that their adjournment motion notices should be taken into consideration}

{Interruptions}

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ):– రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్.సి. కాలనీల్లో, ఇళ్ల విద్యుత్ కనెక్షన్స్ విషయమై చర్చించాలి. దళితుల వాడల్లో విద్యుత్ బకాయిను రద్దు చేయాలి. దళితులు, గిరిజనులంటే మీకు అంత నిర్లక్ష్యమా?

మిస్టర్ స్పీకర్ :– మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని, షార్ట్ డిస్కషన్‌లో రెయిజ్ చేసుకోవచ్చు. We can take it up in the short discussion.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి):– అధ్యక్షా, 610 జీ.ఓ. యింప్లిమెంటేషన్ నిమిత్తం చర్చ జరగాలి. హౌజ్ కమిటి ఇంటీరియం రిపోర్టు ఇచ్చింది. తెలంగాణాలో ఏమి జరుగుతోందో అందరికి తెలుసు.

శ్రీ నోముల నర్శింహయ్య (నక్రికల్):– అధ్యక్షా, హౌజ్ కమిటి, ఇంటీరియం రిపోర్టుని ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎట్లా?

{Interruptions}

MR.SPEAKER :Today is last day of the sessions. We have lot of agenda, please cooperate. సభ్యులు సహకరించకపోతే ఎట్లా? క్వశ్చన్ అవర్ సమయం వృధా అవుతోంది. ఈ రోజు చాలా ఎజండా ఉంది. I am sorry, please take your seats.

{Interruptions}

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్):–నాలుగు రోజుల నుండి శాసనసభలో చర్చకు కోరుతున్నాము. రైతుల విషయాన్ని సభలో చర్చించాలి. రెండు వేల మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు.

{Interruptions}

MR.SPEAKER : I am sorry, we are losing the time.

శ్రీ నోముల నర్శింహయ్య :– అధ్యక్షా, హౌజ్ కమిటి రిపోర్టుకి విలువలేకపోతే ఎట్లా? జీ.ఓ. నెం. 610పై మీ స్టాండ్ ఏమిటి?

{Interruptions}

మిస్టర్ స్పీకర్ :– నర్శింహయ్యగారు, వెంకటరెడ్డి గారు మీరు వినండి. మీరు లేవనెత్తిన అంశాలు, నాన్ అఫీషియల్ రిజల్యూషన్‌లో, 'రీజినల్ ఇంబ్యాలెన్‌సెస్' విషయం ఈ రోజు చర్చకు వస్తోంది. అప్పుడు మీరు మెన్షన్ చేయండి. All your adjournment motion notices have been listed in the agenda in some form or the other. There is an opportunity for you to discuss.

SRI M.A. GAFOOR(Kurnool): We would like to know whether this Government is sincere to implement G.O.610 or not? Let the Government clarify it.

MR. SPEAKER: When every thing is listed in the agenda, why are you wasting the time of the House? Please take your seats.

{At this juncture, the Hon'ble Members belonging to C.P.I.(M) & C.P.I. resumed their seats}

శ్రీ పి.కేశవ్ :- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్.సి. కాలనీల్లో ఇళ్ల విద్యుత్ కనెక్షన్స్ విషయమై చర్చించాలి. దళితుల వాడల్లో విద్యుత్ బకాయిను రద్దు చేయాలి. దళితులు, గిరిజనులంటే మీకు అంత నిర్లక్ష్యమా?

{Interruption from Sri P.Kesav}

మిస్టర్ స్పీకర్ :- సభ్యులు సహకరించాలి. Every body should cooperate so that we can finish the agenda. You have made your points very clear. Please take your seats.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట):- మేము సహకరిస్తాము. మీరు మాకు అవకాశం ఇవ్వాలి.

{At this stage, the Hon'ble Members belonging to T.D.P. also resumed their seats}

శ్రీ నరేష్‌కుమార్ అగర్వాల్ (ఇచ్చాపురం):- అధ్యక్షా,

(అంతరాయం )

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, రైతుల కాళ్లకు సంకెళ్లు వేశారు. రైతుల విషయాలను సభలో చర్చించాలి. రెండు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. రైతుల సమస్యలను చర్చించకుండా సభ వాయిదా వేయరాదు.

( రైతు కాళ్లకు సంకెళ్లు వేసి ఉన్న ఒక ఫోటోను సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డి స్పీకర్‌కి చూపించారు.)

(అంతరాయం )

MR. SPEAKER: After question hour, we will take up short discussion. దయచేసి మీరు కూర్చోండి. మీరు ఎజెండా చూడండి.

**{Interruptions}**

What is this? I have made it so clear that the business is listed in the agenda and you have an opportunity to raise it. How do I explain it to you?

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- ఈ రోజు శాసనసభ సమావేశాల చివరి రోజు. ఈ రోజైనా చర్చించకపోతే ఎట్లా. జి.ఓ. నెం.421, 420 గా మారింది. ఆత్మహత్యలకు పాల్పడిన రైతులను, వారి కుటుంబాలను ఆదుకోవాలి. రెండు వేల మంది రైతులను, ఆదుకొనే విధంగా వీరి విషయంలో ముఖ్యమంత్రి గారు ప్రకటన చేయాలి.

MR. SPEAKER: You are unnecessarily wasting the time of the House. దయచేసి కూర్చోండి. స్పీకర్ కూర్చోమన్నప్పుడు కూర్చోవాలి. ఏమైనా అభ్యంతరాలు ఉంటే, స్పీకర్ చెప్పిన తరువాత లేచి చెప్పాలి. రైతుల విషయమై అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. Today, we have short discussion on Power Supply in the state including agriculture pump sets. ఇది రైతాంగానికిసంబంధించిందే. కాబట్టి, మీరు అప్పుడు అడగదలచుకొన్న అంశాలను అడగవచ్చు. Two Members holding up the time of the House is not good. I request some body to kindly advise him.

శ్రీ జి.కిషన్‌రెడ్డి :- నేడు సమావేశాల ఆఖరి రోజు. నాగులు పర్యాయాలు వాయిదా తీర్మానం ఇచ్చాము. ఒక్క రోజు కూడా చర్చ జరగలేదు.

( అంతరాయం )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఇచ్ఛాపురంలోని మత్స్య కారులకు నష్టపరిహారం చెల్లింపు

ప్రశ్న నెం.81(1154)

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ – గౌరవ నీయులైన అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గాయ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. 2003 సంవత్సరంలో బహుదా నదీ వరదలలో శ్రీకాకుళం జిల్లా , ఇచ్ఛాపురం లోని కంద్ర కమ్యూనిటీ ప్రజలు సమారు ఒక కోటి విలువగల తమ చేపలు పట్టే బుట్టలు కోల్పోయిన విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం జరిగిందా?

బి. అయితే, వారికి నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ ఫరీదొద్దీన్):**

ఎ. అవునండి.

బి. ఈ విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ ఎ.నరేష్ కుమార్ : అధ్యక్షా, ఇచ్ఛాపురం నియోజక వర్గంలో, ఇచ్ఛాపురం, ఈదుపురం, కవిటి, కళింగపట్నం, మాణిక్యపురం గ్రామాల్లో కంద్రజాతీయులైన స్వదేశీ మత్స్యకారులు సుమారు 3500 కుటుంబాలు సముద్రేతర జలవనరుల్లో ప్రభుత్వానికి లీజు చెల్లించుకొని చేపల వేటతో జీవిస్తుంటారు. నీరు ప్రధానంగా బంగాళాఖాతం నుండి పోటు నీరు , నిలువ ప్రదేశాల్లో (స్వాంప్ తంపర ) వెదురు బద్దలతో తయారు చేసిన “ తడికెలు, మావులు ,ఎర్రబుట్టలు, వలలు సహాయంతో చెక్క పడవలపై చేపల వేట సాగిస్తుంటారు. 2003 సంవత్సరంలో వచ్చిన బారావర్షములకు బాహుదా నదికి రికార్డు స్థాయిలో నీరు

వచ్చి పొంగి పొర్లడం వల్ల తంపరలో గల వెదురు వేట ఉపకరణాలు, చెక్కపడవలు, బాహుదా నదిలో వేసిన ఉపకరణాలు మొత్తం కొట్టుకొని పోయి కోట్లాది రూపాయల ఇఆస్థి నష్టం కంద్ర జాతీయులకు సంభవించింది. ఒక్క ఈదుపురం గ్రామానికి చెందిన మత్స్యకారులవే సుమారు రూ. 50 లక్షల ఆస్థి నష్టం సంభవించింది. మొత్తం నియోజక వర్గంలోని స్వదేశీ మత్స్యకారులకు చెందిన తడికెలు, మావులు, ఇవలలు, చెక్కపడవలు వెరసి రూ. రెండు కోట్ల విలువ గల ఆస్థి నష్టమైంది. వరదలు రాగానే అప్పటి ప్రభుత్వం హెలీకాప్టర్, మోటారు బోట్లతో హడావుడి చేయడం తప్ప నష్టపోయిన రైతులకు గాన, మత్స్యకారులకు గానీ జరిగిన నష్టానికి ఇసుమంతైనా పరిహారం చెల్లించలేదు. వరదల వల్ల వేల ఉపకరణములు నష్టపోయిన మత్స్యకారులు ఇప్పటి వరకు తేరుకోలేదు. ఉన్న విలువైన వస్తువులు అమ్మో, అప్పులు చేసో చేపల వేట సామాగ్రిని కొనుక్కుని మరల జీవన ప్రయాణం అతి దుర్భరంగా సాగిస్తున్నారు. ప్రభుత్వం సదరు మత్స్య కారులకు ఉపశమన చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. సాగర మత్స్య కారులకు చెందిన వలలు, తెప్పలు, పడవలు ' డొంకూరు, కపాసుకొద్ది, ఒంటూరు, కళింగపట్నం, పుక్కళ్లపాలెం, ఇద్దివానిపాలెం, కర్రివానిపాలెం, గొల్లగండి, రామయ్య పట్నాంలకు చెందిన మత్స్యకారులవి సుమారు రూ. 3 కోట్ల ఆస్తి నష్టం వెరశి రూ. 5 కోట్లు మత్స్యకారులకు ఆస్తినష్టం జరిగింది.

అధ్యక్షా, ఒకటే అడుగుతున్నాను, రం రాష్ట్రంలో, మన భారత దేశంలో 900 కి.మీ సముద్ర తీరం ప్రాంతం సుమారుగా ఉంది.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు చర్చ ఉంది. సమయం ఇస్తాము. షార్ట్ డిస్కషన్ ఉందని చెప్పిన తర్వాత కూడా ఇలా చేయడం what is this? When the Chair has made it very clear, you have to be responsible.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నిన్నటి రోజున మిత్రులు కిష్టా రెడ్డి గారు రాత్రి చాలా ధర్మోపన్యాసం చేశారు. ' నేను ఎప్పుడైనా నిబంధనలకు విరుద్ధంగా ఈ సభలో వ్యవహరించానా నా సంగతి చెప్పండి ' అన్నారు. ఈ రోజు మీ వ్యవహారం ఏమిటండీ? సభను ఒక సభ్యుడు, అదే 294 మంది సభలో ఉంటే ....... ( దొరబాబు ని ఉద్దేశించి ) పాపం ఆయన ఏమీ మాట్లాడరు. వెనుక కూర్చుని ఉంటాడు. పెద్ద మనిషి ఏమీ మాట్లాడడు. మీ ప్రక్కన నుంచుని ఉంటాడు. కానీ మాట్లాడుతున్నది నీవు ఒక్కడివే.

అధ్యక్షా, నేను రిక్వెస్టు చేసేదేమంటే , మీ వాదన వినిపించారు. నిబంధనలు ఉన్నాయి. వాటి ప్రకారం నడుచుకుందాము. ఈ రోజు ఆఖరు రోజు, ఆఖరు రోజు సమావేశాల్లో ఏదో చిత్ర విచిత్రంగా వ్యవహరించి నేను ఏదో ప్రజలందరి దృష్టిని ఆకర్షించాననే రకమైన ఆలోచన దయచేసి చేయకండి. అధ్యక్షా చాలా చర్చలు ఉన్నాయి. వారు అక్కడ ఆ రకమైనటువంటి వ్యవహారం . వీరి ఇక్కడ వ్యవహారం . మిమ్మల్ని రిక్వెస్ట చేసేది ఆఖరు రోజు వరకూ కూడా ఓపిక పట్టాం . ఇవ్వాళ కూడా ఓపిక పట్టాలనే ఉంది. కానీ ఒక స్థాయికి మించి పోయిన తర్వాత , ఇప్పటికి నిమిషాలు అయింది సభా కార్యక్రమాలు ప్రారంభమై . సభను ఆర్డరులోకి తీసుకు రావలసిన అవసరం ఉంది. దయచేసి మీరు నేమ్ చేయడం గానీ, లేదూ, మీరు పర్మిషన్ ఇవ్వండి మేము తీర్మానం పెడతాం . లేక పోతే సభ నడిచేదెలా? రైతులకు సంబంధం ఉన్న ఇష్యూ టేకప్ చేస్తున్న తర్వాత కూడా ఇలా చేస్తే ఎలా?

(అంతరాయం )

( భారతీయ జనతా పార్టీకి చెందిన గౌ. సభ్యులు శ్రీ దొరబాబు ప్లకార్డును తీసుకుని పోడియంలోకి వచ్చి నుంచున్నారు. )

MR. SPEAKER: That issue is already closed. Please resume your seat. ఈ రోజు చర్చ ఉంది. మీరు పోయి కూర్చోండి. ఈ విధంగా ప్ల కార్డులు పట్టుకో కూడదు. వారు మాట్లాడుతారు. మీరు వెళ్లి కూర్చోండి. కిష్టా రెడ్డి గారూ మీరు లేవనెత్తిని విషయం ఈ రోజు చర్చకు ఉంది. ఈ విధంగా సభకు అంతరాయం కల్పించడం బాగుండదు. ఇప్పుడే చర్చ అనేది కుదరదు. I am very clear. మీరు ఎజెండా చదవకుండా ఉంటే ఎలాగండీ? What is this behaviour? You will not be allowed. Please resume your seat.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు కిష్టా రెడ్డి గారిని ఒకటే కోరుతున్నాను. నోటీసు ఇవ్వడంతోనే మనకు సంపూర్ణ హక్కు వస్తుందా? నాలుగు సార్లు నోటీసులు ఇచ్చాను అంటున్నారు. నాలుగు సార్లు నోటీసులు ఇచ్చారు. అంటే సభ మీ ఇష్టం వచ్చినట్లుగా మీ నోటీసుకల్లా రెస్పాండ్ల మిగతా వారి అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా , మీరు నోటీసు ఇచ్చారంటే ఆ ప్రకారం, మీ ఇష్ట ప్రకారం పోతుందా? ఎక్కడ నేర్చుకున్నారు ఈ సంప్రదాయం? ప్రజాస్వామ్యంలో , కేంద్రంలో కూడా మీరు పరిపాలన చేశారు. ఒక సభ్యుడు నోటీసు ఇచ్చి, నేను నోటీసు ఇచ్చాను సభ ఇలా నడవాలి అంటే , పెద్దలు వాజ్‌పాయ్ గారు సభను అలాగే నడిపించారా? తెలుసుకోండి. దయచేసి నోటీసు ఇచ్చే రైట్ మీకు ఉంది. దానిపైన నిర్ణయం తీసుకునే రైట్ శాసన సభ స్పీకర్‌కు ఉంటుంది. అంతేగానీ మీరు దయచేసి ఈ రకమైన డిక్టేషన్ మర్యాద కాదు. నేను నోటీసు ఇచ్చాను. నోటీసు ఇచ్చాను అంటే, నోటీసు ఇవ్వడం ప్రక్రియలో భాగం . నోటీసు ఇవ్వగానే మనం చెప్పినట్లుగా నడవడం సాధ్యం కాదు. చాలా మంది ఉన్నారు. చాలా నోటీసులు వస్తున్నాయి.

శ్రీ ఎ.నరేష్‌కుమార్: అధ్యక్షా, కంద్రవారి దైనందిన జీవితం ధైన్యంగా వుంటుంది. రాత్రి 2 గంటలకే లేచి బుజాన వెదురు బుట్ట వేసుకొని చీకటిలో పొలాల గట్లు పైన, పుట్టలు చెట్లు దాటి 4 నుండి 6 కిలోమీటర్ల దూరంలో వున్న సముద్ర తంపరకు చేరుకొని క్రితం రోజు కట్టిన తడికెల సందుల్లో ఉన్న రొయ్యి పిల్లలు, బోనులాంటి బుట్టల్లో పడ్డ చేపలు వేరుకొని సుమారు 8 గంటల సమయంలో ఇంటికి తియగు ప్రయాణమౌతారు. మగవారు తెచ్చిన రొయ్యి పిల్లలు, చేపలు ఆడవారు బజారులో అమ్ముతారు. వర్షాకాల సీజన్లో కుటుంబానికి 100 నుండి 150 రూపాయల వరకు ఆదాయం వస్తుంది. కాని 8 నెలల కాలంలో రూ .20 నుండి 40 రూపాయలు ఆదాయం వచ్చే పరిస్థితులు ఉన్నాయి. అలాగే బిసిలుగా వుండేటటువంటి వీళ్లు ఈ రాష్ట్రంలో సామాజిక వర్గంలో ఉన్న వీరు ప్రక్కన ఉన్న ఒరిస్సాలో షెడ్యూల్డు కులాలుగా వున్న సంగతి మీకు తెలియంది కాదు. వీరిని షెడ్యూలు కులాల జాబితాలో చేర్చమని ఈ ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. పిషర్‌మెన్ కమ్యునిటికి ఆర్‌పిహెచ్ స్కీమ్‌లో ఇళ్లు రుణాలను 40,50 వేలరూపాయలకు పెంచమని కోరుతున్నాను. మిగతా రాష్ట్రాలలో అమలుచేస్తున్నట్టుగా ఈ రాష్ట్రంలో కూడా యాస్‌బెస్టాస్ సీట్సు వేసుకొనే అవకాశం కల్పిస్తే 900 పైగా ఉన్న మత్స్యకారులు ఇళ్లు కట్టుకోడానికి అవకాశం దొరుకుంది. 25 వేల రూపాయలకు ఇళ్లు నిర్మించుకోగలరని మీ ద్వారా విన్నపం చేసుకుంటూ వారికి ఎప్పటిలోగా సహాయం అందిస్తారని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు మనం ఏమి చేస్తున్నామనేది మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతూ, పిషర్‌మెన్ కమ్యూనిటికి సంబంధించి వారికి ఉన్న ఆవేదన గతంలో వ్యక్తపరిచారు. ఆ ఆ వేదన ద్వారా వారికి ఏమైనా సహాయం చేయాలని కోరుకుంటున్నాను. ఖమ్మ జిల్లాకు సంబంధించి మత్స్య కారుల సొసైటీలు ఉన్నాయి, వెల్ఫేర్ ఆఫీసర్సు ఉన్నారు. కాని సహాయం కాని ఇంకొకటి కాని జరగడలేదని సోదరులు చెబుతున్నారు. రాష్ట్ర ం మొత్తం మీద ఒరిస్సా నుంచి తమిళనాడు బార్డరు వరకు 900 కిలోమీటర్లు ఉన్నది, దీనికి సానుకూలంగా స్పందించాలని కోరుకుంటూ మీ ద్వారా ముఖ్యమంత్రిగారి ద్వారా కొన్ని విషయాలు తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్:అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో 2003 అక్టోబరు నెలలో సంభవించిన అధిక వర్షాలు వరదల వలన ఇచ్చాపురం మండలానికి చెందిన మత్స్య కారుల, పడవులు, వలలు, చేపలు, రొయ్యలు, ఉప్పు బస్తాలు దెబ్బ తిన్న నష్టపోయిన వాటికిగాను 3,34,95, 293 రూపాయాలకు సహాయ సంచాలకులు అంచనా వేయడం అయినది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగారి

లేఖ నెం .3402/D4/04, తేదీ 12-1-04 ద్వారా ప్రకృతి వైపరీత్యాల నిర్వహణా కమిషనర్‌గారికి మత్స్యకారుల నష్టపోయిన పడవలు, వలలు, సంబంధించి నష్టపరిహారం మంజూరు చేయవలసిందిగా కోరియున్నాము. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌ని జి.ఒ.ఎం .ఎస్.నెం .1037/రెవెన్యూ, రిలీఫ్ శాఖ తేది, 26-12-1998 నియమనిబంధనలు అనుసరించిన తగిన పరిహారంయొక్క సమాచారం ఆదేశించవలసిందిగా ప్రభుత్వం కోరడం, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం జిఒ.ఎం .ఎస్.నెం .1037/రెవెన్యూ, రిలీఫ్ శాఖ తేదీ 26.12.98 నియమనిబంధనలను అనుసరించి మత్స్యశాఖ ఉపసంచాలకులు కావలసిన పరిహారం సహాయసహకారాలు అందించడమైనది. పై ప్రతిపాదనలు ప్రకృతి వైపరీత్యాల కమీషనర్‌గారు, మత్స్యశాఖ కమీషనర్‌గారికి తగిన ఆమోదం కొరకు పంపడమైనది. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారుల నష్టపరిహారం సహాయం మంజూరు ప్రతిపాదనలు ప్రభుత్వంలో త్వరితగతిన ఆమోదం కొరకు సిద్ధంగా ఉన్నది.

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, 2003 సంవత్సరంలోనే కాకుండా ఈ సంవత్సరం అక్టోబరు, 4,5,6, తేదీలలో పడిన భారీ వర్షాలకి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న మత్స్య సంపద చాలా నష్టపోవడం జరిగింది. మంత్రిగారు సమాధానంలో కమీషనర్ డబ్బు కేటాయించారని చెప్పారు. మత్స్యకారుల గురించి ఒక్కపైసా కూడా కేటాయింపు జరగలేదు. అక్కడ ఏ విధమైన కార్యక్రమాలు చేయలేదు. దాని మీద ఆలోచన చేయమని కోరుతున్నాను. రాష్ట్రంలోనే సుమారుగా 135 కిలోమీటర్లు ఉన్న తీర ప్రాంతం మత్స్యకారులు ఉన్న జిల్లా శ్రీకాకుళం జిల్లా . విశాఖపట్టణం, పరదీప్ మధ్యలో మత్స్యకారులు జీవన విధానం సాగించడానికి భావనపాడు షిప్పింగ్ హార్బర్ ఉన్నది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇసుకమేటలు తీసి కొంతవరకు హార్బర్‌ను అంకితం చేశాము. రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రకు వచ్చినప్పుడు ఆ గ్రామాన్ని సందర్శించి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ హార్బర్ పూర్తి కాలేదు, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. మేముఅంతా సంతోషించాము. ఈ నెలలోనే ప్రిన్సిపాల్ సెక్రటరీ, మత్స్యశాఖ, ఈ హార్బర్‌లో పూర్తిగా పనులు మూసివేస్తున్నాము. ఈ హార్బర్ పనికి రాదు, హార్బర్‌ను ప్రభుత్వం చేపట్టదని ఒక జి.ఒ. ఇష్యూ చేసిన మాట వాస్తవమా. అది వాస్తవం అయితే ముఖ్యమంత్రిగారు జిల్లా మత్స్యకారులను మోసం చేయడం మవుతుంది. పునరాలోచించండి. విశాఖపట్టణం పరదీప్ వరకు మధ్య ఉన్న ఒకేఒక హార్బర్ భావనంపాడు. ఈ మధ్య ఒక జి.ఒ. ఇష్యూ చేసి అది పూర్తిగా నిలుపదల చేస్తామని అన్నారు, ప్రభుత్వం పునరాలోచించాలి, ఎందుకంటే జిల్లాలో మత్స్యకారులు మీపైన నమ్మకంతో మీకు అధికారం ఇచ్చారు. అది మూసివేస్తే మత్స్యకారులను మీరు మోసం చేసినట్టు అవుతుంది, పునరాలోచించాలని కోరుతున్నాను. మా ప్రభుత్వం జిల్లాలో 15 కోట్ల రూపాయలు మత్స్యకారుల గురించి ప్రత్యేక ప్రాజెక్టు ఆ రోజు మంజూరు చేశాము. అందులో ఎంత నిధులు ఖర్చు అయ్యాయి, ఎంత నిధులు ఉన్నాయి? మొన్న వర్షాలకి మత్స్యకారులు వలలు అన్ని పోగొట్టుకున్నారు. ఆప్రాజెక్టులో నుంచి అయినా సరే అవి అన్ని కొనుక్కోడానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎం .మహీధర్‌రెడ్డి(కందుకూరు):అధ్యక్షా, తుఫాను, వరదలతో మత్స్యకారులు తీరప్రాంతాల మత్స్యకారులు నష్టపోవడం ఒక విధానం . ఇంకొకరకంగా ఈ మత్స్యకారుల మీదకి మెకనైజ్డుబోట్సువారు నిరతరం నిషేధిత ప్రాంతాలలో వేట కొనసాగిస్తూ వారియొక్క సాంప్రదాయక వృత్తికి గండి కొడుతున్నారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా తడ వరకు అన్నిటికి ఒకే ప్రాబ్లమ్. నిషిద్ధిత, నిషేధిత ప్రాంతాలలో మెకనైజ్డుబోట్సు సాంప్రదాయ వృత్తులు పట్టకారులు, పల్లెకారులు వృత్తికి భగ్నం చేస్తూ ఎక్కెడికక్కడ వలలు తెగకొడుతూ వృత్తిని సాగించడం లేదు. దీని మీద ప్రభుత్వం ఏమైనా యోచన చేసి ఈ మెకనైజ్డుబోట్సు వారిని రానివ్వకుండా ఈ సాంప్రదాయ వృత్తిలోనే వారికి రక్షణ కల్పించాలని ఆలోచన ఏమైనా ఉన్నదా? తద్వారా వలని ఇతర సామగ్రిని కోల్పోయిన వారికి ఈ ప్రభుత్వం ఏమైనా పునరావాసం కల్పించి సామగ్రి చేకూరుస్తుందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

ఉ.9.10

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ(విశాఖపట్నం-1)ః అధ్యక్షా, ముందుగా విశాఖపట్టణం నగరంలోనే దాదాపు 25 వేల మత్స్యకారుల కుటుంబాలున్నాయి. శ్రీకాకుళములోనే కాదు, ఉత్తరాంధ్ర జిల్లాలలోనే చాలామంది మత్స్యకారులు ఉన్నారు. వారి జీవన పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ఈ మధ్యనే డీజిల్ సబ్సిడీని 1500 లీటర్లనుండి 3000 లీటర్ల వరకు ముఖ్యమంత్రిగారు సబ్సిడీ ఇచ్చారు. ఒక వల పోతే రు.20 వేల నష్టం వస్తుంది. వేల కుటుంబాలు వేటకు వెళ్లినపుడు వలలు పోతున్నాయి. పైగా ఒరిస్సా ప్రాంతానికి దగ్గరగా ఏ మాత్రం వెళ్లినా ఆ బోట్లను సీజ్ చేస్తున్నారు. అంతేకాక వారిని జైలులో కూడా పెడుతున్నారు. వారు చాలా దారుణమైన పరిస్థితిలో ఉన్నారు. దీని మీద ఒక కమిటీ వేసి, వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచే విధంగా ఒక మార్గాన్ని అన్వేషించాలని కోరుతున్నాను.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు( నర్సాపూర్)ః అధ్యక్షా, 2003లో వచ్చిన సైక్లోన్ రిలీఫ్ విషయంలో మా వెస్ట్‌గోదావరి, నర్సాపూర్ మండలం, మొగల్తూరు మండలం, యలమంచిలి మండలం, పెనుగొండ నియోజక వర్గంలో కొన్ని ఏరియాలు, ఏలూరు నియోజక వర్గంలో కొన్ని ఏరియాలు, ఉండి నియోజక వర్గంలో కొన్ని ఏరియాలు, ఉంగుటూరు నియోజక వర్గంలో కొన్ని ఏరియాలలో ఫిషర్‌మెన్ నివసిస్తున్నారు. మేజర్‌గా ఆనాడు మా జిల్లాలో ఇమ్మీడియట్‌గా ఎవరైతే అప్లికేషన్ పెట్టుకున్నారో వారికి ప్రభుత్వపరంగా సహాయం అందింది. ఫిషర్‌మెన్ కమ్యూనిటీలో చదువుకున్నవారు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇన్‌టైమ్‌లో వలలు కాని, నావలు కాని, ఫైబర్ బోట్సు కాని పోయిన వారు అప్లికేషన్సు పెట్టుకున్న వారికి ఎటువంటి సహాయం ప్రభుత్వ పరంగా అందలేదు. ఇన్‌టైమ్‌లో పెట్టుకున్న వారికే కాకుండా తరువాత అప్లికేషన్సు పెట్టుకున్న వారికి కూడా ప్రభుత్వపరంగా న్యాయం చేయాలని కోరుతున్నాను. ఫిషర్‌మెన్ 5 లేక 6 మంది పిల్లలతో ఉండే పెద్ద కుటుంబము. గృహ నిర్మాణం విషయంలో ఒక కుటుంబానికి ఒక ఇల్లు కాకుండా వారి జీవన స్థితిగతులను ప్రభుత్వం గమనించి రెండు ఇళ్లు ఇస్తే బాగుంటుంది. మా గవర్నమెంట్‌లో గృహనిర్మాణానికి రు.40వేలు ఇచ్చారు. దానిని రు.20 వేలకు తగ్గించారని అన్నారు. అది వాస్తవమా, కాదా?

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి(కోవూరు)ః అధ్యక్షా, మా నియోజక వర్గంలో విడవనూరు మండలంలో సుమారు 5వేల మత్స్యకారుల కుటుంబాలున్నాయి. వారికి పక్కా గృహాలకు రు.40 వేలు ఇచ్చేవారు. మొన్న దాని గురించి మా ఎ.డి. గారికి లిస్టు పంపిస్తే మత్స్యకారులకు ఇస్తున్న గృహనిర్మాణాలలో రు.40వేల నుండి రు.20 వేలకు తగ్గించామని అన్నారు. అది వాస్తవమా? ఈ మత్స్యకారుల జీవన పరిస్థితులు చాలా దుర్భరంగా ఉన్నాయి. వారు సముద్రంలోకి వెళితే మరల ఇంటికి తిరిగి వచ్చే వరకు నమ్మకం లేని పరిస్థితి. వారికి గ్రూప్ యాక్సిడెంట్ కవరేజ్ క్రింద ఇంతకుముందు రు.50 వేలు ఇస్తున్నారు. దానిని లక్షరూపాయలకు పెంచమని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. వారికి తుఫాను షెల్టర్సు నిర్మాణం చేశారు. ఆ తుఫాను షెల్టర్సు అన్నీ నిరుపయోగంగా పడిపోయి ఉన్నాయి. అవి వాడుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. మత్స్యకారులకు ఇచ్చే గృహనిర్మాణ వ్యయం రు.40 వేల నుండి రు.20 వేల వరకు తగ్గించారు. ఆ విధంగా ఎందుకు తగ్గించారు? దానికి సంబంధించి వివరాలు తెలపాలని కోరుతున్నాను. మీరు దానిని ఇంకా రు.5 వేలు లేక రు.10 వేలు పెంచవలసిన అవసరం ఉంది. గృహనిర్మాణం కోసం గౌరవ మంత్రిగారు చెప్పారు.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ః శ్రీకాకుళం జిల్లాలో నష్టపోయిన వలలు, పడవలకు సంబంధించిన వివరాలు మరల ఒకసారి చెబుతాను. దెబ్బతిన్న పడవలు 165, వాటి విలువ రు.12.09 లక్షలు, కొట్టుకు పోయిన వలలు 93,628 వాటి విలువ రు.199.37 లక్షలు, మొత్తం కలిపి 211.46 లక్షలకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అది పరిశీలనలో ఉంది. అది ప్రభుత్వ ఆమోదం కొరకు సిద్ధంగా ఉంది. అతి త్వరలో నష్టపరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నాము. గౌరవ సభ్యులు హార్బర్ గురించి అడిగారు. అది సాంకేతిక కారణాల వల్ల నిర్వహణ సాధ్యం కావడం లేదని డిపార్ట్‌మెంట్ వారు చెబుతున్నారు. ఈ సంవత్సరం మత్స్యకారుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు వెయ్యి లీటర్ల డీజిల్ సబ్సిడీని మూడు వేల లీటర్లకు పెంచారు. ప్రతి బోటుకు అందే విధంగా చేశాము. ప్రభుత్వం మీద రు.9 కోట్లు అదనపు

భారం పడింది. గృహ నిర్మాణానికి సంబంధించి రు.40 వేల నుండి రు.20 వేలకు తగ్గించారని గౌరవ సభ్యులు అడిగారు. అది సెంట్రల్ గవర్నమెంట్ ప్రోగ్రామ్. దాని ఏరియా ఎక్కువ . రు.40 వేలు యూనిట్ కాస్ట్ ఉంది. ఇది ఏరియా తగ్గించి ఆన్ పార్ విత్ ఆర్‌పిహెచ్ హౌసింగ్ స్కీములో రు.25 వేలకు ఇళ్లు ఇస్తున్నాము. అదే విధంగా మత్స్యకారులకు అదనంగా 20 వేల ఇళ్లు శాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీ కె. మురళి మోహన్(ఎచ్చర్ల): గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం ఈ డీజిల్ సబ్సిడీ గురించి చాలా సార్లు రిప్రజంటేషన్ చేసినా స్పందించలేదు. ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారిని చాలా అభినందిస్తున్నాము. వెంటనే స్పందించి డీజిల్ మీద సబ్సిడి ఇవ్వడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారులు వలస వెళ్లిపోతున్నారు. గుజరాత్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ వెళ్లి చనిపోతున్నారు. గత ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా విషయంలో పట్టించుకోవడం లేదు. చాలా మంది చనిపోయిన వారికి వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు: అధ్యక్షా, ఫిషర్‌మెన్‌లో చాలా మంది ఆర్థికంగా చాలా హీనమైన పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి గతంలో మాదిరిగా ఫిషర్‌మెన్‌కు ఇళ్లకు సంబంధించి వ్యయం పెంచండి. తగ్గించడం బాగాలేదు. స్టీల్, సిమెంట్ ధరలు పెరిగాయి. రు.40 వేలను కంటిన్యూ చేయాలని కోరుతున్నాను. బియ్యపు దిబ్బ దగ్గర హార్బర్ పూర్తి అయింది. అక్కడ హార్బర్ మొదలు పెడతారా? అని అడుగుతున్నాను.

శ్రీ నరేష్ కుమార్ అగర్‌వాల్: అధ్యక్షా నా రెక్వెస్ట్ ఏమిటంటే, రు.25 వేలు, కాని, రు.40 వేలు కాని స్లాబ్ అనే పాయింట్ లేకుండా యాజ్‌బెస్టాస్ షీట్సుకు పర్మిషన్ ఇస్తే టోటల్‌గా ఉండే వారు ఇల్లు కట్టుకునే అవకాశం ఉంది. రు.25 వేలతో ఇళ్లు కట్టుకోవచ్చు. దీనిని కన్సిడరేషన్‌లోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇళ్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. జిల్లాలలో ఉండే ఫిషర్‌మెన్ ఏ ప్రాంతానికి వెళ్లే పరిస్థితి లేదు. ఎక్కడ నష్టపోయారు? ఎక్కడ నష్ట పోలేదు? అని కాదు. బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. వారు చాలా హీనమైన పరిస్థితిలో ఉన్నారు. అచ్చంన్నాయుడు గారు చెప్పారు. ఇచ్ఛాపురం నుండి పార్ దీప్ కోసం, శ్రీకాకుళం నుండి పార్‌దీప్ కోసం మన ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి 900 కి.మీ. చేసుకునే అవకాశాలున్నాయి.
ఉ.9.20

ఆ అవకాశం మన రాష్ట్రానికే వుంది.కాబట్టి సర్వ హక్కులు మన రాష్ట్రానికే దక్కేట్లు తయారు చేసుకోగలిగితే సరిపోతుంది కనుక అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఇక ఇళ్లకు సంబంధించి ఆర్ . పి. హెచ్. క్రింద కాకుండా ఒక షీట్ క్రింద ఇవ్వాలని కూడా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, గౌరవ సభ్యులు గతంలో మాదిరిగానే ఇళ్లకు యూనిట్ కాస్ట్ రు. 40 వేలు వుంటే బాగుంటుందని చెప్పారు. కాకపోతే గతంలో ప్లింత్ ఏరియా 35 స్క్వేర్ మీటర్లుగా వున్న దానిని తగ్గించిప్రస్తుతం ఆర్. పి. హెచ్. నార్మ్స్ ప్రకారం 25 స్క్వేర్ మీటర్లుగా చేశారు కాబట్టి యూనిట్ కాస్ట్ తగ్గింది. గతంలో యూనిట్ కాస్ట్ రు.40 వేలుగా వున్నప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సబ్సిడీ రు.14 వేలు, లోన్ రు. 14 వేలు, స్టేట్ సబ్సిడీ రు. రు.9,500 బెనిఫిషియరీ కంట్రిబ్యూషన్ రు. 2,500 కలిపి మొత్తం రు. 40 వేలు యూనిట్ కాస్ట్‌గా వుండేది. అయితే ఇప్పుడు ఏరియాను25 స్క్వేర్ మీటర్లకు తగ్గించడం వల్ల గవర్నమెంట్ సబ్సిడీ రు.7,500, లోన్ రు.17,500 బెనిఫిషియరీ కంట్రిబ్యూషన్ రు.500 కలిపి మొత్తం రు.25,500 గా నిర్ణయించి ఆర్.పి. హెచ్ నార్మ్స్ ప్రకారం అదనంగా 25 వేల ఇళ్లను శాంక్షన్ చేయడం జరిగింది.

# ఇచ్ఛాపురం – తడ రోడ్డు

ప్రశ్న నెం. 82(1118)

శ్రీ జి. ఎస్.ఎస్. శివాజి (సోంపేట)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుండి నెల్లూరు జిల్లాలోని తడ వరకు తీర ప్రాంతం వెంబడి రోడ్డు వేసే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

ఆ. అయితే, ఆ వివరాలు ఏమిటి?

**రోడ్లు,భవనాల శాఖ మంత్రి (శ్రీ జె. రామ మోహన రావు):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. ఎస్. ఎస్. శివాజీ: అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు రావాలి. మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమంటే వారిచ్చిన సమాధానం కాస్తా సత్యదూరంగా వుందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే గతంలో ఈ ప్రతిపాదనలున్నాయి అధ్యక్షా. గతంలో కూడా అసెంబ్లీలో ఈ ప్రశ్న వచ్చింది. కావాలంటే మీరు దయచేసి రికార్డులు వెరిఫై చేయించండి. ప్రతిపాదనలున్నాయి. దాని మీద సర్వేలు కూడా జరిగాయి. అయితే ఆ ప్రతిపాదనలు ఇప్పుడు కాని డ్రాప్ చేసుకున్నారేమోనన్న అనుమానం వస్తోంది. దయచేసి అటువంటి పని మాత్రం చేయవద్దని మనవిచేస్తున్నాను. మీ ద్వారా అడిగేదేమంటే గతంలోని ప్రతిపాదనలు డ్రాప్ చేసి వుంటే అందుకు కారణాలేమిటో చెప్పాలని మీద్వారా కోరుతున్నాను. ఇకపోతే ఆ ప్రతిపాదనలు క్లోజ్ చేయవద్దని కూడా కోరుతున్నాను. ఫోర్ లేన్ రోడ్స్ కొరకు దీనిని వెనక్కు పెట్టినట్లున్నారు. అయితే ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన రహదారి కాబట్టి ఈ రహదారికి సంబంధించిన ప్రతిపాదనలను తప్పనిసరిగా వుంచుతారా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె. రామ మోహన్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు శివాజి గారు గతంలో ప్రతిపాదనలున్నాయని చెప్పారు. నేను డిపార్ట్‌మెంటులో కంప్లీట్‌గా చెక్ చేయడం జరిగింది. ఊరికే ప్రతిపాదనలున్నాయని ఆశించడం తప్ప వీటి గురించి సర్వే చేయించిన రిపోర్టులు కాని, ప్రతిపాదనలుచేయడం కాని జరగలేదు. ఇచ్ఛాపురం నుండి తడ వరకు గల సముద్ర తీర ప్రాంతం వెంబడి వున్న నూతనంగా ప్రకటించిన జాతీయ రహదారి వివరాలు ఇవి అధ్యక్షా:

జాతీయ రహదారి నెం5. ఇది నెల్లూరు జిల్లాలోని తడ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశించి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం వద్ద రాష్ట్రం విడుచున్నది. ఈ రహదారిలో కత్తిపూడి- ఒంగోలు మినహా మిగిలిన భాగం సముద్ర తీరం వెంబడి వుంది. కత్తిపూడి- ఒంగోలు మధ్యనున్న రహదారిని దఫాలుగా జాతీయ రహదారిగా ప్రకటించడమైంది. 1999లో కత్తిపూడి నుంచి పామర్రు వరకు జాతీయ రహదారిని 214 గాను, మరియు ఫిబ్రవరి, 2004లో దిగుమర్రు నుండి ఒంగోలు వరకు జాతీయ రహదారి నెంబర్ 214-A గా ను ప్రకటించడమైంది. దీని కింద ఆంధ్రప్రదేశ్‌లోని సముద్ర తీరం వెంబడివున్న జాతీయ రహదారులు కలవు. వాటి యొక్క పూర్తి వివరములు:

ఇచ్ఛాపురం నుండి కత్తిపూడి వరకు ఎన్. హెచ్5. చెన్నై -కలకత్తా రోడ్డు. ఆ రోడ్డులోఇచ్ఛాపురం, సోంపేట, కాశీబుగ్గ, నరసన్నపేట, శ్రీకాకుళం, భీమునిపట్నం, విశాఖపట్నం, అనకాపల్లి, తుని మరియు కత్తిపూడి వున్నాయి. అలాగే కత్తిపూడి నుంచి

దిగమర్రు ఎన్.హెచ్214. ఇది కత్తిపూడి -పామర్రు రోడ్డు. దీని కింద కాకినాడ, ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, దిగమర్రు వస్తాయి.

ఇక దిగమర్రు-ఒంగోలు 214-A. రోడ్డు దీనిమధ్యలో దిగమర్రు, నరసాపూర్, మచిలీపట్నం, చల్లపల్లి అవనిగడ్డ, రేపల్లె, బాపట్ల చీరాల మరియు ఒంగోలు వస్తాయి. అలాగే ఒంగోలు నుండి తడ వరకు ఎన్.హెచ్5. చెన్నై-కలకత్తా రోడ్డు. ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, నాయుడుపేట ఈ ప్రాంతమంతా కవర్ అవుతుంది. వారు చెప్పినట్లు ప్రతిపాదనలు చెయ్యాలంటే నదులు, వాగులు సముద్రంలో కలిసే వెడల్పు ప్రాంతాలు చాలా ఉన్నాయి కాబట్టి ఇది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం బడ్జెట్‌తో నిర్మాణం చేయవలసి వస్తుంది, వంద కోట్ల రూపాయల పైనే అవుతుంది. ఇది చాలా ఖరీదైన కార్యక్రమం. సముద్రం ఒడ్డున నేషనల్ హైవే నిర్మించాలంటే అందుకు ఇప్పుడున్న డెన్సిటీ సరిపోతుంది. అందుకే ప్రస్తుతం ఉన్న రహదారుల వివరాలు కూడా వివరించడం జరిగింది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు(మథని): అధ్యక్షా, మా నియోజకవర్గంలోని మారుమూల మండలాలైన మహాముత్తారం కాని కాటారం, మహదేవపురం మండలాలు కాని అన్ని అటవీ ప్రాంతాలు. వీటికి మారుమూల ప్రాంతాలను కలిపే ఒక రింగు రోడ్డును రు. 8 కోట్లతో 1992-93లో శాంక్షన్ చేయడం జరిగింది. ఇంతవరకు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. అయితే ఇదంతా రిజర్వ్ ఫారెస్ట్ కాబట్టి ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం ప్రపోజల్స్ పంపించవలసి వుంది. అయినప్పటికీఇప్పటి వరకు కూడా ప్రపోజల్స్ పంపించ లేదు. కాబట్టి ఆ ప్రపోజల్స్‌తో తిరిగి రీ-ఎస్టిమేట్ చేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చర్ల): అధ్యక్షా, ఎన్.హెచ్7 అదిలాబాద్, అనంతపురం వరకు ఉన్న రోడ్డును టోటల్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ప్రాజెక్టు కింద టేకప్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టును కమెన్స్ చేశారు. కొన్ని బిట్స్ కూడా అయిపోయాయి. అయితే కేంద్ర రవాణా శాఖా మంత్రి బాలూ గారు ఈ డబ్బును తమిళనాడుకు డైవర్ట్ చేసి ఈ ప్రాజెక్టును బి.ఒ.టి పై ప్రైవేటైజ్ చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే కనుక నిజం అయితే, ఇది చాలా అన్యాయమైన విషయము. కాబట్టి, ముఖ్యమంత్రి గారు కేంద్రం పై ఒత్తిడి తెచ్చి ఈ ప్రతిపాదనను ఖచ్చితంగా వ్యతిరేకించవలసిన అవసరం ఉంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు ఇంటర్‌ఫియర్ అయి దీనిపైన మనకు అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ: అధ్యక్షా, నేను మళ్లీ మంత్రి గారిని కోరుతున్నాను. నేను 1985 నుండి శాసనసభ్యునిగా ఉన్నాను. గతంలో కూడా రెండు సార్లు చర్చ వచ్చింది. ఆ ప్రతిపాదనలు ఉన్నాయి అధ్యక్షా. నేను ఎన్.హెచ్.5 గురించి మాట్లాడడం లేదండీ ఇచ్ఛాపురం, తడ రహదారి గురించి మాట్లాడుతున్నాను. నేను మీకు విజ్ఞప్తి చేసేదేమిటంటే, గతంలో కాని ఈ ప్రతిపాదనలు వచ్చి ఉంటే, మీరు కలుగచేసుకొని న్యాయంచెయ్యాలి. దీనికి ఆధారాలు నేను చూపిస్తాను. ఎన్.హెచ్.5 సెపరేట్ ప్రాజెక్ట్. కాబట్టి ఆ ప్రతిపాదనను పునరుద్ధరించి వాటికి జీవం పోస్తారా?
ఉ.9.30

నేను రికార్డుల్లోకి వెళుతున్నాను. గతంలో ఈ శాసనసభలో చర్చ జరిగింది. కనీసం మీరైనా ఆదేశించాలి, నేను మీకు తర్వాత ఆధారాలు చూపిస్తాను అధ్యక్షా .

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, కాకినాడ నుంచి వైజాగ్ బీచ్ రోడ్‌లో ఒకే ఒక బ్రిడ్జి మిగిలిపోయింది. ఆ బ్రిడ్జి తీసుకున్నట్లయితే కాకినాడ నుంచి వైజాగ్ వరకు డైరెక్ట్‌గా వెళ్లే అవకాశం వుంది. నేషనల్ హైవేకు ప్యారలల్‌గా వుంటుంది. దానికి

సంబంధించి అప్పుడు ఎస్టిమేషన్స్ కూడా చేశారు, దాన్నిపుడు ఏమైనా టేకప్ చేస్తున్నారా లేదా అనే విషయాన్ని గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ : మినిష్టర్‌గార్కి సంబంధించిన అనుబంధ ప్రశ్నలు వేస్తే జవాబు చెబుతారు, సంబంధం లేనివి అడిగితే వారు కేవలం నోట్ చేసుకుంటారు.

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ): అధ్యక్షా, కోస్తా ప్రజల పోరాట ఫలితంగా దిగువమర్రు నుంచి నర్సాపూర్, మచిలీపట్నం, అవనిగడ్డ, రేపల్లె మీదుగా ఒంగోలుకు కలిపే 214-ఎ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించడం జరిగింది. ఆ రహదారిని ఎప్పుడు నిర్మాణం చేస్తారు? దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏమైనా నిధుల కేటాయింపు చేసిందా? దానికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు అడిగిన విషయం సెంట్రల్ గవర్నమెంటులో రిజర్వ్ ఫారెస్ట్ డిపార్టుమెంటులో క్లియర్ కావలసి వుంది. వారు ఇటీవల నా దృష్టికి తీసుకొచ్చినపుడు అప్పుడే ఒక లేఖ పంపించడం జరిగింది. దాన్ని పర్‌ష్యూ చేసి వీలైనంత త్వరగా పర్మిషన్ పొందేలా ప్రయత్నం చేస్తాం .

అలాగే గౌరవ దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ, ఇక్కడ వుండే రోడ్లకు సంబంధించిన ఫండ్స్‌ను తమిళనాడుకు తరలిస్తున్నారు, ఇక్కడేమో బిఓటి మీద పిలుస్తున్నారని చేసిన ఆరోపణతో మేము అంగీకరించడం లేదు, అదిఅవాస్తవం . ఏదేమైనా మీరు చెప్పిన విషయం మీద ముఖ్యమంత్రిగారిచే కేంద్రానికి ఒక లేఖ వ్రాయించే ఆలోచన వుంది. బిఓటి లో కాకుండా జనరల్ ఫండ్స్‌లో చేయమని ముఖ్యమంత్రిగారిచే కేంద్రానికి ఒక లేఖ వ్రాయించే ఆలోచన వుంది. మొన్న కేశవ్ గారు కూడా దీని మీద మాట్లాడారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయించే ప్రయత్నం చేస్తాం .

Sri T. Devender Goud : We want to know whether he is having full information or not?

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు: పూర్తి సమాచారం నాదగ్గర వుంది. ఈ రాష్ట్రానికి సంబంధించిన నిధులు ఏ రాష్ట్రానికి తరలించే కార్యక్రమం చేయడం లేదు. అసలు టోటల్ బడ్జెటు ఎంత, బడ్జెటులో ఎలోకేషన్స్ ఎంత పెట్టారు తదితర సమాచారమంతా ఇంటర్నెట్‌లో తీసుకున్నాం . ఎందుకైనా మంచిదని రాజమండ్రి పార్లమెంటు సభ్యులు అరుణ్‌కుమార్ గారి దృష్టికి తీసుకెళితే వారు సెంట్రల్ గవర్నమెంట్ రోడ్లకు సంబంధించిన పూర్తి సమాచారం పంపించడం జరిగింది. ఇకపోతే శివాజీ గారు ప్రపోజల్స్ గురించి చెప్పారు. మీరు గత శాసనసభలో ప్రతిపాదించి వుండవచ్చు . మీరు చెప్పిన తడ-ఇచ్ఛాపురం రోడ్డుకు సంబంధించి మీరు చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వంలో ఏమీ లేవు .

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగుడ): అధ్యక్షా, మా నియోజకవర్గంలో మిర్యాలగూడ నుంచి కోదాడ, ఖమ్మం, విజయవాడ పోయే ఒక ప్రధాన రహదారి వుంది. ఆ రహదారిలో వుండే బ్రిడ్జిను 80 సంవత్సరాల క్రితం కట్టారు. ఇప్పుడది శిథిలావస్థలో వుంది. అది మూడు, నాలుగు సార్లు ఇప్పటికే తెగిపోయింది. అది చాలా కంజెస్టెడ్‌గా వుండడం వల్ల ప్రతి రోజూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. యాక్సిడెంట్లు కూడా జరిగాయి. అధ్యక్షా, తమరు ఈ మధ్యన గుంటూరుకు వెళుతున్నపుడు ఆ బ్రిడ్జిని ప్రత్యేకంగా తమరికి చూపిస్తే, దాన్ని పునరుద్ధరించవలసిన అవసరం వుందని మీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మిర్యాలగూడ నుంచి కోదాడ పోయే రోడ్డులో మూసీ నది మీద ఈ బ్రిడ్జి వుంది. దీని గురించి ఇంతకు ముందే అనేక సార్లు రెప్రజెంటే చేశాము. దయచేసి ఈ విషయంలో గౌరవ మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు ః అధ్యక్షా, ఆ విషయానికి సంబంధించిన సమాచారం నాదగ్గర లేదు. దాని గురించి తెలుసుకుని పర్సనల్‌గా వారికి తెలియజేస్తాను.

## జంటనగరాలలోని క్లబ్బులలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు

ప్రశ్న నెం .83(1309)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన హోం శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలోని కొన్ని క్లబ్బులు రిక్రియేషన్ పేరిట సట్టా, జూదంలను అక్రమంగా నిర్వహిస్తున్న విషయం నిజమేనా?

బి) ఈ అసాంఘిక శక్తులతో పోలీసు అధికారులు చేతులు కలిపిన విషయం కూడా నిజమేనా?

సి) అయితే, ఈ కార్యకలాపాలను రూపుమాపడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**హోం శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి)ః**

ఎ) అవునండీ. ఈ విషయం ఇటీవలే ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఈ కార్యకలాపాలను చట్టపరంగా అణచివేయాలని శాఖకు ఆదేశాలు జారీ చేయడమయింది.

బి)లేదండీ. అయితే ఎప్పుడైనా అట్టి సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు అట్టి వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని శాఖకు ఆదేశాలు జారీ చేయడమయింది.

సి) రిక్రియేషన్ క్లబ్బులలో అట్టి కార్యకలాపాలను నివారించడానికి స్థానిక పోలీసుల చేత గట్టి నిఘాను ఉంచడం జరుగుతున్నది. రిక్రియేషన్ క్లబ్బుల యాజమాన్యం, లైసెన్సు నియమ నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాలలో వారిపై కేసులను రిజిస్టర్ చేయడమయింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి ః అధ్యక్షా, జరుగుతున్నటువంటి నిజాలను మంత్రిగారు ఒప్పుకున్నందుకు వారికి థ్యాంక్స్ చెబుతున్నాను. రిక్రియేషన్ క్లబ్బుల పేరుతో హైదరాదబాదులో , రంగారెడ్డి జిల్లాల పరిసర ప్రాంతాలలో క్లబ్బులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి, చివరికి అవి యాజమాన్యానికి కల్ప వృక్షాలుగా మారిపోతున్నాయి. ఈవిధంగా మారుతున్న క్లబ్బులు కోకొల్లలు . గత ఏడెనిమిది సంవత్సరాల నుంచి హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా పరిసరాలలో విపరీతంగా ఈ క్లబ్బులు పుట్టుకొచ్చి సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఈ సంగతులన్నీ స్థానిక పోలీసులకు గాని, టాస్క్‌ఫోర్స్ పోలీసులకు గాని తెలియనివి కావు. తెలియక నడుస్తున్నాయంటే ప్రజాప్రతినిధులుగా బాధ్యతతో ఆ ప్రాంతంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావచ్చు . కాని స్థానికంగా వుండే ప్రతి పోలీసు స్టేషన్ వాళ్లకు, స్థానికంగా వుండే టాస్క్‌ఫోర్స్ వాళ్లకు ఈ విషయాలన్నీ తెలుసు . తెలిసి కూడా ఇలాంటి కార్యకలాపాలు బహిరంగంగా జరుగుతుంటే న్నే ఏడెనిమిది సంవత్సరాల క్రితం పోలీసు కమీషనర్ గారిని కలిసి ఏంటి సార్, ఇంత అన్యాయం, అక్రమాలు జరుగుతుంటే చూస్తూ కూర్చుంటే ఎలా? అని అడిగితే, నేను ఒక ఆర్డర్ ఇస్తున్నాను, అది ఇంప్లిమెంట్ అయిపోతుంది, ఇక ఎట్టి పరిస్థితుల్లో ఈ జూద గృహాలు, ఈ రిక్రియేషన్ క్లబ్బులు నడవడానికి వీలు లేదన్నారు. అధ్యక్షా, రిక్రియేషన్ క్లబ్బులు ఉండడంలో తప్పులేదు. రిక్రియేషన్ క్లబ్బు అంటే అక్కడ స్విమ్మింగ్ పూల్ వుండాలి, ప్లే గ్రౌండ్, ఎక్సర్‌సైజ్ చేయడానికి వివిధ రకాల వసతులుండాలి. రిక్రియేషన్ క్లబ్‌కు సరిపడ స్థలం వుంటే బాగుంటుంది. అలా లేకుండా వీటిని కాలనీల మధ్యలో, నివాస గృహాల మధ్యలో పూర్తిగా ఒక బిల్డింగ్ అద్దెకు తీసుకుని రన్ చేస్తున్నారు. అక్కడికి వచ్చేదెవరు సార్? మీకు కొన్ని ఉదాహరణలు చెబుతాను, అది పేపర్లలో కూడా వచ్చింది. భార్యాపిల్లలతో

సహా విషయం తాగి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలున్నాయి సార్. నా నియోజకవర్గంలో ఒక సంవత్సరం క్రితం భార్యాపిల్లలతో సహా విషయం తాగి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. ఇదే కాదు ఒక ఉపాధ్యాయుడు నాకు తెలుసు, ఇక్కడే హైదరాబాదు నగరంలో వుంటాడు . వచ్చినటువంటి సొమ్మును పూర్తిగా ఆ క్లబ్బులో పెట్టి ఆ క్లబ్బులోనే ఉరేసుకుని చనిపోయాడు. ఇన్ని జరుగుతున్నా తెలియనట్లుగా వుంటే మంచిది కాదు. ఎందుకంటే యాజమాన్యం వాళ్ల కోర్టుకు వెళుతున్నారు, ఏదో రిక్రియేషన్ క్లబ్బుల మీద స్టే లు తెచ్చుకుంటున్నారు. అక్కడ జరిగేది రిక్రియేషన్ కాదు. అవి యాజమాన్యాలకు కల్పవృక్షాలుగా మారిపోయాయి. వాటి మీద చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి ముఖ్యంగా హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలలో వున్న అమాయక పేద ప్రజల జీవితాలు సర్వ నాశనం అవుతున్నాయి.

ఉ.9.40

మీరు వెంటనే దానిపైన చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది. నేను మొన్న హోంమంత్రిగారితో మాట్లాడినప్పుడు గట్టి ఆదేశాలు ఇవ్వటం జరిగింది. అయితే వారు గట్టిగా సుమారు 10 సంవత్సరాలనుండి పాతుకుపోయి ఎన్నో లింకులు పెట్టుకుని ఉన్నారు.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, .................. (అంతరాయం)

శ్రీ ఎమ్. రంగారెడ్డి: రన్నింగ్ కామెంట్రీ ఎందుకు? ఇంకా మీకు బుద్ధిరాకపోతే ఎట్లా? ఏ క్లబ్స్ నడవటానికి వీలులేదు. క్లబ్స్‌లో ఉండే రిక్రియేషన్ జీరో. దాని మీద ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రిగారు చెప్పాలి.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Sir, the first thing I would like to know from the Hon'ble Minister is with regard to the number of permissions given in the name of recreation clubs. Sir, in the name and shelter of Recreation clubs, these clubs are carrying on various illegal activities like satta, matka and gambling. Sir, whenever there is any cricket match, recently, we have the one between India and Pakistan wherein there was gambling of crores of rupees in the name and shelter of Recreation Clubs.

Speaker Sir, in the last Assembly Session, I have raised the issue of satta, matka, and carrom board clubs. Just for a few days, for a month or one and a half months, these clubs were shut down. But it is so pathetic that these clubs could not be stopped from carrying on their illegal activities even for two months. They have started their operations in Bhavani Nagar Police Station limits as also in Rein Bazar, Dabirpura, Chanchalguda, Asif Nagar and Ahmed Nagar Police Station limits. Speaker Sir, the youth is getting spoiled by involving themselves in these illegal activities.

Lastly Speaker Sir, through you, I would request the Hon'ble Minister that as the New Year eve is fast approaching, again, on 31st December, these clubs in the name and shelter of recreation club, get all the famous dancers and obscene scenes and dances will be conducted over there. I request the Hon'ble Minister to follow strict norms while giving permission to Recreation Clubs and see that the youth and atmosphere of the city is not spoiled.

డా. ఎన్. జనార్దనరెడ్డి (నాగర్ కర్నూలు) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లాల్లో చాలా క్లబ్స్‌పైన దాడులు చేయించారు. రిక్రియేషన్ పేరుతో డబ్బులు వసూలుచేసుకుంటున్న ఇటువంటి క్లబ్స్‌పై దాడులు చేయిస్తుంటే మంచి నిర్ణయం తీసుకున్నారని మేము అనుకున్నాము. మొత్తం జిల్లాల్లో అన్నీ క్లోజ్‌చేసి హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్‌చేశారు. హైదరాబాద్‌లో చాలా క్లబ్స్ వచ్చాయి. క్లబ్స్ ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా నడుస్తున్నాయి. హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్‌లో పెద్దమనుష్యులకు సంబంధించిన ఒక క్లబ్ ఉన్నది. అక్కడ మినిష్టర్ క్వార్టర్స్‌తో పాటు ఆఫీసర్, జడ్జెస్, సీనియర్ పోలీస్ ఆఫీసర్స్ నివాసగృహాలు ఉన్నాయి. అక్కడకు ఇప్పుడు వెళ్లి చూడమని హోంమినిష్టర్‌గారిని కోరుతున్నాను. జిల్లాల్లో క్లబ్స్ క్లోజ్ అయినాయి కాబట్టి ఈ

క్లబ్‌లో జిల్లా జిల్లాకు రూమ్స్ కేటాయించారు. అక్కడ డబ్బులు విపరీతంగా వసూలుచేస్తున్నారు. ప్రుడెన్షియల్ బ్యాంక్‌ను ముంచేశారు. అక్కడ వసూలుచేసిన డబ్బును ప్రుడెన్షియల్ బ్యాంక్ డిపాజిటర్లకు కట్టినట్లయితే సంవత్సరంలోపల కట్టివేయగలరు. ఎందుకు ఫైనాన్స్ మినిష్టర్‌గారి దృష్టి దానిపైన పడలేదు? వారిమీద ఏదో ఒకటి పెట్టి టాక్స్ వసూలుచేసుకోవచ్చు. వేల కుటుంబాలు దీనివల్ల నాశనం అవుతున్నాయి. యువత అంతా నాశనం అయిపోతోంది. మల్‌రెడ్డి రంగారెడ్డిగారు ఎందుకు ఈ క్వశ్చన్ వేశారో అర్థంకావటంలేదు. మేము ప్రజల ఇంట్రెస్ట్‌తో క్వశ్చన్ వేశాను. మల్‌రెడ్డి రంగారెడ్డిగారు ఒరుగుతున్నారంటే ఈ విషయం జనార్దనరెడ్డిగారు ఎందుకు అడుగుతున్నారని ఆయనకు బాధ అవుతుంది.

శ్రీ ఎమ్. రంగారెడ్డి: అధ్యక్షా, ................ (అంతరాయం)

డా. ఎన్. జనార్దనరెడ్డి: సర్, ఆయనను నేను ఒక్క మాట అనలేదు సర్. సభ్యుడు ఇట్లా చేస్తే ఎట్లా? నేను కబ్జాచేసి ఇళ్లు కట్టుకోలేదు. ఈరోజు మాకు నీతులు ఎవరు చెబుతున్నారు? ముఖ్యంగా హోంమినిష్టర్‌గారిని ఒక విషయం అడుగుతున్నాను. ఈ క్లబ్స్‌నుండి డబ్బు అత్యధికంగా వసూలుచేయాలి. రిక్రియేషన్ పేరుమీద ఎన్నో కుటుంబాలు దోపిడీకి గురౌతున్నాయి, దీనిని అరికట్టాలి. ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయి, దీనిని అరికట్టాలి.

శ్రీ పి. జనార్దనరెడ్డి(ఖైరతాబాద్): అధ్యక్షా, రిక్రియేషన్ క్లబ్స్ పేరుమీద సట్కా, మట్కా, జూదాలు నడుపుతున్నారు. అర్ధనగ్నంగా అమ్మాయిలతో డాన్స్ చేయిస్తున్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పాష్ ఏరియాలో ఒక ఫేమస్ ఫిల్మ్ హీరో ఒక క్లబ్ పేరుమీద రాత్రి అంతా వర్కింగ్ అవర్స్ నడుపుతున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఉన్నన్ని రిక్రియేషన్ క్లబ్స్ మరెక్కడా లేవు. అవి మంచి పాష్ కాలనీస్. బాలకృష్ణ ఇంట్లో మర్డర్ జరిగింది, షూట్‌చేయబడటం జరిగింది. ఇటువంటి క్రిమినల్ యాక్టివిటీస్ అన్నీ అక్కడ చేపట్టబడుతున్నాయి. అటువంటి జాగాలలో మీరు ఎందుకు కంట్రోల్ చేయటంలేదు? మంత్రిగారు సమాధానమిస్తూ ''అవును, ఈ విషయం ఇటీవలనే ప్రభుత్వం దృష్టికి వచ్చింది'' అన్నారు. ఈ సంగతి ఇటీవలనే ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? గత ప్రభుత్వ కాలంలో కూడా ఇవి ఉన్నాయా, లేవా?

జనార్దనరెడ్డిగారు కుందన్‌బాగ్ పేరు చెప్పారు. అది ఎప్పుడు ఓపెన్ అయినది? అది ఏ సంవత్సరంలో, ఏ డేట్‌లో ఓపెన్ అయినదీ తెలియచేయాలని మనవిచేస్తున్నాను. వీటికి పర్మిషన్స్ ఎవరి కాలంలో ఇచ్చారు? వారి కాలంలో పర్మిషన్స్ ఇచ్చిన క్లబ్స్‌లో అర్ధనగ్నంగా నృత్యాలు చేస్తున్న విషయం బయటకు వచ్చినప్పుడు పోలీసులు కేసులు పెట్టినప్పటికీ హైకోర్ట్, కోర్ట్స్ స్టే ఇస్తున్నాయి. ఏవిధంగా ఈ కోర్ట్స్ స్టే ఇచ్చాయి? స్టే ఎప్పుడు ఇచ్చాయో ఆ డేట్స్ చెప్పమనండి. కోర్టులగురించి నేను తప్పు చెప్పటంలేదు. న్యాయదేవతకు చెవులు వినపడతాయి, వ్రాసేందుకు వస్తుందిగాని కళ్లకు గంతలు కట్టుకుని ఉంటుంది. కళ్లు మూసుకుని ఉన్నప్పటికీ చెవులకు వినపడతాయి కాబట్టి సక్రమంగా చెప్పకుండా ఎందుకు ఇన్ని రోజులనుండి గమ్మున ఊరుకోవటం జరిగింది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌వారు, ప్రభుత్వం ఎందుకు స్టేలు వెకేట్‌చేయించటానికి ప్రయత్నించటంలేదు. ప్రజలు ఒకవైపు మోసపోయి ఉరేసుకుంటున్నారు, బలౌతున్నారు. ప్రభుత్వాలు పట్టించుకోవటంలేదు. ఈ విషయాలు కోర్టుల దృష్టికి తీసుకెళ్లి స్టేలు వెకేట్ చేయించే ప్రయత్నం ఎందుకు చేయటంలేదు. ఎన్ని స్టేలు ఉన్నాయి? ఏయే డేట్స్‌లో స్టేలు ఇచ్చారు? కుందన్‌బాగ్ క్లబ్‌కు ఎప్పుడు పర్మిషన్ ఇచ్చారు? అదేవిధంగా ఏయే క్లబ్స్‌కు ఎప్పుడెప్పుడు పర్మిషన్ ఇచ్చారు? ఈ వివరాలన్నీ హోంమంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, లాస్ట్ సెషన్‌లో కూడా ఇటువంటి ప్రస్తావన వచ్చింది. అప్పుడు ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇటీవల మా దృష్టికి వచ్చిందని ఇప్పుడు చెబుతున్నాను. అంటే ఎప్పటికప్పుడు వారు కళ్లు మూసుకుంటూ ఉంటారా? ఈ క్లబ్‌లపై అప్పుడు కనుక చర్యలు తీసుకుని ఉన్నట్లయితే ఇప్పుడు మరలా ఈ ప్రస్తావన రావలసిన

అవసరం ఉండేది కాదు. పోలీసులు లెదర్జిక్‌గా ఉన్నారు. పోలీసులకు ఇందులో ఏమైనా హేండ్ ఉన్నదా? ఈ రకమైన అక్రమ, అసాంఘిక కార్యకలాపాలు సిటీలో పెద్దయెత్తున నడుస్తున్నాయి.

పత్రికలలో కూడా అనేక విషయాలు వస్తున్నాయి. అబిసేన్ డాన్సెస్ పత్రికలలో ఫోటోస్‌తో సహా వస్తున్నాయి. పోలీసులు మాత్రం యాక్షన్ తీసుకోవటంలేదు. క్లబ్స్‌లోకి వెళ్లి ఆడేవారు వారు సొంతంగా పోతారు. అది కూడా కొంతవరకు నష్టము. కాని మట్కా అనేది వీధివీధిన, వాడవాడనా ప్రబలుతోంది. కర్నూలు జిల్లాలో మట్కా మహమ్మారి లక్షలాది కుటుంబాలను నాశనం చేస్తోంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌వారు కంట్రోల్ చేస్తామని ఎప్పటికప్పుడు చెబుతున్నారు కాని యాక్షన్ తీసుకోవటంలేదు. ఈ ప్రభుత్వం జూదాలను, మట్కాలను ఏమైనా ఎంకరేజ్‌చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నదా? మీరు ఎందుకు లెదర్జిక్‌గా ఉన్నారు. ఎందుకు ఫర్మ్‌గా డీల్ చేయటంలేదు. మినిష్టర్‌గారు ఇప్పుడైనా స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.
ఉ.9.50

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, ఇది కేవలం జంటనగరాలకు మాత్రమే పరిమితం కాలేదు. మండల స్థాయి వరకు కూడా ఈ క్లబ్బులు వ్యాపించాయి. ఈ క్లబ్బులన్నీ కూడా కేవలం మానసిక ఉల్లాసం కోసం, ఆటలు ఆడడం కోసం అని చెప్పి ఓపెన్ చేస్తూ సట్టాను ఆడడం, డ్యాన్సులు చేయించడం ద్వారా కొన్ని లక్షల రూపాయలను ప్రజల దగ్గర నుండి కొంతమంది వ్యక్తులు మోసం చేసి, తీసుకువచ్చి ప్రజలందరినీ కూడా దౌర్భాగ్యం పాలు చేసే పరిస్థితి వుంది. క్లబ్బులు కేవలం జంట నగరాలలోనే కాకుండా, గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎక్కడెక్కడైతే వున్నాయో వాటిని కూడా తప్పకుండా మూసివేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గుట్కా, సట్టా మొదలైనవి హైదరాబాద్‌లో అక్కడక్కడా జరుగుతుంది. ఇటువంటి విషయం పైన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం పైన పోలీసు చాలా తీవ్రమైనటువంటి చర్యలు తీసుకొని, అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. దాని కారణంగానే గత సంవత్సరము 2003లో 51 కేసులు పెట్టి 99 మందిని అరెస్ట్ చేస్తే, 2004లో 101 కేసులు పెట్టి 164 మందిని అరెస్ట్ చేశాము. అయినప్పటికీ ఈ నెలలో మానివేయడం, ఇంకొక నెలలో ఇంకొక దగ్గర స్టార్ట్ అవడం జరుగుతున్నట్లుగా సమాచారం వుంది. వీటని అరికట్టడానికి పోలీసులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారు. చట్టంలో ఏమైనా లొసుగులు వుంటే, వాటిని సవరించడానికి ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశాము. దాని పైన పటిష్టమైన చర్యలు తీసుకొనడానికి ఏర్పాటు చేశాము.

ఆ తరువాత ఈ సంవత్సరం ఎన్ని క్లబ్బులు ఏర్పాటు చేశారనే దానికి సంబంధించి 2004వ సంవత్సరములో సుమారు 17 క్లబ్బులు ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో ఒక్కటికి మాత్రమే కమీషనర్ ఆఫ్ పోలీసు పర్మిషన్ ఇచ్చారు. 16 కోర్టు ఆర్డర్స్ ద్వారా వున్నాయి. ఇది 2004వ సంవత్సరమునకు సంబంధించిన సమాచారం. 2003వ సంవత్సరం వరకు వున్నటువంటివి సుమారు 38 అంతకు ముందే వున్నాయి. టోటల్‌గా 65 వున్నాయి. ఇందులో కమీషనరేట్ నుండి ఇచ్చినవి 25 లైసెన్స్‌లు, 45 లైసెన్స్‌లు కోర్టు ఆర్డర్స్ ద్వారా వచ్చినవి. ఈ సంవత్సరములోవి కూడా కోర్టు ఆర్డర్స్‌లో జూన్ తరువాత వచ్చినవి. 5,6 మాత్రమే జూన్, 2004 వరకే వున్నటువంటివి వున్నాయి ఈవెన్ ఆ ఒక్కటి కూడా. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క లైసెన్స్ కూడా కమీషనర్ ఆఫ్ పోలీసు ద్వారా ఇవ్వడానికి వీల్లేదని ఆర్డర్ చేశాము. ఒకే ఒక్కటి మాత్రం మార్చి, 2004లో ఇష్యూ చేశాము. ఈ విషయంలో సభ్యులందరితోను, అఖిలపక్షంతో కూడా సమావేశం ఏర్పాటు చేసి చర్చించి కోర్టులు ఏ విధంగా ఇస్తున్నాయి, ఏమి చేయాలి? చట్టంలో సవరించడానికి ప్రయత్నం చేస్తాము. క్లుప్తంగా చెప్పాలంటే అశ్లీలమైన సంఘటనలు లేదా చట్టం ఉల్లంఘన అనేటటువంటి వాటికి సంబంధించిన సమాచారం వచ్చిన వెంటనే రెయిడ్ చేయడం, కేసులు పెట్టడం, చాలా కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది. మేము కోర్టులలో కూడా సవాలు చేయడానికి వీలులేకుండా రిక్రియేషన్ క్లబ్బులు అసోసియేషన్‌గా

ఏర్పాటు చేసుకున్నాయి. రిక్రియేషన్ క్లబ్బులకు మీ లైసెన్స్ అవసరం లేదు, మీ పర్మిషన్ అవసరం లేదు అని కోర్టు వారు చెప్పారు. అందుచేత లైసెన్స్‌ల కొరకు అసలు పోలీసుల దగ్గరకు రావడం లేదు. కేవలం కోర్టుకు వెళ్లి తీసుకువస్తున్నారు. అంతేగాకుండా కోర్టు నుండి అడ్వకేట్ కమీషన్‌ను అపాయింట్ చేయించుకుంటున్నారు. మూడు నాలుగు గంటల పాటు అడ్వకేట్ కమీషన్‌ను రిక్రియేషన్ క్లబ్బులో కూర్చోబెట్టి, క్లబ్బులో ఏవిధంగా జరుగుతుందనేది అతని పర్యవేక్షణలో జరగాలనేది ఆర్డర్ ఇస్తున్నారు. అందుచేత మేము రెయిడ్ చేయడానికి వెళ్లినా కూడా అడ్వకేట్ కమీషనర్ చట్టము కోర్టు ఇచ్చినటువంటి ఆదేశాల ప్రకారం నడుస్తున్నటువంటి ప్రమాదం వుంది. రిక్రియేషన్ క్లబ్బులలో ఇల్లీగల్ యాక్టివిటీస్ జరిగితే మాత్రం వాటిని అరికట్టమని కోర్టువారు చెప్పడం జరిగింది. కాని అశ్లీలమైనది జరిగినా, సమయం కంటె ఎక్కువ జరిగినా లేక ఆ పరిమితికి మించి జరిగినటువంటి విషయం మీద చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయం మీద చట్టం పటిష్టముగా వుండాలి. కొంత లొసుగులు వున్నందున ఈ విషయం పైన ఏమి చేయాలనేది ఈ మధ్య కాలంలో మేము పరిశీలిస్తున్నాము, చర్చలు జరుపుతున్నాము.సభ్యులందరి సలహాలు కూడా తీసుకొని తప్పకుండా వాటిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తాము. ఇప్పుడు వున్న చట్ట పరిధిలో చట్ట ఉల్లంఘన చేసినటువంటి సమాచారం వచ్చినా, అశ్లీలంగా, చట్ట వ్యతిరేకంగా జరిగినటువంటి సంఘటనలు జరిగినా వాటిని అరికట్టడానికి ప్రభుత్వం సిద్ధముగా వున్నది. వాటిని వెంటనే అరికడతామని తెలియజేస్తున్నాను. కంట్రీ క్లబ్‌కు పర్మిషన్ ఎప్పుడు ఇచ్చారని కొందరు సభ్యులు అడిగారు. 17.7.1998న ఈ క్లబ్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చాలా క్లియర్‌గా అన్ని విషయాలు చెప్పారు. నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే ఈ ఆరు నెలల కాలంలోనే వాటిని మొదలుపెట్టారని కొంతమంది సభ్యులు మాట్లాడుతున్నారు. ఇది కేవలం దురుద్దేశంతో మాట్లాడిన మాటలు. జరుగుతున్నటువంటి నిజానిజాలను గమనిస్తే హైదరాబాద్ నగరంలోనే అని మేము అంటున్నప్పుడు కొంతమంది మహబూబ్ నగర్‌లో కూడా జరుగుతున్నాయని అన్నారు. కల్తీ మందులు వున్నాయి, కల్తీ బియ్యం వుంది. కల్తీ మందులు అమ్ముతున్నారు, కల్తీ కల్లు అమ్ముతున్నారు. ఇవన్నీ కూడా జరుగుతున్నాయి. ఇవన్నీ పూర్తిగా వారే చెప్పి, దీనికి కారణం ఎవరు? ఎవరు చేశారు? ఎప్పటి నుండి జరుగుతున్నాయి? దీనికి కారణం లేకుండా మాట్లాడి అర్హత లేనటువంటి వ్యక్తులు మాట్లాడి మా మీద అభాండాలు వేయడం మంచిది కాదు. నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే నిజానిజాలు మంత్రిగారే చెప్పారు. కొన్ని చట్టాలు సవరణ చేయవలసిన అవసరముందని చెప్పారు. ఈ చట్టాలను సవరణ చేయడానికి ముందు జరుగుతున్నటువంటి నిజానిజాలను మీరు న్యాయస్థానం ముందు వుంచండి. కోర్టు ఇచ్చిన స్టే మీద ఏమి జరుగుతుంది? క్లబ్‌లలో జరుగుతున్నకార్యకలాపాల పైన కోర్టుకు వెళితే తప్పకుండా సామాన్య ప్రజలకు న్యాయం జరగడానికి వీలుందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు): అధ్యక్షా, చట్టాలు అడ్డు వస్తున్నాయని మంత్రిగారు సమాధానం చెప్పారు. ఇవే చట్టాలను విజయవాడ పరిసర ప్రాంతాలలో అక్కడి పోలీసు కమీషనర్ అమలుచేసినప్పుడు ఎక్కడా పేకాట అనేది లేకుండా పోయింది. అక్కడ చేసినప్పుడు ఇక్కడ మాత్రం ఆ విధంగా ఎందుకు చేయలేకపోతున్నారని చెప్పి మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.10.00

శ్రీ యం. వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ఏలూరు చుట్టుప్రక్కల ప్రాంతాలలో డాట్ క్లబ్ అని ఉంది. అక్కడ భారీ ఎత్తున్న గాంబ్లింగ్ జరుగుతుంది. దాని మీద ఎన్నో సార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో విజయవాడకు సంబంధించిన పోలీసు అధికారులు వచ్చి రెయిడ్ చేశారు. కాని ఏ ప్రయోజనం లేదు. ఆ క్లబ్ చుట్టూ ఎన్నో గౌరవమైన విద్యాసంస్థలు ఉన్నాయి. ఎన్నో ఇంజనీరింగ్ కాలేజీల స్టూడెంట్స్ వెళ్లి పేకాటకు అలవాటు పడ్డారు. చిన్న కారు రైతు, సన్న కారు రైతులు ఎన్నో రకాలుగా దాడులకు గురవుతున్నారు. గత 5 నెలలుగా ఒత్తిళ్లు తీసుకొస్తున్నప్పటికీ ఇప్పటి దాకా ఆ ముద్దాయిని

పట్టుకోలేదు. అతనికి ఉన్న అలవాటేమిటంటే, లోగడ ప్రభుత్వాలున్న ఉన్నటువంటి ప్రజాప్రతినిధులకు నెలవారీ ఇవ్వడం జరిగింది. జిల్లా యంత్రాం, జిల్లా ఎస్.పి గారు ఈ మధ్య ఎన్నో క్లబ్‌లకు పర్మిషన్ ఇచ్చారు. ఈ క్లబ్‌ను ఉదాహరణగా తీసుకుంటే, ఆ రోజు రెయిడ్ జరిగినప్పుడు, ఎంత పోలీసు బందోబస్తుని పంపించినా పక్క వాడు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చేస్తున్నాడు. కాబట్టి దాని మీద ఒక టాస్క్‌ఫోర్స్ పెట్టాలని కోరుతున్నాను. రాయల్టీ ఆఫీసర్స్ క్లబ్ కాని, ఏలూరు టౌన్ హాల్ ఈ విధంగా చాలా రిక్రియేషన్ సెంటర్స్ ఉన్నాయి. వాటిని రన్ చేయడానికి ఒప్పుకుంటాం తప్ప, ఈ గాంబ్లింగ్ క్లబ్స్ మాత్రం మూసివెయ్యాలని కోరుతున్నాను. ఎందుకంటే రెండు వందల కార్లు వేసుకొచ్చి ఆ గాంబ్లింగ్ క్లబ్‌లో పేకాట ఆడడం జరుగుతుంది. దాని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, కొన్ని కొన్ని జిల్లాలలో, కొన్ని కొన్ని పట్టణాలలో పోలీసు అధికారులు గట్టిగా ఉంటే అటువంటి క్లబ్స్ క్లోజ్ చేయడం జరుగుతుంది. దేవినేని నెహ్రూగారు చెబుతూ విజయవాడలో కోజ్ చేసినప్పుడు అక్కడ కోర్టుకు వెళ్లినప్పటికీ అక్కడ కమీషనర్ గారు క్లోజ్ చేయడం జరిగిందని అన్నారు. మంత్రి గారు మాట్లాడుతూ, మూడు గంటలు అడ్వకేట్ కమీషన్ ఉన్నప్పుడు అతను చూసిన తరువాత సర్టిఫికేట్ ఇస్తే ఎలా చేస్తున్నారని చెప్పారు. పర్మిషన్ లేకుండా రిక్రియేషన్ క్లబ్ నడిపించుకోవచ్చని చెప్పారు. రిక్రియేషన్ క్లబ్స్‌లో మట్కా, జూదం ఆడుతుంటే, అర్ధనగ్నంగా డ్యాన్సులేస్తుంటే, ఆ అడ్వకేట్ కమీషన్ ముందు కూడా అదే జరుగుతుంది. అడ్వకేట్ కమీషన్ ఉన్నప్పుడు ఆయన ముందు జరిగినప్పుడు ఆర్డర్స్ చెయ్యొచ్చు కదా ! ఆ క్లబ్ మెంబర్స్ ఎవరైతే నడిపిస్తున్నారో ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీకి ఆర్డర్స్ ఇవ్వొచ్చు కదా ! గవర్నమెంట్ అనేది, డిపార్ట్‌మెంట్ అనేది చర్యలు తీసుకోవాలి. మంత్రి గారు ప్రతి క్లబ్‌కి వెళ్లి చూడలేరు కదా ! అక్కడ ఉన్న కమీషనర్ గారు, డి.సి.పి, ఎ.సి.పి, ఇన్స్‌పెక్టర్స్ వెళ్తారు. ఏ ఏరియాలలో జరుగుతాయో ఆ ఇన్స్‌పెక్టర్స్‌ని, ఎ.సి.పిని, డి.సి.పిని , కమీషనర్‌ను సస్పెండ్ చెయ్యండి. ఇటువంటి చర్యలు తీసుకుంటేనే దాని ఫలితాలు ఉంటాయి లేకపోతే ఉండవు. నేను మనవి చేసేదేమిటంటే, డి.సి.పిలు మర్డర్స్ చేయడానికి రివాల్వర్స్ చేతుల్లో పెట్టుకుంటున్నారు. అటువంటివి చేసినప్పుడు వారి మీద చర్యలు తీసుకోనప్పుడు ఏ విధంగా ఉంటుంది? కాబట్టి చర్యలు తీసుకోవాలి. గవర్నమెంట్ కఠినమైన చర్యలు తీసుకుంటే మంచిది. గత ప్రభుత్వంలో కూడా ఇవి జరిగాయి, వాళ్ల టైంలో స్టే ఇచ్చారు, పర్మిషన్లు వచ్చాయి. ఇటీవలే జరిగిందని హోం మినిస్టరు గారు చెబుతున్నారు.

శ్రీ ఎం.ఎ.గఫూర్: అధ్యక్షా, హోం మినిస్టరు గారు నిస్సహాయత వ్యక్తం చేస్తే ఎట్లా? అసాంఘిక కార్యకలాపాలను అణచివేయడానికి ఎవరు అడ్డు చెప్పరు. ఇన్ని చట్టాలు చేస్తున్నారు అటువంటిది ఏదైనా ఉంటే మీరు సభ ముందు పెట్టండి. నా ఆరోపణ ఏమిటంటే, చట్టాలు అడ్డం రావడం లేదు. ఎవరైతే ఈ అసాంఘిక శక్తులను అణచివేయాలో వాళ్లు లాలూచి పడుతున్నారు. లాలూచి పడుతున్నారు కాబట్టి ఎక్కువ అవుతున్నాయి. మట్కాకి సంబంధించి, పోలీసు వాళ్లకు మామూళ్లు ఇచ్చి మట్కాలు నడుపుతున్నారు. ఇది నేను బాధ్యతాయుతంగానే ఆరోపణ చేస్తున్నాను. ఆ రకంగా పోలీసులు కుమ్మక్కు కాకాపోతే మట్కాలు జరగవు. ఈ క్లబ్బుల విషయంలో, ఈ విషయంలో పోలీసు వారిని రెస్పాన్సిబిలిటీ తీసుకోమనండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నేను మంత్రి గారిని కోరేదేమిటంటే, స్ట్రిక్ట్‌గా ఆఫీసర్స్‌ని పంపించి, రిక్రియేషన్ జరుపుకుంటే మాకేమి అభ్యంతరం లేదు. జూదాలు ఆడుతున్నటువంటి వారిపై ప్రభుత్వం ఎందుకు సరైన నిర్ణయం తీసుకోదు? మొత్తం డిస్ట్రిక్ట్ వారీగా రూమ్స్ పెట్టి జూదలలో, డబ్బులు వసూలు చేస్తున్నారు. అదే విధంగా ఇక్కడ ఒక క్లబ్ ఉంది. దానికి పెద్దల అండ ఉంది. ఇది చాలా ఇబ్బందికరమైన విషయం. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, సభ్యులు బాబు గారు తెలియజేసింది ఈ ప్రశ్నకు సంబంధించినది కాదు. అయినప్పటికీ, సభ్యుల యొక్క ఆందోళన ఏమిటంటే, మట్కా కాని జూదం కాని లేక క్లబ్స్‌లలో అశ్లీలంగా వ్యవహరించడం కాని చట్టవిరుద్ధంగా

వ్యవహరించడం పై అన్ని చర్యలను అరికట్టి ప్రజలకు శాంతియుత వాతావరణం కల్పించాలని వారి ఉద్దేశ్యం. తప్పకుండా కుమ్మక్కైన పోలీసులపై, వారు సమాచారాన్ని అందిస్తే వారిపై కఠిన చర్య తీసుకుంటాం. అందుకు సాయపడే వారిని శిక్షించడానికి ప్రభుత్వం వెనుకంజ వేయదని తెలియజేస్తున్నాను. అదే విధంగా చట్టాలలో ఉన్న లోపాలను సవరించుకోడానికి పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా శాసనసభ్యులిచ్చిన సూచనలను, సలహాలను తీసుకొని చట్టాన్ని తయారు చేయడం కాని లేక పటిష్టమైన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం పరిశీలిస్తోంది. కాని, ఈ కొద్ది సమయంలో డిబేట్‌గా అందరికి తెలియజేయడం, ప్రభుత్వం నిస్సహాయతగా లేదని చెబుతున్నాను. మీ అందరి సహాయం తీసుకొని చాలా కఠినంగా వ్యవహరిస్తామని చెబుతున్నాను. ఇందులో సుప్రీం కోర్టు, హైకోర్టు జడ్జిమెంట్లు ఉన్నాయి. 13 కార్డ్స్ రమ్మీ ఆడుకోవచ్చునని అంటుంది. దానికి అనేక కారణాలున్నాయి. వీటిని అరికట్టడానికి వివిధ రకాలైన రిక్రియేషన్ క్లబ్స్‌కి వాళ్లు పర్మిషన్ ఇచ్చారు. వాటి ముందర వంద వాహనాలు ఉంటాయి. ఆ వాహనదారులను నేను అరెస్ట్ చేయించవచ్చు. దానికి మీరందరు సహాయపడితే ఆ రకంగా అరికట్టడానికి ప్రయత్నాలు జరుగుతాయి. సభ్యులందరని పిలిచి చర్చించి, ఏ విధంగా మీరు సహకారం అందిస్తారు, దీనిని అరికట్టడానికి ఏ విధంగా ముందుకు పోవాలో ప్రయత్నం చేస్తుంది. చట్ట పరిధిలో ఉన్న పోలీసు అధికారులు చట్ట ఉల్లంఘన చేయకుండా ఈ చర్యలను అరికట్టడంతోబాటు, ఇందుకు దోహదం చేస్తే వ్యక్తులను, పోలీసులను శిక్షించడం జరుగుతుద ంది.

MR. SPEAKER: At the request of the Minister I take up Q.No. 1747 as the Minister has to leave with my permission.

## గాంధీ ఆసుపత్రిలో ఆస్తి ధ్వంసం

ప్రశ్న నెం.90(1747)

Sri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan, Md. Muqtada Khan, Syed Ahmed Pasha Quadri, Mhd. Moazam Khan, R. Chenga Reddy - Will the Minister for Home be pleased to state:

a. Whether it is a fact that recently there was a Law and Order problem in the Gandhi Hospital premises, Musheerabad, Secunderabad resulting in damage of preperty; and
b. If so, the detailes thereof and the action taken on the persons responsible?

**MINISTER FOR HOME (SRI K. JANAREDDY):**

a. Yes Sir.
b. In this incident 7 cases were registered. 83 persons were arrested and permanent police out post was set up to prevent any un toward incidents with 1R.C + 3 Police Constables. Further investigation in the mater is in progress. There was damage of window panes and equipment in blood bank causing loss to a tune of Rs.1,00,000/- (Rupees one lakh only). Government immediately intervened in the matter and after few hours normalcy was restored. And all steps were taken to maintain peace and harmony.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, about two things I would like to bring to the notice because they are very important. It is not that I am deviating from the question. The reason behind this fight between engineering students and the doctors has to be looked into from different angles. The main reason is that when the patients come the doctors get restless and the doctors are in a pathetic state because of inadequate staff in the Government Hospitals and less number of doctors and with a number of equipment not working. When patients come the staff get very restless. They do not know what to do. The doctors are helpless. It is not that I am deviating. The crude reality is that to the Gandhi General Hospital and to the Government Hospital in the entire State when an emergency case comes the doctors are in a helpless state. Why it happens? In the entire State in the Government Hospitals the total number of posts of doctors is 6906.

ఉ.10.10

100 doctors are given new appointment by the recent orders of the Government, but still there are 200 posts which are lying vacant. There are 1800 nursing staff vacant and on para-medical staff side also 7197 posts are vacant. Sir, regarding fight that took place, the Hon'ble Minister had mentioned that seven cases were registered. I have documentary evidence with which I can prove that it was not seven, but 8 cases which were booked. When a Minister is coming up with an answer it is his responsibility to come up with right information. We raised a question because it is a matter of public importance. I have the case numbers also with me. They are Cr.Nos. 515/04, 522/04, 527/04, 528/04, 529/04, 530/4, 531/04, 532/04, 533/04 and 534/04. Eight cases are booked but the Hon'ble Minister says that only seven cases are booked.

Secondly, property worth Rs.1 lakh was damaged. Is the Government going to recover this property from the students of the Engineering College and also from the Doctors who were involved? Sir, in the eight cases booked, few cases were booked against the Doctors and few were booked against Engineering students. I feel hat one more case also should be booked because the equipment did not work because of the inefficiency of the staff and because of over-workload on the doctors. Sir, doctors are also human beings. How do they work? In this incident one more case should be booked against the people responsible and the Government also is equally responsible for not providing proper facilities to the doctors to work. After that incident, two people including a woman died due to lack of medical care in the Gandhi hospital. In Osmania Hospital also 42 year old Syed Abba who was admitted suffering from renal problem last night, died this morning. This is a very serious situation. All this does not relate to just Hon'ble Home Minister. It relates to Health Department also. Sir, crores of rupees were spent on Gandhi Hospital. The hospital building was built with an expenditure of Rs.87 crores on a land of 34 acres. There is inadequate number of supporting staff in Nursing and Class IV categories while the number of in-patients admitted rose from 1500 to 2000. The vacant posts are not filled up. No additional posts are given. How can the doctors work in such a situation? Operation theatres are not working. Sir, the main gateway of any hospital is the emergency care unit. There is pathetic state of affairs prevailing in Acute Medical Care unit. Not even a single ventilator is working in the Gandhi Hospital. Respiratory intensive care unit is not working. C.T. scan is not working. There are still vacancies in General Physician posts...

MR.SPEAKER: Home Minister cannot help all this.

SRI AKBARUDDIN OWAISI: That is what I was saying. Why did all this happen? This happened because of the very anxiety of the attendants of the patients when they got restless because no proper medical care was given to the injured students there. It is not only the students who are responsible and the doctors who are responsible. It is the Government also who are responsible. It is the negligence of the Government on account of which this happened. A case should be booked against the Government for not providing all these facilities there. Sir, in that hospital Cardiologist is not there. Cardio-thoracic Surgeon is not there. How can the doctors work? What action Government is taking? I would like the Hon'ble Minister to rectify these things.

Sir, it is not seven cases that were booked, but it was eight cases. Will the Hon'ble Home Minister reply to this?

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నలు లా అండ్ ఆర్డర్‌కు సంబంధించినవి. వారు చెప్పిన వాటిలో కొన్ని విషయాలు డాక్టర్ల కొరత, పరికరాల అవసరం, అక్కడ అవసరమయిన సౌకర్యాల గురించి ఇవన్నీ ఎక్కువగా వారు మాట్లాడారు.అయినప్పటికీ ఆ విషయాలన్నీ – హాస్పటల్స్‌లో చెయ్యవలసిన సౌకర్యాల విషయం అన్నీ కూడా సంబంధిత శాఖకు తెలియచేసి, చికిత్సకు అవసరమయిన పరికరాలు ఇవ్వడం, రోగులకు ఇబ్బంది లేకుండా చూడడానికి చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది. వారి శాఖకు తెలియచేస్తాము. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి 7 కేసులు స్టూడెంట్స్‌కు సంబంధించినవి ఉన్నాయి కానీ 8వ కేసు ఈ సంఘటనలకు సంబంధించినది కాదు. ఏదయినా ఉంటే ఆ కేసు దీనికి సంబంధం కాదు. 7 కేసులు మాత్రమే ఈ సంఘటనకు సంబంధించినది. ఆ తరువాత అక్కడ చనిపోయిన అబ్బాయి కూడా డాక్టర్ల లోపం వల్ల కానీ

హాస్పటల్‌లో సక్రమంగా సౌకర్యాలు లేకపోవడం వల్ల కానీ కాదు. సీరియెస్ ఇంజ్యూరీస్ అయ్యాయి. గం.9.30కు యాక్సిడెంట్ అయితే రెండు, మూడు గంటలు ఆలస్యం కావడం వల్ల, బ్లడ్ తెప్పిచే ఏర్పాటు చేసినప్పటికీ కూడా వృధా అయింది. డాక్టర్లు అన్ని ప్రయత్నాలు చేశారు కానీ సీరియెస్ ఇంజ్యూరీస్ కావడంతో చనిపోయారు. సానుభూతి తెలుపడానికి వచ్చిన స్టూడెంట్స్ రెచ్చిపోయారు. అక్కడ మాటా మాటా వచ్చి ఎమోషనల్‌గా అయి, వారు సందేహపడి, రాళ్లు రువ్వారు. ఆ విధంగా అక్కడ జరిగిన ఘర్షణ నివారించి, పరిస్థితులను చక్కదిద్దడం జరిగింది. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ రాకుండా అక్కడ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశాము. డాక్టర్లు, పరికరాలకు సంబంధించి ఆ డిపార్ట్‌మెంట్‌కు తెలియచేస్తాము. కేసులు మాత్రం ఏడే. మరొకటి దీనికి రిలేటెడ్ కాదు.

SRI AKBARUDDIN OWAISI: Again the Hon'ble Home Minister says that it was only seven cases, but not eight cases booked. It is in fact eight cases that were registered. If the Hon'ble Minister has admitted that it was eight cases, I would not have again risen from my seat and read all the eight case numbers. Crime No.527/04 is a case booked against T.V.R.Engineering College students for unlawful assembly. Cr.No.528/04 is registered against the medico doctors of Gandhi Medical College. Cr.No.529/04 is a case booked against medico doctors of Gandhi Hospital for unlawful mischief of snatching away camera.

MR.SPEAKER: You need not read out all the case numbers.

SRI AKBARUDDIN OWAISI: In all it is eight cases, Sir.

ఉ.10.20

Sir, I have not finished. Kindly give me a minute. The Hon'ble Minister says in his answer that 83 persons were arrested and a permanent police outpost was set up to prevent any untoward incidents and one H.C. and three police constables are going to monitor a 2000 bedded hospital. Is this figure a realistic one? Can four police officials manage a hospital of 2000 patients? There will be 2000 patients and two attendants for each patient, in all 4000 will be there. There will also be one thousand staff members. That means in total there will be 5000 people. Can this huge number be managed by four police officials? I think the Police Department is really great if they can manage 5000 people.

MR. SPEAKER: They have their own security.

SRI AKBARUDDIN OWAISI: Sir, security also should be increased. How many staff members are there on security side? They should be increased. How can you manage 5000 people with just four police officials?

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, 8వ కేసు 533/2004 కి సంబంధించి వారు అడిగిన ప్రశ్నకు సంబంధించిన కేసు కాదు. కానీ అదే రోజున జరిగింది.

SRI AKBARUDDIN OWAISI: Sir,

శ్రీ కె. జానారెడ్డి:- అధ్యక్షా, సమాధానం పూర్తిగా విన్న తరువాత మళ్లీ ప్రశ్నించమనండి. ఒక అబ్బాయి తన తల్లి చనిపోయిందన్న బాధతో అతను కూడా ఆ రోజు అద్దాలు పగలకొట్టాడు. అందుచేతి ఇంజనీరింగ్ స్టూడెంట్స్ కానీ, మెడికల్ స్టూడెంట్స్ కానీ వారికి రిలేటెడ్‌గా జరిగింది కాదు. అదే రోజు జరిగింది కాని that is another case. బాధతో కొట్టిన పిల్లవాడి మీద కూడా ఒక కేసు బుక్ చేయడం జరిగింది. అది కూడా అద్దాలు పగలకొట్టిన కేసు కాబట్టి ఇదే సబ్జెక్టుగా భావించి ఉండవచ్చు. వారు వేసిన ప్రశ్న ఇంజనీరింగ్ అండ్ మెడికోస్ కేసుకు సంబంధించి. అందుకని అధ్యక్షా, సభ్యుడు అడుగుతున్నది దీనికి సంబంధించి కాదు. అక్కడ వేసిన పోలీసును రోగులందరికీ కాపలాగా సభ్యుడు 100 మంది పోలీసులను ఉంచమంటున్నారా?

ఏమిటి? కానీ ఏదైనా అన్‌డ్యూ ఈవెంట్స్ జరిగినప్పుడు వెంటనే పోలీసు అందుబాటులో ఉండడానికి మాత్రం అక్కడ పెట్టారు. కానీ ఒక గంటలో అవసరం అయితే పక్కనే పోలీస్ స్టేషన్ ఉంది. అక్కడ ఇమీడియట్‌గా ఎంతమంది పోలీసులు కావాలన్నా శాంతిభద్రతలు కాపాడడానికి ఏర్పాటు చేస్తున్నాము. ఒకవేళ హాస్పిటల్ వారు పూర్తిగా కావాలని చెప్పి కోరితే వారికి ఎంతమంది కావాలన్నా on payment పోలీసులను అక్కడ ఏర్పాటు చేస్తాము.

## వాణిజ్యపన్ను బకాయిలు

ప్రశ్న నెం. 84(1488)

Sri Yanamala Ramakrishnudu - Will the Minister for Commercial Taxes be pleased to state:

a) whether it is a fact that huge amount of Commercial Tax remains uncollected in the State; and
b) If so, the details thereof and the steps taken to collect the same?

**MINISTER FOR COMMERCIAL TAXES (KONATALA RAMAKRISHNA):**

a) No, Sir.
b) Does not arise.

శ్రీ వై. రామకృష్ణుడు:– మంత్రి గారు అన్‌కలెక్టెడ్ ఎమౌంటు ఏదీ లేదని చెబుతున్నారు. పోనీ గవర్నమెంట్‌కు ఎవరైనా డ్యూ ఉన్నారా? లేకపోతే ఎక్కడా కూడా అన్‌కలెక్టెడ్ ఎమౌంట్ ఉంటుంది. కాకపోతే అసలు లేకుండా పోతుంది. చాలా చోట్ల అపెలెట్ అథారిటీ దగ్గర కొన్ని కేసులు ఉంటాయి. జుడిషియల్ కోర్టులలో కొన్ని కేసులు ఉంటాయి. అదే విధంగా గవర్నమెంట్ దగ్గర స్టే వచ్చిన కేసులు కొన్ని దగ్గర ఉంటాయి. అన్‌కలెక్టడ్ ఎమౌంట్ లేకపోతే గవర్నమెంట్‌కు రావలసిన బకాయిలు ఉండడం జరుగుతుంది. అది మంత్రి గారు వివరించవలసిందిగా కోరుతున్నాను. ఇటువంటి ఎమౌంట్స్ కొన్ని ఉన్నట్లయితే అవన్నీ కూడా ఏమైనా అడ్డంకులు ఉన్నట్లయితే అడ్డంకులు లేకుండా అన్నీ కలక్టు చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఫస్ట్ హాఫ్ ఇయర్ ఏదైతే ఉన్నదో కమర్షియల్ టాక్సెస్ నుంచి పెట్టిన రెవిన్యూ టార్గెట్ ఎంత? కలెక్షన్స్ ఎంత వచ్చాయి? గ్రోత్ ఎంత ఉంది? గ్రోత్‌టార్గెట్ ఎంత? Vat ఇంప్లిమెంటేషన్ చేస్తాము అంటున్నారు. పేపర్లలో చూస్తున్నాము. వ్యాట్ ఎప్పటనుంచి ఇంప్లిమెంటేషన్‌లోకి రావాలో దేశంలో ఉన్న హై పవర్ కమిటీ నిర్ణయం తీసుకున్న దాని ప్రకారం వస్తుంది. అందుచేత వ్యాట్ ఇంప్లిమెంటేషనకి సంబంధించి నేషనల్ యూనిఫారమ్‌గా ఇంప్లిమెంట్ చేస్తారా? లేకపోతే పక్క రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ చేయకపోయినా కూడా మన రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేస్తారా? అది కూడా క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. వ్యాట్ ఇంప్లిమెంటేషన్ చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వంతో కాంపెన్సేషన్ గురించి కానీ, సి.ఎస్.టి గురించి కానీ అదే విధంగా సర్వీస్ ట్యాక్స్ గురించి కానీ ఏమైనా అగ్రిమెంట్ అయ్యారా?

శ్రీ కొణతాల రామకృష్ణ:–అధ్యక్షా, వారికి ఫిగర్స్ అన్నీ కూడా తెలిసినవే. గతంలో ఆర్థిక మంత్రిగా, వివిధ హోదాలలో వారు చేశారు. ఎప్పుడు కూడా ట్యాక్స్ ఎరియర్స్ ఉంటూనే ఉంటాయి. మరీ హ్యూజ్ ఎమౌంట్స్ కాకుండా మనకు వస్తున్న ఎరియర్స్ రెవిన్యూస్‌లో two to three percent అన్ కలెక్టెడ్ ఉన్నాయి. నార్మల్‌గా ఇంకా ఎమ్.పి.ఏలో 3, 4 బిలో 5 పర్సెంట్ వరకు రీజనబుల్‌గా ఉంటుంది. Below that average , నేషనల్ యావరేజ్ కంటే తక్కువ. కానీ మన దగ్గర 2 శాతం వరకు తక్కువ ఉంది. ఈవెన్ లెస్ కూడా కొన్ని సంవత్సరాలలో ఉంది. మనకు APGST యాక్ట్ వచ్చిన దగ్గర నుంచి మధ్యలో ఒకసారి కొన్ని రైటాఫ్ ఇచ్చినా 30.11.2004 వరకు రు.2955 కోట్లు ఎరియర్స్ ఉన్నాయి. ఇవి కూడా అంటే టెక్నికల్‌గా ఎరియర్స్ అన్నప్పటికీ ఇందులో డిఫర్డ్ పేమెంట్‌లో మనకు రావలసినవి రు.1000 కోట్లు. అవి ఎరియర్స్‌గా చెప్పలేము. అది టాక్స్ ఇన్సెంటివ్ ఇచ్చాము కాబట్టి అది డిఫర్డ్ పేమెంట్‌లో వస్తాయి. ఆ రు.1000 కోట్లు ఇందులో తగ్గించవలసి ఉంటుంది. వాటితోబాటు క్లోజ్డ్ కేసెస్

ఉన్నాయి. Not traced cases క్రింద రు.550 కోట్లు ఉన్నాయి. వాటి విషయంలో చేయగలిగింది ఏమీ లేదు. వీటితోబాటు వివిధ కోర్టులలో స్టేలో ఉన్న ఎమౌంట్ రు.450 కోట్లు. ఇవి స్టే గ్రాంట్ అయినవి. బి.ఐ.ఎఫ్.ఆర్‌కి రిఫర్ చేసినవి రు.185 కోట్లు. లిక్విడేషన్‌లో ఉన్నవి రు.115 కోట్లు. వీటితోబాటు కలక్టబుల్ టాక్సెస్ ఇవన్నీ పోతే మనకు కేవలం రు.30 కోట్లు మాత్రమే ఉంది. ఎరియర్స్ కలెక్షన్స్‌లో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. సుమారు 1400 కేసులు ఆర్.ఆర్ యాక్ట్ క్రింద బుక్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం రు.64 కోట్లు ఎరియర్స్ ఇంతవరకు కలెక్టె చేయడం జరిగింది. ఇది కూడా నేషనల్ యావరేజ్ కంటే చాలా తక్కువగా ఉంది. ఈ సంవత్సరం టార్గెట్ కూడా ఇప్పటివరకు మనం సుమారు 97.9 శాతం రీచ్ అయ్యాము. కరెంట్ ఇయర్‌లో ఎరియర్స్ కేవలం రెండు శాతం మాత్రమే ఉన్నాయి. మిగతా ప్రశ్నలు వారు అడిగారు. వాటికి సంబంధించినంతవరకు గ్రోత్ టార్గెట్స్ ఈ కరెంటు ఇయర్‌లో ఏ రకంగా టాక్సెస్ కలెక్ట్ అయ్యాయి అంటే సుమారు టార్గెటెడ్ రెవిన్యూ గ్రోత్ 98.18 శాతం మనం రిజిస్టర్ చేసుకున్నాము. రెవిన్యూ కలెక్షన్స్ ఈ ఏడాది టార్గెట్ రు.11242 కోట్లు. అంటే గత సంవత్సరం కంటే 22 శాతం అదనంగా టార్గెట్ ఫిక్స్ చేసుకోవడం జరిగింది. రమారమి 19.9 శాతం, 20 శాతం వరకు నవంబరు 30 వరకు రీచ్ అయ్యాము. ఇది మంచి టార్గెట్. బాగా రీచ్ అయ్యాము. గత సంవత్సరం కేవలం గ్రోత్ రేట్ 10 శాతం. ఈ సంవత్సరం దగ్గర దగ్గర 20 శాతం. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇంకో 10 శాతం కలుపుకుంటే 20 శాతం గ్రోత్ రేట్ రిజిస్టర్ అయింది. రెవిన్యూ కలెక్షన్ రు.6657 కోట్లు. గత సంవత్సరం కంటే రు.1106 లక్షలు అదనంగా కలక్ట్ అయ్యాయి. వీటితోబాటు VAT గురించి అడిగారు. గత 10 సంవత్సరాలలో ఈ దేశంలో VAT అమలు చేయాలని వివిధ దేశాలలో వివిధ సమావేశాలు అయినప్పుడు అన్ని పార్టీలు కూడా కన్సెన్సస్ రాకపోవడం వల్ల కాని, ఇతర కారణాల వల్ల VAT అమలు చేయడం జరగలేదు. నేషనల్ ఎంపవర్‌మెంట్ కమిటీలో ఈ మధ్య డెవలప్‌మెంట్‌లో అందరూ కూడా కన్సెన్సస్ కు వచ్చి అన్ని రాష్ట్రాలు కూడా అంగీకారానికి రావడం జరిగింది. ఈ అంగీకారంలో యూనిఫారమ్ రేట్స్ పెట్టుకుని దేశ వ్యాప్తంగా యూనిఫారమ్ టాక్సెస్ ఉండే విధంగా అన్ని రాష్ట్రాలు కన్సెన్సస్ ఎరైవ్ కావడం జరిగింది.

ఉ.10.30

కేంద్ర ప్రభుత్వంతో ఒక అంగీకారానికి రావడం జరిగింది. వ్యాట్ యింప్లిమెంట్ చేయడంవల్ల వచ్చే రెవిన్యూ లాసెస్‌ను కాంపెన్‌జేట్ చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కేంద్రప్రభుత్వం కాంపెన్‌జేషన్ ప్యాకేజ్ విషయంలో ఒక అగ్రిమెంట్‌కు వచ్చింది. ఆఅగ్రిమెంట్ ప్రకారం రెవిన్యూ లాసెస్‌ను కేలిక్యులేట్ చేయడానికి ఒక ఫార్ములా ఎవాల్వ్ అయింది. 2004- 05 సంవత్సరాన్ని బేస్ యియర్‌గా తీసుకొని, ఆ రెవిన్యూస్‌ను , గత ఐదు సంవత్సరాల్లో మేక్సిమం రెవిన్యూ వచ్చినటువంటిం మూడు సంవత్సరాలను ఏవరేజ్‌గా తీసుకొని, ఈ ఏవరేజ్ గ్రోత్‌కు, వచ్చే 2005- 6 సంవత్సరంలో వున్న లాస్‌ను, కేంద్రప్రభుత్వం కాంపెన్‌జేట్ చేయడానికి, మొదటి సంవత్సరం 100 శాతం, రెండవ సంవత్సరం 75 శాతం, మూడవ సంవత్సరం 50 శాతం యివ్వడానికి అంగీకారం కుదిరింది. దానికి రాష్ట్రప్రభుత్వం కూడా అంగీకరించింది. అన్ని రాష్ట్రాలు ఈ వాటాకు అంగీకరించాయి. వ్యాట్‌ను యింప్లిమెంట్ చేయడానికి ఎటువంటి అడ్డంకులు లేవు. తప్పకుండా వ్యాట్ ఏప్రిల్ ఫస్ట్ నుండి అమలుజరుగుతుంది. సియస్‌టి గురించి వారు అడిగారు. వాస్తవానికి వ్యాట్ వచ్చాక సియస్‌టి పూర్తిగా అబాలిష్ కావాలి. కానీ సియస్‌టి ద్వారా మనకు సుమారు రు.800 కోట్ల వార్షిక ఆదాయం వస్తుంది. ఆ ఆదాయం ఒకేసారి తగ్గిపోయే ప్రమాదం వుంది కాబట్టి అన్ని రాష్ట్రాలు సియస్‌టిని రెండు, మూడు సంవత్సరాలు కంటిన్యూ చేయాలని కోరడం జరిగింది. దానికి కూడా ప్యాకేజ్‌ని వర్కవుట్ చేస్తున్నాము. ఈ ఏడాది వ్యాట్ వచ్చిన తరువాత కూడా సియస్‌టి వుంటుంది. ఇవి రాష్ట్రాల సమస్యలు. స్లోగా ఫేజ్ అవుట్ చేస్తాము. ఇప్పుడు నాలుగు శాతంవుంది. సెకండ్ యియర్ 2 శాతం, థర్డ్ యియర్ పూర్తిగా అబాలిష్ చేయాలనే ఆలోచనతో , సియస్‌టిని దశలవారీగా తీసివేయాలని కాన్సెన్సస్‌కు రావడం జరిగింది. వీటితోబాటు సర్వీస్ ట్యాక్సెస్ గురించి అడిగారు. రాష్ట్రాలు అన్ని సర్వీసెస్ రాష్ట్రాలకే యివ్వాలని కోరడం జరిగింది. మనరాష్ట్రం ప్రత్యేకంగా, ప్రాక్టికల్‌గా వుండే ఒక ప్రపోజల్‌ను యివ్వడం జరిగింది. గౌరవ ఆర్థికమంత్రి రోశయ్య గారు ప్యాకేజ్ యివ్వడం జరిగింది. అందులో మేజర్ సర్వీసెస్ వొదిలిపెట్టి కమ్యూనికేషన్స్, రైల్వేస్, బ్యాంకింగ్, యిన్సూరెన్స్ సర్వీసెస్, మేజర్ సర్వీసెస్ కేంద్రానికి వొదిలిపెట్టి మిగతా మైనర్

సర్వీసెస్ రాష్ట్రానికి బదలాయించండని కేంద్రాన్ని కోరుతున్నాము. ఈమధ్యనే కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరంగారు ఒక సమావేశం ఏర్పాటు చేసి దీనికి సంబంధించి రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకొన్నారు. త్వరలోనే కాన్సెన్సస్ ఎరైవ్ అవుతామనే నమ్మకం వుంది. తప్పకుండా ఫస్ట్ ఏప్రిల్ నుండి దేశ వ్యాప్తంగా అందరూ అంగీకరించిన విధంగా వ్యాట్ అమలుజరిగే అవకాశాలు పూర్తిగా వున్నాయి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మంత్రిగారు వివరంగా చెప్పారు, చాలా సంతోషం . మొదటి నుండి నేషనల్ కాన్సెన్సస్ వుంది, వుంది అంటూనే వ్యాట్ మాత్రం పోస్ట్‌పోన్ అవుతూ వస్తూవుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు స్టేట్ గవర్నమెంట్స్‌కు సరియగు అవగాహన లేకపోవడం వల్ల అగ్రిమెంట్ లేకపోవడం ఒకటి. పొలిటికల్ కాన్సెన్సస్ లేకపోవడం మరొక సమస్య . మంత్రిగారు నేషనల్ కాన్సెన్సస్ వచ్చిందంటున్నారు. ఒకవేళ నేషనల్ కాన్సెన్సస్ బ్రేక్ అవుతే పక్క రాష్ట్రాలయిన తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, కేరళ, పాండిచ్చేరి యింప్లిమెంట్ చేయకపోయినా మన రాష్ట్రం యింప్లిమెంట్ చేస్తుందా? రెండు, సర్వీసెస్‌కు సంబంధించి యింతవరకు చెప్పారు. సర్వీసెస్‌కు సంబంధించినంతవరకు మేము ప్రభుత్వంలో వున్నప్పుడు చేసిన డిమాండ్‌కు, ఆరోజు హైపవర్ కమిటీ చేసిన డిమాండ్‌కు, యిప్పటికి స్లయిట్ డిఫరెన్స్ కనబడుతోంది. ఆనాడు మేజర్ ఐటమ్స్ అన్నీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో వుండడంవల్ల మనకు మైనర్ ఐటమ్స్ రావడంవల్ల పెద్ద ఎమవుంట్ రావడం లేదు. అందువల్ల మేజర్ ఐటమ్స్ కూడా అందులో సబ్‌స్టాన్షియేట్ చేయరు కనుక అవి కలెక్ట్ చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వండనేది అప్పటి డిమాండ్. దీనిలో మార్పు వచ్చినట్లు మంత్రిగారు చెబుతున్నారు. బహుశా మన స్టేట్‌కురెవిన్యూస్ సిఫిషియంట్‌గా దొరకాలంటే సర్వీస్ ట్యాక్స్‌లో మేజర్ ఐటమ్స్ స్టేట్స్‌కు వచ్చేటట్లు చూస్తే బాగుంటుంది. ఇప్పటికే రాజ్యాంగంలో ఎమెండ్‌మెంట్ కూడా తీసుకురావడం జరిగింది. రేపు కమోడిటీస్ ఎలకేషన్ టైమ్‌లో ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని మన రాష్ట్రానికి ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు చేయాలని సజెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. రామకృష్ణ: అధ్యక్షా, ప్రస్తుతానికి అన్ని రాష్ట్రాలు అంగీకరించాయి. దీనిమీద ఎటువంటి అపోహలు పెట్టుకోవలసిన అవసరం లేదు. ఇది చాలా హైపోథిటికల్ క్వశ్చన్. శుభం జరుగుతుందనే కాన్ఫిడెన్స్ వుంది. అన్ని రాష్ట్రాలు అంగీకరించాయి. సర్వీసెస్ ట్యాక్స్ విషయంలో ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే అన్ని సర్వీసెస్ తీసుకోవడం కష్టం . రైల్వేస్, కమ్యూనికేషన్స్ దేశవ్యాప్తంగా వున్న నెట్ వర్క్ . వాటికి రాష్ట్ర పరిధిలో బౌండరీస్, లిమిటేషన్స్ ఫిక్స్ చేయడం కష్టం . సర్వీసెస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే అధికారం వుంది రాజ్యాంగం ప్రకారం . అది మార్చాలంటే రాజ్యాంగాన్ని మార్చవలసిన అవసరం వుంది. దానితోబాటు సర్వీసెస్ ట్యాక్స్ ద్వారా సెంట్రల్ పూల్ నుండి రాష్ట్రాలకు 28 శాతం యివ్వాలనేది యింతవరకు వుంది. మన రాష్ట్రానికి ప్రతి ఏడాది ప్లానింగ్ కమిషన్ డిసైడ్ చేస్తుంది, ప్లాన్‌లో ఎంత మన రాష్ట్రానికి కేటాయించాలనేది. గతంలో ఆరు శాతం వుంది. వచ్చే ఏడాది రెండవ ఆల్టర్‌నేటివ్‌గా 28 శాతం నుండి 50 శాతానికి పెంచండని ఒక ప్రపోజల్ పెట్టాము. ఆ రకంగా ఎక్కువ చేయండని అన్నాము. మేజర్ సర్వీసెస్‌కు సంబంధించి ప్రాక్టికల్‌గా ఆలోచించినట్లయితే అవి రాష్ట్రాలు అమలుచేయలేవు. మనకున్న మెషినరీ సరిపోదు. మైనర్ సర్వీసెస్‌కు సంబంధించి కేంద్రం మన రాష్ట్రం మీద ఆధారపడి కలెక్ట్ చేయాలి కాబట్టి మైనర్ సర్వీసెస్ అన్నీ మనం తీసుకున్నా రాష్ట్రానికి సబ్‌స్టాన్షియల్ రెవిన్యూ వుండదు కనుక, రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో వుంచుకొని రాష్ట్రం నుండి పోకుండా ప్యాకేజ్ ఎమెండ్‌మెంట్ చేయడం జరుగుతుంది అధ్యక్షా.

శ్రీ వై. రామకృష్ణుడు: సర్వీస్ ట్యాక్స్‌కు సంబంధించి మేజర్ కమోడిటీస్, మైనర్ కమోడిటీస్ నేషనల్ లెవెల్ హైపవర్ కమిటీ మన స్టేట్ గవర్నమెంట్ నుండరి డిమాండ్ చేస్తుందా? క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ: హై పవర్ కమిటీ ఏమీ లేదు. మొన్ననే చిదంబరం గారు ఫస్ట్ టైమ్ మీటింగ్ పెట్టారు ఎక్స్‌క్లూజివ్‌గా సర్వీస్ ట్యాక్సెస్ మీద. అందులో ఈ ప్రతిపాదనలు చర్చించాము. చర్చించిన తరువాత మరలా సమావేశం జరుగుతుంది. దీనికి సపరేట్ కమిటీ లేదు. మన రాష్ట్రం నుండి యిటువంటి ప్రతిపాదనను మనం అఫిషియల్‌గా యివ్వడం జరిగింది.

శ్రీ వై. రామకృష్ణుడు: సపరేట్ కమిటీ కాదు, వ్యాట్‌కు సంబంధించి హై పవర్ కమిటీ చేస్తుంది. అందులో సర్వీసెస్ ప్రాబ్లం కూడా యిన్‌క్లూడ్ అయి వుంది. అందుచేత సర్వీస్ ట్యాక్స్‌కు సంబంధించి మన వ్యూ, హై పవర్ కమిటీ వ్యూ వేరువేరుగా వున్నాయా?

శ్రీ కె. రామకృష్ణ: అధ్యక్షా, చాలామటుకు ఇందులో కాన్సెన్సస్ వుంది. కొన్ని రాష్ట్రాలు అన్ని సర్వీసెస్ మార్చాలని అడగడం జరిగింది. అది ప్రాక్టికల్‌గా జరిగేది కాదని అందరినీ కన్విన్స్ చేశాము. అందువల్ల దానికి చట్ట సవరణ చేయవలసిన అవసరం వుంది. దానితోబాటు సెంట్రల్ పూల్ నుండి 28 శాతం బదులు 50 శాతం చేసినా తప్పకుండా మనకు వస్తుంది. అట్లా చేసినా మైనస్ సర్వీసెస్ రాష్ట్రం ద్వారానే కలెక్ట్ చేయాలనే నిబంధన పెట్టాము. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం యింటరెస్ట్ పూర్తిగా ప్రొటెక్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

## పురపాలక సంఘాలలో ఖాళీగా వున్న మినిస్టీరియల్ సిబ్బంది పదవులు

ప్రశ్న నం . 85 (1387)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు),అదాల ప్రభాకరరెడ్డి(సర్వేపల్లి), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూర్), పి. శ్రీనివాసులు రెడ్డి, ఎం . వెంకటరమణ(తిరుపతి), శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (శ్యాంపేట) – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో ఖాళీగా వున్న మినిస్టీరియల్, అవుట్–డోర్ సిబ్బంది పదవులను భర్తీ చేయని విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ పదవులను భర్తీ చేయడానికి ఎంత సమయం పడుతుంది?

**మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) అవునండీ.
ఆ) అవునండీ. మునిసిపాలిటీలలో ఖాళీగా వున్న మినిస్టీరియల్ సిబ్బంది, అవుట్–డోర్ సిబ్బంది పదవులను భర్తీ చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించడమయింది. ఈ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, స్పెషల్ గ్రేడ్, సెలక్షన్ గ్రేడ్, వన్, టు, త్రీ గ్రేడ్ మునిసిపాలిటీలలో కొన్ని వందల పోస్టులు వివిధ కేటగిరీలలో ఖాళీగా వున్నాయి. ఇవి కాకుండా అటెండర్స్ పోస్టులు, ప్రమోషన్స్ కూడా ఆగిపోయాయి. ప్రజల సౌకర్యాల కోసం మనం వివిధ రకాల స్కీమ్స్ పెట్టుకుంటున్నాము. పురపాలక సంఘాల్లో, కార్పొరేషన్స్‌లో ఆ స్కీమ్స్‌ను నిర్వర్తించడానికి తగిన సిబ్బంది లేరు. చాలా పోస్టులు ఖాళీగా వుంటున్నాయి.

ఉ.10.40

అలాగే ఫైల్స్‌ను తయారుచేయడం కాని, ఫైల్స్ కీపింగ్ చేయడం కాని పురపాలక సంఘాల వ్యవస్థల్లోనే కనుమరుగైపోయిందంటే ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. రికార్డు అసిస్టెంట్లు బదులు అటెండర్లుతో ఆ పనులు చేయిస్తున్నారు. వారికా నిబద్ధత లేదు. ఎప్పుడు అవసరం అయితే అప్పుడు ఫైల్ క్రియేట్ అవుతుంది. ప్రతి ఒక్క మున్సిపాల్టీలో ఇదే తంతు. దీనికి కారణం lack of employment. ఎంప్లాయిస్ లేనందు వల్ల ఇటువంటి అవసరం ఏర్పడుతున్నది.

అదే విధంగా మున్సిపాల్టీల ప్రాపర్టీస్ అయిన పార్కులు, స్కూల్స్ కానివ్వండి ఇటువంటి వాటిని కూడా మనం కాపాడుకోలేని పరిస్థితిలో ఉన్నాము. ఎందుకంటే టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో సహితం సరైనటువంటి బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు కాని, వారి కింద పనిచేసే వాళ్లు కాని లేనందు వల్ల అక్కడ ఉండే అటెండర్లు, ఎన్.ఎం.ఆర్.లను పెట్టే పరిస్థితి ఉంది. ఇంతేకాకుండా మున్సిపాల్టీలకు ప్రధానమైన వనరులను చేకూర్చేటటువంటి ట్యాక్స్ కలెక్షన్‌కు సంబంధించి బిల్ కలెక్టరు పోస్టులు ఎన్ని ఉన్నయో ఒకసారి మనం కనుక చూసినట్లయితే, బిల్ కలెక్టరు పోస్టుకు ముందుగా డిపాజిట్ కట్టించుకుని దానిని భర్తీ చేయవలసిన అవసరం ఉంది. కాని ఈ రోజు టాక్స్ కలెక్షన్ కొరకు అటెండర్లను, ఎన్.ఎం.ఆర్.లను, డేయిలీ వేజెస్ కింద పనిచేసే వాళ్లను బిల్ కలెక్టర్లుగా పంపుతున్నాము. ఒక్కొక్క దగ్గర అయితే కనీసం వసూలు చేసిన ఆ డబ్బును కూడా డిపాజిట్ చేయకుండానే పారిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎలక్ట్రికల్ స్టాఫ్ విషయంలో కూడా కొరత ఉంది. ఈ అన్ని కొరతల వల్ల ట్యాక్స్ బకాయిలు పెరిగిపోతున్నాయి. కాబట్టి ఖాళీల భర్తీ విషయంలో మంత్రిగారు త్వరలోనే అన్నారు. త్వరలోనే అంటే ఎప్పుడు? ఒక టైమ్ బౌండ్ పెట్టుకుంటే బాగుంటుంది. ఏయే క్యాటగిరిలో ఎన్నెన్ని ఖాళీలు ఉన్నాయి మన రాష్ట్రంలో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా నూతనంగా ఏర్పడుతున్న కార్పోరేషన్లో కాని, పురపాలక సంఘాల్లో కాని ఉన్న ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? అలాగే ఆయా మున్సిపాల్టీల్లోని పోస్టులను మీరు అప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉందా? అలాగే అడిషనల్ గ్రాంట్స్‌ను కొత్తగా ఏర్పడుతున్న కార్పోరేషన్లకు, పురపాలక సంఘాలకు ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారో తెలియచేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉద్యోగ నియామకాల గురించి అడిగారు. నియామకాలు జరపడంలో ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. దానికి కారణం, ఆర్థిక శాఖ జి.ఓ.ఎం.ఎస్. నంబరు 275, తేది 14-12-1995 ను జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఏ ఏజెన్సీలో అయినా ఖాళీలు ఉన్నా, వాటిని ఆర్థిక శాఖ వారికి తెలియచేయాలి. ఆర్థిక శాఖ వారు, తమ దగ్గర పోస్టులు ఉంటే, రిక్రూట్ చేసుకుంటారు. లేకపోతే, అవన్నీ తగిన ఏజెన్సీలన్నింటికి కూడా వారికి ఉన్న కమిటీ ద్వారా రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంది ఆ విధంగా ఈవేళ ఆ ప్రక్రియను మేము స్పీడ్ అప్ చేసి, తొందరలోనే ఈ ఖాళీలన్నింటిని పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. గౌ.సభ్యులు చెప్పినట్లుగా, సిబ్బంది కొరత వల్ల చాలా కార్యక్రమాలు స్థంభించిపోయి, సక్రమంగా జరగడం లేదు. వారు అడిగారు ఏ యే క్యాటిగిరిల్లో ఏయే పోస్టులు ఖాళీగా ఉన్నాయని. మేనేజర్ పోస్టులు 20, రెవెన్యూ ఆఫీసర్లు 29 మంది, అకౌటెంట్లు 22, సీనియర్ అసిస్టెంట్స్ అండ్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్స్ 14, శానిటరీ సూపర్‌వైజర్స్ 11, శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ 34, జూనియర్ అసిస్టెంట్స్ అండ్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్స్ 68, టైపిస్టులు 21, బిల్ కలెక్టర్స్ 92, మొత్తం 311 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం రిటైర్ అయిన వారి పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. గతంలో రిక్రూట్ చేసుకోవడానికి అవకాశం లేనందు వల్ల భర్తీ కాలేదు, ఇప్పుడు మేము వచ్చిన వెంటనే అన్నింటిని భర్తీ చేయవలసి ఉందని ఆలోచించాము.

అంచేత ఆ ప్రక్రియను మేము తొందరలోనే పూర్తి చేసి ఈ కొరతను తొలగించి, మున్సిపాల్టీలకు చెందిన ఆస్థుల పరిరక్షణ విషయంలో కాని, ఇతర కార్యకలాపాల విషయాల్లో కాని, ట్యాక్స్ వసూళ్ల చేసే విషయంలో కాని మేము తప్పకుండా చర్యలు తీసుకుంటాము. మున్సిపాల్టీల్లో ఉన్న ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేస్తాము. అయితే ఎన్.ఎం.ఆర్‌లతో బిల్ కలెక్టర్లుగా పనిచేయిస్తున్నారు అని అన్నారు. అ ది ఏ మున్సిపాల్టీలో కూడా జరగడం లేదు. పర్మినెంట్ ఉద్యోగులతోనే ఆ పని చేయిస్తున్నామని గౌ.సభ్యులకు మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఏ మున్సిపాల్టీలోనూ జరగడం లేదన్నారు. మొన్ననే మా నెల్లూరు మున్సిపాల్టీని కార్పోరేషన్‌గా అప్‌గ్రేడ్ చేశారు. ఎన్.ఎం.ఆర్లు . బిల్ కలెక్టర్లుగా పనిచేస్తున్నారు. వారి దగ్గర నుండి డిపాజిట్ కూడా తీసుకోలేదు. నిర్దిష్టమైన సమాచారం ఉంటేనే, మేము చెపుతాము, నాకు తెలియకుండా మాత్రం చెప్పడం లేదు. గూడూరులో కనీసం మూడు సంవత్సరాల నుండి కమీషనర్ లేడు. అలాగే ఇంజనీరు కూడా లేడు. అటువంటి పరిస్థితులున్నాయి. వీటిని చక్కబెట్టే అవకాశం ఉందా లేదా? కనీసం ప్రమోషన్లు అయినా ఎప్పటిలోగా ఇస్తారు? ప్రమోషన్లు ఇస్తే కొంత భారం తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఇతర మున్సిపాల్టీలో ఎక్కువుగా ఉన్న స్టాఫ్‌ను రేషనలైజ్ చేయవలసిన అవసరం ఉంది. అదేమైనా చేస్తారా లేదా?

శ్రీ కోనేరు రంగారావు :అధ్యక్షా, ఫైనాన్స్ డిపార్టుమెంట్‌తో చర్చించి, వారు జారీ చేసిన జి.ఓ. నుండి రిలాక్సేషన్ కొరకు పర్మిషన్ తీసుకుని, ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేయడం జరుగుతుంది. కొత్తగా ఏర్పడిన కార్పోరేషన్లోనూ, మున్సిపాల్టీల్లోనూ ఉన్న ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు అని అడిగారు. కొత్తగా ఏర్పడిన కార్పోరేషన్లు, మున్సిపాల్టీలో ఉన్న పోస్టులను 30 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

## వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచుట

ప్రశ్న నెం.86(967)

సర్వశ్రీ/శ్రీమతి ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట), పి. శశిధర్ రెడ్డి(మెదక్), డి.కె.అరుణ(గద్వాల్), వై.కిష్టారెడ్డి(కల్వకుర్తి), గాదె వెంకట రెడ్డి(బాపట్ల), ఎం.మహీదర్ రెడ్డి, ఎం.పద్మా దేవేందర్ రెడ్డి(రామాయంపేట), పి. వీరయ్య(ములుగు), ఎం.వేంకటేశ్వరరావు(గన్నవరం), ఎ.గోవింద నాయక్(ఖానాపూర్), జి.దేముడు(చింతపల్లి),కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి), ఆర్. రవీంద్రకుమార్(దేవరకొండ), డి. శ్రీనివాసరావు (చెన్నూరు)– గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)బి.సి., ఎస్.సి., ఎస్.టి. హాస్టళ్లలో గురుకుల పాఠశాలలో సీట్లు లభ్యం కాక పోవడం మూలంగా అర్హులైన విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, అట్టి హాస్టళ్లు, గురుకుల పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ):**

(అ) లేదండీ. సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, పాఠశాల విద్యా శాఖల హాస్టళ్ల, నైనాసిక పాఠశాలలు (గురుకుల పాఠశాలలు),ఆశ్రమ పాఠశాలలో మంజూరు అయిన సీట్ల, బోర్డర్ల సంఖ్యలు ఈ విధంగా ఉన్నాయి.

సాంఘిక సంక్షేమ శాఖ కింద ఉన్న హాస్టళ్లో మంజూరున సీట్ల సంఖ్య 2,59,247, చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 2,72,044, నైవాసిక పాఠశాలలో మంజూరైన సీట్ల సంఖ్య 1,29,480 కాగా, చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 1,24,425 కాగా, ఆశ్రమ పాఠశాలలో మంజూరైన సీట్లు లేవు.

గిరిజన సంక్షేమం శాఖ కింద ఉన్న హాస్టళ్లో మంజూరైన సీట్ల సంఖ్య 79,770 కాగా, చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 77,742, నైవాసిక పాఠశాలల్లో మంజూరైన సీట్ల సంఖ్య 31,100 కాగా, చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 28,204, ఆశ్రమ పాఠశాలల్లో మంజూరైన సీట్ల సంఖ్య 1,30,230 కాగా, చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 1,37,868.
ఉ.10.50

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హాస్టళ్లలో మంజూరైన సీట్ల సంఖ్య 1,72,826, చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 1,72,820. నైవాసిక పాఠశాలల్లో మంజూరైన సీట్ల సంఖ్య 11,304, చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 10,514.

పాఠశాల విద్యకు సంబంధించి నైవాసిక పాఠశాలలో మంజూరైన సీట్ల సంఖ్య 4,806, చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 4,806.

మొత్తం అన్ని శాఖలలోనూ కలిపి హాస్టళ్లలో మంజూరైన సీట్ల సంఖ్య 5,11,843; చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 5,22,606. నైవాసిక పాఠశాలల్లో (గురుకుల పాఠశాలలు) మంజూరైన మొత్తం సీట్ల సంఖ్య 1,76,690. చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 1,67,949. ఆశ్రమ పాఠశాలలో మంజూరైన మొత్తం సీట్ల సంఖ్య 1,30,230 కాగా చేర్చుకున్న బోర్డర్ల సంఖ్య 1,37,868.

హాస్టళ్లు, నైవాసిక పాఠశాలలు (గురుకుల పాఠశాలలు) ఆశ్రమ పాఠశాలలకు మంజూరైన మొత్తం సీట్ల సంఖ్య 8,18,763. హాస్టళ్లు, నైవాసిక పాఠశాలలు (గురుకుల పాఠశాలలు), ఆశ్రమ పాఠశాలల్లో చేర్చుకున్న మొత్తం బోర్డర్ల సంఖ్య 8,28,423.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. గోవింద నాయక్ : స్పీకర్ సార్, మంత్రి గారు ఎంతో కష్టపడి ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర సృష్టించారు. వార్డెన్సు నుంచి ఎఎస్‌ఓలు, డిటిడబ్ల్యుఓలు, అసిస్టెంటు డైరెక్టర్లు, డెప్యూటీ డైరెక్టర్లూ ఇంత మంది అడ్మిషన్సును పర్యవేక్షిస్తారు. కాని ఇంతమంది ఉన్నప్పటికీ 8 లక్షల, 28 వేల, 423 మంది బోర్డర్సు విషయంలో ఒకరూ ఇద్దరూ కాదు, 35 వేల మంది ఎవరి పేర్లో రాసి, మనుష్యుల ఐడెంటిఫికేషను లేకపోయినా చేర్చుకోవడం దురదృష్టకరం. చాలా కష్టపడి స్ట్రెంగ్త్‌ని తీసుకురావడం చాలా మంచిదే. కాని అలా మిస్‌యూజ్ అవుతున్న డబ్బుతో కొత్త వారిని నియమించుకోవచ్చు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్సులో అడ్మిషన్సు దొరకక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదా అంటే లేదన్నారు మంత్రి గారు. అయితే ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్సులో స్ట్రెంగ్త్ చూపించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ శాంక్షను చేసిన పోస్టులు 1,72,826. అడ్మిషన్సు ఇచ్చినవి 1,72,820. ఆల్‌మోస్టు అన్నీ ఇచ్చారు. ఇంత డిమాండు ఉంటే లేదని ఎట్లా అన్నారో తెలియదు. శాంక్షను అయిన పోస్టులు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు 8,18,763 అయితే 8,28,423 బోర్డర్సును చేర్చుకున్నారు. దీనిలో అడిషనల్‌గా ఇచ్చారు, దీనిని గురించి ఆలోచించాలి. ఇలా వుంటే మొదటి ప్రశ్నకు లేదని ఎలా సమాధానం చెప్పారు? ఈ విధంగా డిమాండు ఉన్నందున ఇంకా చాలా హాస్టల్సును పెంచాల్సిన అవసరం ఉంది. మిస్‌యూజ్ అయినప్పటికీ 35 వేల మంది రాకున్నా అడ్మిషన్సు ఇచ్చినట్లు చూపించి పైసలు డ్రా చేసుకున్నారు. ఇంత తప్పు చేసినప్పటికీ ఎంతమంది మీద

చర్య తీసుకున్నారు? మంత్రి గారు చెప్పాలి. ఎస్‌టి, బిసి హాస్టల్సులో రూలాఫ్ రిజర్వేషనును చేయాల్సిన అవసరం ఉంది. ఎస్‌సి, బిసి హాస్టల్సులో ఎస్‌టి స్టూడెంట్సుకు రూల్ ఆఫ్ రిజర్వేషను అన్నారు. వేరే కమ్యూనిటీ వాళ్లకు అడ్మిషన్సు ఇవ్వాల్సిన అవసరం ఉంది. కానిస్టిట్యూషనల్ రైట్ ఉన్నప్పటికీ రూల్ ఆఫ్ రిజర్వేషనును పాటించకపోవడం దురదృష్టకరం.

అదే విధంగా జిల్లా, మండల్ హెడ్ క్వార్టర్సులో అన్ని ఫెసిలిటీస్ ఉన్నా ఆశ్రమ పాఠశాలల పిల్లలకు పెద్ద డిమాండు ఉంది. వీళ్లకు రూమ్సు పెంచి, స్ట్రెంగ్త్ పెంచుతారా? లేక కొత్త హాస్టల్సు ఇస్తారా?

మరొక విషయం. ఇది చాలా దురదృష్టకరం. గిరిజన మహిళా ఆశ్రమ పాఠశాలల్లో మగ టీచర్సును పెట్టి అపారమైన అన్యాయం చేస్తున్నారు. సభ దృష్టికి తేకూడదు గానీ మా గిరిజన, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు చెందిన ఆడపిల్లలు కొందరు అబార్షన్సు చేయించుకుంటున్నారు. చెప్పకూడదు గానీ కొందరికి డెలివరీ కూడా అవుతోంది. ఇది చాలా శోచనీయమైన విషయం. కాబట్టి మంత్రిగారు వెంటనే స్పందించి, మహిళా వసతి గృహాలలో మహిళా టీచర్సును పెట్టాల్సిన అవసరం ఉంది. దీని మీద స్పందించాల్సిన అవసరం ఉంది. సరిపడిన హాస్టల్సు, రక్షణ కల్పించాలి. హాస్టల్సుకు ప్రహరీ గోడలు లేవు.

సెలవుల్లో పిల్లలను ఇళ్లకు పంపిస్తారు. చాలామంది తిరిగి రారు. వారిని తిరిగి హాస్టళ్లకు రప్పించడానికి మీ వద్ద ఏ కార్యక్రమా లున్నాయి. ఏ ప్రయత్నాలు చేస్తున్నారు?

అసంపూర్తిగా కట్టిన భవనాలను, ప్రహరీలను కట్టించాలి. ఇంకా హాస్టల్సు ఎక్కువ సంఖ్యలో తీసుకురావలసిన అవసరం ఉంది. మంత్రి గారు జవాబులో చెప్పారు 8 లక్షల 28 వేల మందిని తీసుకున్నామని. బి.సి.లకు డిమాండు ఉంది. బి.సి. హాస్టల్సు ఇంకా తీసుకురావలసిన అవసరం ఉంది. ముఖ్యంగా మహిళా హాస్టల్సులో మహిళా టీచర్సును నియమించాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, నేను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని అయినాక ఈ శాఖకు చెందిన హాస్టల్సు పరిస్థితి చూసినప్పుడు చాలా అధ్వాన్నంగా ఉంది. వార్డెన్లు హెడ్ క్వార్టర్సులో ఉండకపోవడం, పిల్లలు హాస్టల్సులో సరిగా ఉండకపోవడం, హాస్టల్సులో సరిగా భోజనం పెట్టకపోవడం, కేటాయించిన వసతులను టైము ప్రకారం ఇవ్వకపోవడం గుర్తించాను. మా శాఖకు చెందిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, రాష్ట్ర స్థాయిలో డెప్యూటీ డైరెక్టర్లను రప్పించి, వాళ్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఎఎస్‌డబ్ల్యుఓ నెలకు 2 సార్లు హాస్టల్సు విజిట్ చేసి, అక్కడున్న పిల్లలు స్కూల్సుకు వెడుతున్నారా లేదా, అటెండెన్సు వెరిఫై చేసి, ఎంతమంది పిల్లలు హాస్టల్సులో నిజంగా ఉంటున్నారు , బోగస్ పేర్లు లేకుండా ఉంటున్నాయా అనే వివరాలు తెలుసుకోమని ఆదేశాలు ఇచ్చాం. డిఎస్‌డబ్ల్యుఓ వెరిఫై చేసి, డిఎస్‌డబ్ల్యుఓ, డిడిలు నెలకు 15 హాస్టల్సు నుంచి 20 హాస్టల్సు చొప్పున తనిఖీ చేయాలని వాటి మీద జాయింట్ డైరెక్టర్లు పర్యవేక్షించాలని చెప్పాము. తరువాత మంత్రిగా నేను, కమిషనరు, సెక్రటరీలు రాష్ట్ర మంతటా ముమ్మరంగా తనిఖీ చేయించాము. గత 3-4 నెలల లోపున రాష్ట్ర మంతటా తనిఖీ చేయడం మూలంగా ఎక్కడకు వెళ్లినా హాస్టలు వార్డెన్సు తప్పు చేస్తే సస్పెండు చేయడం, డిఎస్‌డబ్ల్యుఓ లు తప్పు చేస్తే చర్య తీసుకోవడం జరిగింది. మా శాఖ నుంచి అధికారులు మొత్తం జిల్లాలలో ఉండే హాస్టల్సును తనిఖీ చేసి మొత్తం 35 వేల మంది పిల్లలు హాస్టల్సులో లేరని సమాచారం పంపించారు. 35 వేల బోగస్ పిల్లలు ఉన్నారని వెరిఫై చేయించి, బడికి పోని వారి తల్లిదండ్రులతో, ఎందుకు పంపడం లేదని తెలుసుకుని తొలగించడం జరిగింది. తద్వారా సుమారు రాష్ట్ర ప్రభుత్వానికి మా శాఖ నుంచి అన్యాక్రాంతం అవుతున్న డబ్బు, నెలనెలా పిల్లలు లేకపోయినా డ్రా చేసుకునే డబ్బు రూ.15 కోట్లు దుర్వినియోగం కాకుండా అరికట్టడం జరిగింది. ఈ సంవత్సరం ఖాళీలతో బాటు, గత సంవత్సరం ఖాళీలను భర్తీ చేస్తూ ఈ ఎస్‌సి, ఎస్‌టి పిల్లలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే, వారికి లేదనకుండా అడ్మిషన్సు ఇవ్వడం జరిగింది.

ఉ. 11 .00

ఎస్‌సి, ఎస్‌టి పిల్లలు ఎవరికి సీటు కావాలని దరఖాస్తు చేసుకున్నా వారికి ఎడ్మిషన్ కలిగించడం జరిగింది . ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డి గారు మా శాఖను సమీక్షించినపుడు మాకు సంబంధించినంతవరకు 26 సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లాను . అందులో ఒకటి భవనాల విషయం . రాష్ట్రంలో 85 రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేటు భవనాలలో నడుస్తున్నాయి . వాటికి డబ్బు కావాలని అడిగినపుడు అప్పటికప్పుడు రు 170 కోట్లు ఒక్కొక్క భవనానికి రు 2 కోట్ల ఖర్చుతో నిర్మించడానికి నిర్ణయం తీసుకుని ఆమోదించారు . ఇంకా రు .20, 30 కోట్లతో కొన్ని స్కూల్స్‌లో ఎక్స్‌టెన్షన్, డార్మిటరీ, డైనింగ్ హాల్స్, స్టాఫ్ క్వార్టర్స్ అదనంగా కావాలంటే ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము . సుమారు రు 200 కోట్లు రెసిడెన్షియల్ స్కూలు భవనాలకు అదనంగా బడ్జెట్‌లో ఇవ్వకున్నా, ప్రతిపాదన లేకున్నా అదనంగా, ఇదే కాకుండా ఇంకొక రు 200 కోట్లు ఖర్చు కాగల మా సమస్యలు వారి దృష్టికి తీసుకుని పోతే దానికి కూడా ఆమోదం తెలిపారు . బడ్జెట్‌లో ఉన్న రు 860 కోట్ల కంటే అదనంగా రు 200 కోట్లు సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్న సమస్యలు పరిష్కారించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు . హాస్టల్ బిల్డింగు రిపేర్‌కు రు 8 కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు . ఎస్‌సి, ఎస్‌టి పిల్లలకు ఎడ్మిషన్లు కావాలంటే స్పెసిఫిక్‌గా చెబితే కలుగజేస్తామని మీ అందరికీ తెలియజేస్తున్నాము . ఇది కాకుండా గౌరవసభ్యులు నాయక్‌గారు చెప్పారు . అమ్మాయిల గురుకుల పాఠశాల హాస్టల్స్‌లో మగ టీచర్లు ఉన్నారని చెబుతున్నారు . అటువంటిది ఎక్కడయినా ఉంటే తప్పనిసరిగా సరిచేస్తాము . స్పెసిఫిక్‌గా చెప్పండి . మార్చి మహిళా టీచర్లను వేయడానికి ప్రయత్నం చేస్తాము . ఆదిలాబాద్ జిల్లా, జైనూరు మండలంలో వారు చెప్పిన విషయం నా దృష్టికి వచ్చింది . అక్కడ టీచర్లను, ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది . ఈ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి పిల్లల సంక్షేమం కొరకు కట్టుబడి ఉంది . వారి విద్యావ్యాప్తికి, అక్షరాస్యత పెంచడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది . గత 9, 10 సంవత్సరాలలో ఒక్క కొత్త సాంఘిక సంక్షేమ హాస్టల్ కూడా మంజూరు కాలేదు . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 90 హాస్టల్స్ నిర్మించడానికి అంగీకరించిందని గౌరవసభ్యులకు, తద్వారా రాష్ట్రంలో దళితులకు తెలియజేస్తున్నాను . అంతేకాకుండా ఈ ప్రభుత్వం రాష్ట్రంలో దళితుల, గిరిజన, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యావ్యాప్తికి, వారి అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాను . గత ప్రభుత్వం బకాయి వున్న స్కాలర్‌షిప్స్ రు 61 కోట్లను ఈ సంవత్సరం సెప్టెంబరు లోపల రిలీజ్ చేసి , గత ప్రభుత్వం పిల్లలకు ఇవ్వాల్సిన బకాయి ఇవ్వకపోతే ఈ ప్రభుత్వం చెల్లించడం జరిగింది . ఈ సంవత్సరం రెన్యువల్ ఈ సంవత్సరం డిసెంబరు వరకు రిలీజ్ చేసి పిల్లలకు చెక్కులరూపంగా ఇవ్వడం జరిగింది . పిల్లలకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ డిసెంబరు వరకు రిలీజ్ చేసి ఇవ్వడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

( సిపి ఐ, సిపిఎం, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల గౌరవసభ్యులు మరికొంత వివరణ కావాలని అడుగసాగారు )

మిస్టర్ స్పీకర్ : హాస్టల్ వసతులు, కరంటు, బాత్‌రూంలు, ప్రహరీగోడలు వంటి సదుపాయాలు కలిగిస్తామని, వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రిగారు చెబుతున్నారు . వారిని చెప్పనివ్వండి .

శ్రీ డి ఎస్ రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌరవసభ్యులు శశిధర రెడ్డిగారు స్పెసిఫిక్‌గా ఏమన్నా ఉంటే చెప్పమనండి హాస్టల్ భవనాలకు అద్దెలు కూడా రిలీజ్ చేశాము . పిల్లలకు కావలసి వస్తువుల విషయంలో గ్లాసులు, ప్లేట్లు, ట్రంకుపెట్టెలు అన్నింటికీ రిలీజ్ చేశాము . జిల్లాల్లో ఉన్న పర్చేజింగ్ కమిటీలు టెండర్లు పెట్టి కొనుగోలు చేసి డిస్ట్రిబ్యూట్ చేయాలి . ఎక్కడయినా సరే గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా చెబితే చర్య తీసుకుంటాను .

మిస్టర్ స్పీకర్ : టీ బ్రేక్‌లో సభ్యులు స్పెసిఫిక్‌గా కంప్లయింట్ ఇస్తే తీసుకుని చేస్తారు .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః తప్పకుండా ఇవ్వమనండి అధ్యక్షా . వెంటనే చర్య తీసుకుంటాను .

మిస్టర్ స్పీకర్ ః మీకు ఏమన్నా కంప్లయింట్స్ ఉంటే మినిస్టరుగారికి ఇవ్వండి . ఆయన చర్య తీసుకుంటారు .

## హైదరాబాదు సమీపంలో కాంకర్ ఇండియా లిమిటెడ్ వారి స్టోరేజ్ ప్లాంటు

ప్రశ్న నెం. 87 (1474)

శ్రీ దేవినేని రాజశేఖర్ – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగాయ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ ఉద్యానవన ఉత్పత్తుల కోసం హైదరాబాదు సమీపంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అధునాతన ఎయిక్ కండిషన్డ్ స్టోరేజి ప్లాంటును ఏర్పాటుచేయడానికి కాంకర్ ఇండియా లిమిటెడ్ ముందుకు వచ్చిన విషయం వాస్తవమేనా ?

బి అయితే, ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ఏ పరిస్థితిలో ఉంది ?

**వ్యవసాయ, సహకార ( ఉద్యానవనముల) శాఖ మంత్రి (శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి)ః**

ఎ. అవునండీ

బి. సనత్‌నగర్‌లో వున్న ఐసిడి నుండి 15 కిలోమీటర్ల పరిధిలో దాదాపుగా 7 హెక్టార్ల విస్తీర్ణం గల భూమిని సమకూర్చవలసిందిగా మెసర్స్ కాంకర్ ఇండియా లిమిటెడ్ కోరింది . అనువైన స్థలాన్ని గుర్తించి మెసర్స్ కాంకర్ ఇండియా లిమిటెడుకు తెలియజేయడం జరిగింది . వారి అంగీకారం అందవలసి ఉంది .

శ్రీ దేవినేని రాజశేఖర్ ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు స్థలానికి వారియొక్క అనుమతి కోసం పంపామని అన్నారు . దాని విలువ ఎంత ? ఇంతే కాకుండా ఇది పబ్లిక్ అండర్‌టేకింగ్ కంపెనీనా లేక ప్రైవేటు కంపెనీయా ? తెలియజేయాలి . ఎప్పటి నుండి ఈ బిజినెస్‌లో వారు ఉన్నారు ? ఇంతకు ముందు ఈ ప్రాజెక్టు ఎక్కడయినా పెట్టారా ? ప్రపోజ్ చేసిన ప్రాజెక్టు విలువ ఎంత ? ఈ ప్రాజెక్టు యాక్టివిటీస్ ఏమిటి ? ఏ ఏ ఫార్మర్స్ దీనివలన లబ్ధి పొందుతారు ?

దీనికి ఎన్ హెచ్ బి ఇస్తున్న సబ్సిడీ ఎంత ? మినిస్ట్రీ ఫర్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంత ఇస్తున్నారు ? రాష్ట్రంలో ఇటువంటి కోల్డ్ స్టోరేజ్‌లు ఎన్ని ఉన్నాయి ? అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, మెసర్స్ కాంకర్ ఇండియా లిమిటెడ్ ఇది ఇండియన్ రైల్వేస్ అనుంధ సంస్థ . దాదాపు రు 100 కోట్లతో కంట్రోల్ ఎడ్మినిస్ట్రేషన్ వసతి కలిగిన కోల్డ్ సోరేజ్ ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చారు . గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవడం వలన వాళ్లు ఇక్కడకు రావడం జరిగింది . వారితో మాట్లాడి, వారికి కావలసిన భూమి ఇస్తామని అంగీకరించాము . జనవరిలో వారు వస్తున్నారు . వచ్చిన తరువాత ఒకసారి భూమి చూచి ఎగ్రిమెంట్ అయిన తరువాత they will take up hundreds of crores of rupees worth project. ఇప్పటికి రాష్ట్రంలో 243 కోల్డ్ స్టోరేజస్ వున్నాయి . ఇన్ని వున్నా కూడా చింతపండు, మిరపకాయలు, పొటాటో, డ్రై గ్రేప్స్ లాంటివి స్టోర్ చేయడానికి అవకాశం ఉంది . ప్రస్తుతం ఉన్న కోల్ట్ స్టోరేజ్‌ల టెక్నాలజీ దీనికి మాత్రమే ఉంది .

ఉ.11.10

మరి గౌరవ సభ్యులు అడిగినట్లుగా ఈ పెరిషబుల్ కమాడిటీస్ ఏవైతే వున్నాయో, కూరగాయలు కాని, పళ్లు కాని, వాటి విషయంలో రైతాంగం చాలా నష్టపోతున్నారు. కోట్ల కొద్ది నష్టపోతున్నారు. ఇటీవలి కాలంలో చూసినట్లయితే మదనపల్లిలో కాని, చిత్తూరులో కాని, రైతులు కష్టపడి పండించిన టొమాటో విషయంలో వారు హార్వెస్టింగ్‌కు పెట్టిన డబ్బులు కూడా గిట్టుబాటు కాని పరిస్థితులు చూసాము. అదే కాకుండా నల్గొండలో నిమ్మకాయలు, బత్తాయిలు పండించడానికి అయిన ఖర్చు కూడా వారికి రాలేదు.

అందువల్ల వాటిని స్టోర్ చేయడానికి కంట్రోల్డ్ అట్మోస్ఫియర్ అనే లేటెస్ట్ టెక్నాలజీ వచ్చింది. దానిని తీసుకుని కాంకర్ ఇండియా లిమిటెడ్ వారు రు.100 కోట్లతో ఈ ప్రాజక్ట్ చేయడానికి ముందుకు వచ్చారు. ఇది కేవలం కోల్డ్ స్టోరేజ్ కట్టడమే కాకుండా, కోల్డ్ చెయిన్‌ను కూడా ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. అంటే, రైతు తోట దగ్గరకే రెఫ్రిజరేటర్ వుండే వ్యాన్ వెళుతుంది. అక్కడే గ్రేడింగ్ చేసి, నాణ్యమైన పళ్లను తీసుకుని స్టోర్ చేసుకోవడమే కాకుండా, వాటిని వినియోగదారులకు కూడా అదే రిఫ్రిజరేటెడ్ వ్యాన్‌లో తీసుకెళ్లే అవకాశాలు కల్పిస్తారు.

వీటి వల్ల రెండు ఉపయోగాలున్నాయి. ఒకటి, లక్షలాది రూపాయల నష్టానికి కూరగాయలు, పళ్లు వంటి పెరిషబుల్స్‌ను అమ్ముకోనక్కరలేదు, రెండోది, సీజన్‌లో బాగా దొరికి, అన్ సీజన్‌లో దొరకనపుడు వాటిని స్టోర్ చేసుకుని ఫ్లక్చువేషన్స్ లేకుండా చూడడం. ఉదాహరణకు టొమాటో ఒకసారి రేటు 30 పైసలు వుంటుంది, ఒక్కొక్కసారి రు.20 ఉంటుంది. అదే కాకుండా, ఎన్.ఇ.డి.పి. వాళ్లతో గౌరవ ముఖ్యమంత్రిగారు రు.100 కోట్లకు ఒక ఎం.ఒ.యు. ఎంటర్ కావడం జరిగింది. వారికి కూడా ఈ వేల్యూ యాడిషన్ ప్రాసెసింగ్ చేయడానికి, సబ్సిడీ ఇవ్వడానికి కూడా అంగీకరించడం జరిగింది. రైతాంగానికి ఈ కోల్డ్ స్టోరేజ్ చెయిన్ అనేది ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ : నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ సబ్సిడీ ఎంత ఇస్తారు ?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ 25 శాతం సబ్సిడీ ఇస్తోంది. అది ఎవరు ఏర్పాటు చేసినా, ఒక సంస్థ ఏర్పాటు చేసినా, ప్రైవేటు వ్యక్తి ఏర్పాటు చేసినా కూడా రు.50 లక్షలు మాగ్జిమమ్ ఇస్తోంది. ఇటీవలే నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ వారితో మాట్లాడడం జరిగింది. ప్రైవేటుగా ఈ కంట్రోల్డ్ అట్మోస్ఫియర్‌తో కోల్డ్ స్టోరేజెస్ కట్టాలంటే, 1 టు 7 టైమ్స్ కాస్ట్ ఎక్కువ అవుతుంది కాబట్టి సబ్సిడీని పెంచవలసిన అవసరం వుందని కోరడం జరిగింది. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్టివ్ కన్సిడరేషన్‌లో వుంది.

## శ్రీశైలం ప్రాజెక్టు, సింగరేణి బొగ్గుగనులలో రిస్క్ అలవెన్సు

ప్రశ్న నెం.88(1839)

సర్వశ్రీ చాడా వెంకట రెడ్డి, జి.దేముడు, పి.వెంకట రెడ్డి(మనుగోడు), షేక్ నాజిర్ వలీ(విజయవాడ-పడమర), ఆర్.రవీంద్ర కుమార్, పి.వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(ఎ) శ్రీశైలం ప్రాజక్ట్, సింగరేణి కాలనీలలో పనిచేస్తున్న సిబ్బందికి రిస్క్ అలవెన్స్‌ను నిలిపివేసిన విషయం వాస్తవమేనా ?

(బి) అయితే అందుకు గల కారణాలేమిటి ?

(సి) దానిని పునరుద్ధరించడానికి ప్రతిపాదన ఏదైనా వుందా ?

**ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి ( గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున)( శ్రీ కె.రోశయ్య )**

(ఎ) శ్రీశైలం ప్రాజక్ట్‌లో పనిచేస్తున్న సిబ్బందికి రిస్క్ అలవెన్స్ చెల్లింపును నిలిపివేసిన విషయం వాస్తవమే. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ విషయంలో ఆ విధంగా రిస్క్ అలవెన్స్ చెల్లింపు విధానం ఏదీ లేదు.

(బి) శ్రీశైలం ఎడమగట్టు పవర్ హౌజ్‌లో భూగర్భ సొరంగం నిర్మాణపు పనులలో సిబ్బంది ఎదుర్కొంటున్న రిస్క్‌ను దృష్టిలో వుంచుకొని, దక్షిణ భారత దేశంలో ఇటువంటి వాటిలో ఇది మొదటిది అయినందున ఈ ఉద్యోగులకు ఎపిఎస్ఇబి/ఎపి జెన్‌కో రిస్క్ అలవెన్స్‌ను మంజూరు చేసింది. మంజూరైన రిస్క్ అలవెన్స్‌ను నిర్మాణపు కాలంలో మాత్రమే చెల్లించడమవుతుంది. మొత్తం నిర్మాణం పని పూర్తి అయినందున మొత్తం 6 యూనిట్లను ప్రారంభించడం జరిగినందున రిస్క్ అలవెన్స్ చెల్లింపును 31-3-2003 వ తేదీ నుండి నిలిపివేయడమైంది.

(సి) దానిని పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, శ్రీశైలం ప్రాజక్ట్‌లో రిస్క్ అలవెన్స్ చెల్లింపు అవకాశం వుండేది. దానిని 31-3-2003 నుండి నిలుపుదల చేసామని అన్నారు. 2003 కంటే ముందర ఆ ఉద్యోగులకు పాత బకాయిలు ఏమైనా చెల్లించవలసినవి వున్నాయా ? చెల్లింపులను ఎప్పటివరకూ చేసి వున్నారు ? ఒకవేళ చెల్లించవలసి వుంటే ఎప్పటిలోగా చెల్లిస్తారు ? అట్లాగే సింగరేణి కాలరీస్‌లో రిస్క్ అలవెన్స్ చెల్లించే అవకాశమే లేదని అన్నారు. ప్రమాదాలు జరిగినపుడు ఒక బావిలో ఒకేసారి 17 మందికి తక్కువ కాకుండా చనిపోతున్నారు. అటువంటపుడు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తోంది కాని రిస్క్ అలవెన్స్ చెల్లించడం లేదు. ఎలక్ట్రిషియన్లు, ఇతర వర్కర్లకు ప్రభుత్వం రిస్క్ అలవెన్స్‌ను చెల్లిస్తుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, రిస్క్ అలవెన్స్ చెల్లింపు 24-8-97న ప్రారంభించింది, అప్పుడు పని జరుగుతున్నందువల్ల. అంతకు ముందు లేదు. ఆ పని జరుగుతున్నపుడు ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకుని చెల్లించడం ప్రారంభించి, పని 31-3-2003 నాటితో పూర్తవడం వల్ల రిస్క్ అలవెన్స్ చెల్లింపు నిలుపుదల చేసారు.

నేను ఇంతకు ముందే మనవి చేసాను, దక్షిణ భారత దేశంలో శ్రీశైలం ప్రాజక్ట్‌లో నిర్మాణం చేసిన టన్నెల్ యొక్క వైశాల్యం 25 డయా మీటర్లు వుంటుంది. అందువల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి, ఆ తరహాలో పనిచేసి ఎరుగము కనుక దానికి మాత్రమే రిస్క్ అలవెన్స్ ఇచ్చారు. కాని సింగరేణి కాలనీస్‌లో టన్నెల్స్ 4 డయామీటర్ల వ్యాసార్థం వుంటుంది. అంతే కాకుండా ఇది అధునాతనమైన టెక్నాలజీతో రన్ అవుతోంది. అదే విధమైన టన్నెల్స్‌లో పనిచేసే విధానం మన దగ్గరే కాకుండా దేశంలో ఇంకా అనేక చోట్ల వున్నాయి కాబట్టి అక్కడ ఏ రకమైన విధానం వుందో అదే రకమైన విధానాలని మనం కూడా అమలు చేస్తున్నాము. వారికి చెల్లించవలసిన బకాయిలు మొత్తం రు.28.38 లక్షలు చెల్లించేసాము, ప్రస్తుతం ఇంక బాకాయిలు ఏమీ లేవు. ఎక్కడైనా పొరపాటున చెల్లించవలసినవి వుంటే మా దృష్టికి తీసుకురండి, మేము వెంటనే చెల్లించేస్తాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా మంత్రిగారిని అడిగేది, పాత బకాయిలు ఏమున్నాయి, అవి మీ దృష్టికి వచ్చాయా, వస్తే ఎంత వుందని అనుకుంటున్నారు ? ఆ వివరాలు సభకు తెలియజేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నాకున్న సమాచారం ప్రకారం ఏ రకమైన ఎరియర్స్ లేవు. కంప్లీట్‌గా ఆ టైమ్‌కు చెల్లించవలసింది ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, ఏ రోజునైతే ఆపివేసారో, ఆ రోజువరకూ మొత్తం చెల్లించడమైంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : వాస్తవంగా ప్రభుత్వం ఈ ప్రశ్న వేసిన తరువాత పాత బకాయిలను చెల్లించింది. అధికారులు మంత్రిగారికి సరియైన సమాచారాన్ని ఇవ్వడం లేదని నా భావన. ఈ ప్రశ్న వేసిన తరువాత రిస్క్ అలవెన్స్ బ్యాలెన్స్ వుంటే దానిని చెల్లించారు. దానికి వాస్తవంగా వున్న సరియైన సమాచారాన్ని మంత్రిగారు ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను అప్పటి మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఒకవేళ ఎరియర్స్ వుండి వుంటే, 31-3-2003 నాటికి వున్న ఎరియర్స్‌ను పే చేయించడానికి మీ ప్రశ్న తోడ్పడినందుకు అభినందిస్తున్నాను.

## ఖమ్మం జిల్లాలో ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనం

ప్రశ్న నెం.89(1008)

సర్వశ్రీ జలగం వెంకట్రావు(సత్తుపల్లి), పి.వెంకటేశ్వర్లు, కె.వెంకటరెడ్డి (నల్గొండ)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా:

(ఎ) ఖమ్మం జిల్లాలో ఎత్తిపోతల సాగునీటి పథకాలకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్లను, కండక్టర్లను, పోల్స్‌ను దొంగిలించిన విషయం వాస్తవమేనా ?

(బి) అయితే, ఈ విషయంలో నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ తీసుకున్న చర్య ఏమిటి ?

(సి) ఈ ఎత్తిపోతల సాగునీటి పథకాలన్నింటికీ మరల విద్యుత్ సదుపాయం కలిగించే ప్రతిపాదన ఏమైనా వుందా ?

**ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి ( ముఖ్యమంత్రి గారి తరఫున )( శ్రీ కె.రోశయ్య )**

(ఎ) అవునండీ ఖమ్మం జిల్లాలో బూర్గుం పహాడ్ మండలంలోని రాయగూడెం, కొత్తగూడెం దక్షిణ మండలంలోని చిట్టి రామవరం, కుక్కునూరు మండలంలోని కోయడ, నేలకొండపల్లి మండలంలోని చెరువు మాధవరంలలో నాలుగు ఎత్తిపోతల సాగునీటి పథకాలకు చెందిన 9.35 కె.ఎం. కండక్టర్లను దొంగిలించడం జరిగింది.

(బి) నేలకొండపల్లి మండలంలోని చెరువు మాధవరంలో ఎత్తిపోతల సాగునీటి పథకానికి సంబంధించి దొంగిలించబడిన కండక్టర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవడం కోసం ఎన్.పి.డి.సి.ఎల్. పోలీసు కేసును దాఖలు చేసింది. కొత్త కండక్టరును సమకూర్చడం ద్వారా ఈ ఎత్తిపోతల సాగునీటి పథకానికి మరల విద్యుత్ సదుపాయాన్ని కల్పించడమైంది. ప్రస్తుతం ఎత్తిపోతల సాగునీటి పథకం మామూలుగా పనిచేస్తున్నది. మిగతా మూడు ఎత్తిపోతల సాగునీటి పథకాలకు ఏజెన్సీలోని లోతట్టు గ్రామాలలో వున్నాయి. పోలీసు స్టేషనులో కేసులను దాఖలు చేయడానికి గాను దొంగతనం ఖచ్చితంగా ఏ తేదీన జరిగిందీ తెలియడం లేదు.

(సి) అవసరమైన మౌలిక సదుపాయాలతో ఎత్తిపోతల సాగునీటి పథకాల యాజమాన్యం సిద్ధంగా వున్నట్లయితే ఎత్తిపోతల సాగునీటి పథకాలకు మరల విద్యుత్ సదుపాయాన్ని కల్పించడమవుతుంది.

ఉ.11.20

శ్రీ కె. రోశయ్య: ఇంతవరకూ డిపార్ట్‌మెంట్ వారు ఇచ్చిన సమాచారాన్ని చదివాను. ఇంకా దానికి నేను చెబుతాను. ఈ సమాధానం సభకు తృప్తిగా ఉండదు. నాకు ఈసమాధానం సరిగ్గా లేదు. ఇక్కడ మాత్రమే కాకుండా, ఆ ప్రాంతంలో ఒక పెద్ద గ్యాంగ్ ఉన్నట్లుగా కనబడుతోంది. అనేక గ్రామాలలో ఈ కండక్టర్స్‌ని కాజేయడం జరిగింది. ఒక చోట కేసు పెట్టారు. మిగిలిన మూడు చోట్ల ఎందుకు పెట్టలేదంటే, ఇది ఖచ్చితంగా ఏ తారీఖు, ఎన్ని గంటలో, ఎన్ని నిమిషాలకు అన్నది చెబితే తప్ప కేసు రిజిష్టర్ చేసుకోమనిఅన్నారు. అందుకే కేసు లేదు. ఈ మాట నమ్మశక్యంగా లేదు. మొత్తం మీద ఇది మాత్రమే కాకుండా అనేక

గ్రామాలలో ఖమ్మం జిల్లాలో ఎత్తిపోతల పథకాలు రకరకాలుగా ఉన్నాయి. మరొక క్యాటగిరి List of LI schemes in Khammam district where distribution of transformers or lines are not available -17 ఉన్నాయి. అంతే కాకుండా, List of LI schemes not running as infrastructure is not made available by the Management of the LI schemes - ఇవొక 9 ఉన్నాయి. అంతేకాకుండా, మరొక list of LI schemes not running whose billing is stopped for non-payment of CC charges - ఇవి 48 ఉన్నాయి. వీటికి సంబంధించినంతవరకూ ఆ భాగాలు ఇదివరలో ఉన్నప్పుడు వాటిని ఆపివేశారు. ప్రభుత్వం తీసుకొన్న కొత్త నిర్ణయం వల్ల వాటి ఛార్జీలు వారే చెల్లిస్తారు. చెల్లించుకున్న తరువాత మొదలు పెట్టవచ్చు. మిగిలిన క్యాటగిరీస్ వ్యవహారం అంతా క్షుణ్ణంగా పరిశీలన చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తుంది. J.M.D. (Vigilance & Security) A.P. Transco - ఒక ఉన్నత పోలీస్ అధికారి ఉన్నారు. వారు క్షుణ్ణంగా ఆ ప్రాంతాలలో వాస్తవంగా ఏముందో చూడడం, ఈ తప్పులు జరగడానికి, దొంగ తనాలు జరగడానికి ఎవరు దోహద పడ్డారో పరిశీలించడం జరుగుతుంది. ఎవరి హస్తం ఉందో తెలియదుకానీ వెళ్లి విచారణ చేసి అవసరమైతే కేసులు బుక్ చేయాలని కూడా ప్రభుత్వం భావిస్తుంది. వీటిలో నొటోరియస్ పీపుల్ ఉంటే టాడా యాక్ట్ ని ప్రయోగించి వారిపై చర్య తీసుకొని చేస్తే తప్ప వ్యవహారం సాధ్యం కాదు. ఇంత పెద్ద డిపార్ట్‌మెంట్ ఉండి, పోలీస్ ఉండి ఎవరూ లేనట్లుగా వ్యవహారం జరగడం చాలా దారుణమైన మాట. ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకునేటట్లు, జె.యం.డిని తన క్రింది అధికారులతో కాకుండా తన ఆధిపత్యంలో అవసరమైతే ఇతర ఉన్నతాధికారుల సహాయం తీసుకొని వీలైనంత త్వరలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసుకొని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరాము. అవసరమని భావిస్తే, టాడా యాక్ట్‌ని ప్రయోగించి ఒకరిద్దరి మీద చర్య తీసుకోవడానికి కూడా వెనుకాడము.

శ్రీ జలగం వెంకటరావు: అధ క్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మంత్రిగారు చెప్పిన మూడు స్కీమ్స్ కాకుండా దాదాపు 23 స్కీమ్స్ ఉన్నాయి. మూడు వేల ఎకరాలలో చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి. ఈ మూడు వేల ఎకరాలలో సగం స్కీమ్స్ ఎస్.సి., ఎస్.టి., వర్గాలకు చెందిన వారికి ఇరిగేషన్ ఫెసిలిటీస్ అందిస్తున్న ఐ.డి.సి., బోర్స్ మొ.నవి ఉన్నాయి. ఇవీకాక మిగతా బోర్స్ , కండక్టర్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ ఎన్నో చోట్ల ఎత్తుకు పోయారు. లోకల్‌గా ఉన్న ట్రాన్స్‌కో అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో దొంగతనాలు అయ్యాయి. ఎలా కేసు పెడతారనేవారు. గతంలో కూడా ఇదే సభలో ప్రస్తావించినప్పుడు కొన్ని కేసులు ఉన్నాయన్నారు. ఇప్పుడు చూసినట్లయితే దాదాపు 35 చోట్ల జరిగింది. అధికారులు చెప్పే మాటలు ఏమిటంటే, గతంలో చూస్తే, ఇంకా ఎక్కువ జరిగేవి, గతంలో జి.ఏ.పై. అప్పుడు, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎస్.సి., ఎస్.టికి ఉపయెగపడే ఫెసిలిటీస్ చాలా దుర్వినియోగం చేశారు. ఎన్ని రోజుల్లో ఈ ఫెసిలిటీస్‌ని రివైవ్ చేస్తారు. ఎన్నో కుటుంబాలు బాగుపడాల్సిన అవసరం ఉంది. దీనికిగాను ఈప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది.

శ్రీ కె. రోశయ్య: జరిగిన అక్రమాలను విచారణ చేయడం ఒక భాగం, దానికి సమాధానం చెప్పాము. రెండవది, పంపుసెట్ల నిర్మాణం, అక్కడున్న ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు సౌకర్యాలు కలగడం లేదన్నారు. ఎక్కడెక్కడ అవసరం ఉన్నాయో, పెండింగ్ వర్క్స్ ద్వారా చేయించాలని ప్రత్యేకంగా వారికి చెబుతాను. అధికారిని పంపించి విచారణ చేయించి వీలయినంత త్వరలో పనులు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది.

ఉ.11.30

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

### కుప్పం నియోజక వర్గంలో ఇజ్రాయిల్ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్టులు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం: 90-ఎ (1871-జి)

సర్వశ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు), కె. ప్రభాకర్ రెడ్డి(తంబళ్లపల్లె), డి. శ్రీధర్‌బాబు, ఆర్. చెంగారెడ్డి(నగరి), ఎన్. మనోహర్(తెనాలి) – గౌ.న వ్యవసాయ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) చిత్తూరు జిల్లా, కుప్పం నియాజకవర్గంలో ' ఇజ్రాయిల్ టెక్నాలజి ' డెమో ప్రాజెక్టు, 2 కె.ఆర్., 3 కె.ఆర్., ప్రాజెక్టుల క్రిందకు వచ్చే భూమి వస్తీర్ణం ఎంత?
బి) ప్రాజెక్టులోని ప్రతి దశకు కన్సల్టెన్సీ రూపంగా చెల్లించిన మొత్తం ఎంత?
సి) ఈ టెక్నాలజీని ఇతర జిల్లాలలో కూడా ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా?
డి) అయితే, వర్తింపచేసిన భూమి విస్తీర్ణం కన్సల్టెన్సీరూపంగా చెల్లించిన మొత్తం ఎంత?

**వ్యవసాయ శాఖామాత్యులు (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి)ః**

ఎ) చిత్తూరు జిల్లా, కుప్పం నియోజక వర్గంలో ఇజ్రాయిల్ టెక్నాలజీలో డెమో ప్రాజెక్టుక్రింద 200 ఎకరాలను, 2 కె.ఆర్. ప్రాజెక్టు క్రింద 1686 ఎకరాలను, 3 కె.ఆర్ ప్రాజెక్ట్ క్రింద 7553 ఎకరాలను వర్తింప చేయడమైంది.
బి) డెమో దశ కోసం రు.2.82 కోట్లను, 2 కె.ఆర్ దశ కోసం రూ.10.98 కోట్లను, 3 కె.ఆర్. దశ కోసం రూ.4.48 కోట్లను కన్సల్టెన్సీ రుసుంగా చెల్లించడమైనది.
సి) అవునండి. 3వ దశ ఐఎడిపి క్రింద ఈ టెక్నాలజీని రంగారెడ్డి, మహబూబ్‌నగర్, విజయనగరం జిల్లాలలో ప్రవేశపెట్టడమయింది.
డి) రంగారెడ్డి జిల్లాలో 22 ఎకరాలను, మహబూబ్‌నగర్ జిల్లాలో 67 ఎకరాలను, విజయనగరం జిల్లాలో 183 ఎకరాలను వర్తింప చేయడమైనది. ఈ మూడు జిల్లాలలో నేటివరకు రూ.2.51 కోట్లను కన్సల్టెన్సీ రుసుంగా చెల్లించడమైనది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః నేను తమ ద్వారా మంత్రిగారికి తెలియచేసేదేమంటే, క్యాబినెట్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ఎప్పుడు అప్రూవ్ చేశారు. ఇజ్రాయిల్ ప్రాజెక్ట్‌ని ఎప్పుడు అప్రూవ్ చేశారు. ఈ డెమో ప్రాజెక్ట్ రు.9 కోట్ల 64 లక్షలు అగ్రి కల్చర్ రీసర్చ్ ప్రాజెక్ట్‌కి ఇచ్చినప్పటికీ ఈ కంపెనీ సబ్‌స్క్రైబ్డ్ క్యాపిటల్ ఎంత? ఈ డెమో ప్రాజెక్ట్ ఇచ్చిన రోజుకే 13.5.97, యంఓయు, సంతకం చేసిన రోజుకు 10 ఎకరాలలో మీకు ఇస్తామని ప్రభుత్వం ఏమైనా హామీ ఇచ్చిందా. కన్సల్టెన్సీ ఫీజు రూపంలో ఇప్పటివరకూ వీరు ఎంత చెల్లిస్తామని చెప్పారు. ఎంత చెల్లించారు? ఇవన్నీ డెమో ప్రాజెక్ట్‌కి. ఈ 2కె.ఆర్ ప్రాజెక్ట్‌కి, 3 కె.ఆర్. ప్రాజెక్ట్‌కి ఏదయితే మిషనరీ కొన్నారో, అది ఎంత ధరకు మిషనరీ కొంటామని చెప్పడం జరిగింది. ఆ మిషనరీ పరిస్థితి ఏమిటి? ఈ డాలర్ ఫ్లక్చుయేషన్ ఇంట్రస్ట్ ఎక్సెస్ పేమెంట్ ఉన్నాయి. కంపెనీకి ఎంత పే చేశారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః కుప్పంలో ఈ ప్రాజెక్ట్ టేకప్ చేయాలని 1995లో క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. మళ్లీ ఈ కంపెనీ ప్రారంభించడానికి పేయిడప్ ఈక్విటి క్యాపిటల్ రు.200లతో బి.హెచ్.సి అగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభమయింది. 10,000 ఎకరాలు వీరికి ఇస్తామన్న అష్యూరెన్స్ ప్రభుత్వం నుండి లేదు. ఇంతవరకు వారికి పే చేసిన కన్సల్టెన్సీ మొత్తం రు.20 కోట్ల 79 లక్షలు. తరువాత ఇంతవరకూ ఈ కంపెనీ వారికి పేమెంట్స్ చేయడంవల్ల డిలే అవ్వడం వల్ల ఇంట్రస్ట్ పే చేసిన సొమ్ము రు.5 కోట్ల 57 లక్షలు. ఈ డాలర్లలో పే చేయడం కోసం ఎక్స్‌ఛేంజ్ డిఫరెన్స్ మనీ రు.80 లక్షలు ఆ కంపెనీకి చెల్లించడం జరిగింది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః ఇది విడ్డూరంగా ఉంది. కంపెనీ ఫార్మ్ చేయకముందు అంటే, 15.7.96లో కంపెనీ ఫార్మ్ చేస్తే, క్యాబినెట్‌లో ఒక సంవత్సరం ముందే 1995లో ఈ కంపెనీకి ఈ ప్రాజెక్ట్ ఇస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంటే, కంపెనీ ఫార్మ్ చేయకముందే, క్యాబినెట్‌లో అప్పుడున్న పాలకులు, తమ మిత్రులకు మీకు కన్సల్టెన్సీ ఇస్తాము, మీరు ఈ ప్రాజెక్టు తీసుకురండని ఒక నిర్ణయం, ముందే చేసినట్లు కనబడుతుంది. రీసర్చ్ ప్రాజెక్ట్ కేవలం రు.200 సబ్‌స్క్రైబ్ క్యాపిటల్ ఉంటే రు.10 కోట్లు రీసర్చ్ ప్రాజెక్ట్ వారికి అగ్రికల్చర్ లేని, ఎక్కడా సంబంధం లేని ఇద్దరు హైదరాబాదు వ్యక్తులను డైరెక్టర్లుగా ఏ విధంగా

ఇచ్చారని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా, కన్సల్టెన్సీ ఫీజు ఇప్పటికి పే చేసింది రు.20.79 కోట్లు అంటే, ఒక ఎకరానికి దగ్గర దగ్గర రు.22,000 కన్సల్టెన్సీ క్రింద ఇవ్వడం జరిగింది. మేము కుప్పం రైతులకు వ్యతిరేకం కాదు. ఇజ్రాయిల్ టెక్నాలజికి వ్యతిరేకం కాదు. కేవలం కన్సల్టెన్సీ ఫీజు రూపంలో దాచిపెట్టడానికి, టోటల్‌గా వారు చెప్పే కన్సల్టెన్సీ ఇస్తామన్నది రు.48.98 లక్షలు 2 కె.ఆర్‌కి. రెండవ ప్రశ్నకు , 31.3.1997న ఫస్ట్ డైరెక్టర్స్ రిపోర్ట్. 13.5.97లోయుం.ఓ.యు ఎంటర్ అయింది ప్రభుత్వంతో. 220 ఎకరాలకు ఆ రోజుకు ఆ డైరెక్టర్స్ రిపోర్ట్‌లో ఏమి చెప్పారంటే, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 10,000 ఎకరాలలో ఇవ్వడానికి ఒప్పుకుంది ఇది మనకు అగ్రిమెంట్ అయిందిఅని ఉంది. మూడున్నర, నాలుగున్నర సంవత్సరాల తరువాత 2001-02లో అగ్రిమెంట్ అయింది. ఏ విధంగా ప్రభుత్వం వీరికి నాలుగు సంవత్సరాల ముందు 10,000 ఎకరాలను ఇస్తామని చెప్పారు. ఇది ట్రైపార్టీ అగ్రిమెంట్ కాపి. 2 కె.ఆర్. ప్రాజెక్ట్ తీసుకున్నప్పుడు, 10,000 ఎకరాలలో 3 కె.ఆర్ ప్రాజెక్ట్‌లో ఉంటుందో, దానిని ఈ కంపెనీ ఖచ్చితంగా కన్సల్టెన్సీ ఫీజు ఇస్తుంది. దీనికి కన్సల్టెన్సీ ఛార్జ్ చేయదని ఆ రోజు అసెంబ్లీలో రూల్ 74 క్రింద ఇవ్వడం జరిగింది.

There is no cost of technical consultancy for implementation of SDSI Project which was taken up in 10, 000 acres of land with an estimated project cost of Rs. 46.50 lakhs 3 కె.ఆర్ ప్రాజెక్ట్‌కి కన్‌సల్టెన్సీ ఛార్జ్ లేదు. అందుకు మేము 2 కె.ఆర్. ప్రాజెక్ట్‌కి ఏదయితే 1600 ఎకరాలు ఉందో దానికి పే చేస్తున్నామని చెప్పి మళ్లీ 3 కె.ఆర్ ప్రాజెక్ట్ కి రు.13 కోట్లు కన్‌సల్టెన్సీ రూపంలో చెల్లించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందంటే, ఇది కేవలం దగా, మోసం, ప్రభుత్వ డబ్బు లూటీ చేయడమే అవుతుంది. ఖచ్చితంగా , ఈ ఈక్విప్‌మెంట్ దాదాపు డెమో ప్రాజెక్ట్‌లో రు.1కోటి 80 లక్షలది పెట్టారు. 2 కె.ఆర్ ప్రాజెక్ట్‌లో 1 కోటి 60 లక్షలు పెట్టారు. ఇంత ఖర్చు పెట్టారు. ఇది కేవలం అప్పుడున్న ముఖ్యమంత్రి దగ్గరి వ్యక్తులు లూటీ చేయడానికి ఈ ప్రాజెక్ట్ పెట్టడం జరిగింది. ఇది కన్సల్టెన్సీ రూపంలో చేయడం జరిగింది. ఖచ్చితంగా హౌజ్ కమిటీనో, జ్యుడీషియల్ కమిటీనో వేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

NADENDLA MANOHAR: Mr. Speaker, Sir, a large scale advanced farm project, better known as Kuppam, Chittur District, was supposed to be a demo project. It was replicated in all the areas of our State for the last one decade. There is no reason as to why it was kept secret. Out of 200 acres, it was eventually ended in just 177 acres with an average cost of Rs. 5.68 lakhs incurred. The related information was never shared by anybody including the Government Departments like Acharya N.R.Ranga University officials which was involved in this project. The former Chief Minister, Sri N. Chandrababu Naidu garu, in his speech stated that this was a Golden Revolution. He further said that there were more crops for every drop. After all, the so-called research project that was going on was never translated into action. Officially speaking, they have promised to pay Rs. 40,000/- to Rs. 50,000/- per acre, but ultimately, they have paid only about Rs. 17,000/- per acre. As a result of this, the farmers became bonded labour by just receiving Rs. 40/- towards daily wages. It is really a sorry state of affairs. Therefore, Mr. Speaker, Sir, I request, through you, this Government to kindly initiate immediate necessary action to conduct a detailed enquiry into the matter, so that the real facts and figures will be un-earthed.

డా.జి. చిన్నారెడ్డి(వనపర్తి): ఈ కుప్పం ఇజ్రాయిల్ టెక్నాలజీ ప్రాజెక్ట్ గత ముఖ్యమంత్రి పెట్ ప్రాజెక్ట్. మేము ఇజ్రాయిల్ టెక్నాలజీకి వ్యతిరేకం కాదు. తప్పకుండా నీరు తక్కువ ఉన్న ప్రాంతాలలో లభ్యమైన తక్కువ నీరును మనం ఎక్కువ సామర్థ్యంతో వాడుకొని ఎక్కువ దిగుబడి సాధించడానికి ఈ టెక్నాలజీ తప్పకుండా ఉపయోగపడుతుంది. కానీ టెక్నాలజీ పేరుతో కొంత మందికి లాభం చేస్తామని ఈ ప్రభుత్వ ధనాన్ని దోచి పెట్టమని చెప్పడం సరయినది కాదు. కంపెనీ ఇజ్రాయిల్ రిజిస్ట్రేషన్, కానీ స్థానికంగా లబ్ధి పడ్డవారు మన ప్రాంతం వారే. తమ ద్వారా కోరేదేమంటే, ఏదయితే, ఈ కుప్పం ఇజ్రాయిల్ టెక్నాలజీ పేరుతో కన్సల్టెన్సీ పేరుతో కోట్లాది రూపాయలలు చెల్లించడం జరిగింది. ఈ చెల్లించిన డబ్బు ఏ పద్ధతి ప్రకారంగా చెల్లించడం జరిగింది.

ఉ.11.40

ముందుగా 200 ఎకరాలు డెమో ప్రాజెక్టుగా తీసుకుని రూ. 282 కోట్లు చెల్లించారు. 2 కెఆర్ ప్రాజెక్టు కింద. 1686 ఎకరాలకు రూ. 10.98 కోట్లు చెల్లించడం జరిగింది. 3 కెఆర్ ప్రాజెక్టు కింద 7,553 ఎకరాలకు రూ. 4.48 కోట్లు చెల్లించడం జరిగింది. మిగతా మూడు జిల్లాలలో దాదాపు 272 ఎకరాలలో ఈ ఇజ్రేయిల్ టెక్నాలజీని ఇంప్లిమెంట్ చేసి కన్సల్టెన్సీ కింద రూ.2.51 కోట్లు చెల్లించడం జరిగింది. తమరి ద్వారా కేవలం 1686 ఎకరాలకు రూ. 10.98 కోట్లు చెల్లించారు. 2- కె.ఆర్, 3 కెఆర్ 7553 ఎకరాలకు కేవలం రూ. 4.48 కోట్లు చెల్లించారు. ఈ విధంగా 2 కెఆర్ కు, 3 కె.ఆర్ కు ఎందుకు వ్యత్యాసం ఎక్కడ నుంచి వచ్చింది, ఏ పద్ధతి ప్రకారం, కన్సల్టెన్సీల ఫీజు చెల్లించారు. చాలా పెద్ద ఎత్తున ఇందులో అవినీతి, అవకతవకలు జరిగాయి. కాబట్టి, తప్పకుండా ఒక సభా సంఘాన్ని పెట్టి, వాటిని బయటకు తీసుకురావలసిందిగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభాకర రావు డిఎస్‌పి అగ్రో ఇండస్ట్రీస్‌కు 450 ఎకరాలు ఇచ్చిన బెల్లీ రావుకు ఏమి సంబంధం? ఐ.ఎమ్.జి ఏదయితే సిటీలో 450 ఎకరాలు వారికి ఇచ్చారో , వీరిద్దరికీ ఏమైనా సంబంధం ఉందా?

( అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : గౌరవసభ్యులు చాలా సంశయాలు వ్యక్తం చేశారు. ఈ కంపెనీ బి.హెచ్.సి అగ్రో ఇండియా ప్రైయివేట్ లిమిటెడ్ ఇది ఇక్కడే హైదరాబాదులోనే రిజిష్టర్ అయింది. తేదీ. 15, జూలై, 1996 లో రిజిష్టర్ అయింది. దీని డైరెక్టర్సు ఒకతను ప్రభాకర రావు, మరొకతను రమేష్. వీళ్లిద్దరూ కూడా హైదరాబాదు వాళ్లే. మరి 10 వేల ఎకరాలకు వాళ్లకు మీరు ఎష్యూరెన్సు ప్రభుత్వం తరపున ఇచ్చారా అంటే ప్రభుత్వం తరపున వారికి 10 వేల ఎకరాలకు వారికి ఎష్యూరెన్సు లేదు. మరి గౌరవ సభ్యులకు సంశయం ఎందుకు వచ్చిందో నాకు అర్థం కాలేదు. అలాగే కన్సల్టెన్సీ 3 కెఆర్ ప్రాజెక్టుకు కలెక్టు చేయము అనేది గతంలో మంత్రి గారు రూల్ 74 కింద ఇచ్చిన సమాధానంలో చెప్పారు. మరి అదే 3 కెఆర్ కింద మీరు పే చేశారు కదా అనే విషయాన్ని అడుగుతున్నారు. మరి ఆ స్టేట్‌మెంటు చెబుతున్నారు. సభ్యులు ఆ వివరాలు ఇస్తే నేను ఎగ్జామిన్ చేయిస్తానని చెబుతున్నాను. తర్వాత ఈ రూ.40 వేలు, 50 వేలు ఒక్కొక్క ఎకరానికి రైతులకు ఇస్తామని అన్నారు. యాక్చ్యువల్‌గా రైతులకు ఎకరాకు రూ.11 వేలు కంపెనీ పే చేయడం జరిగింది.

ఇక్కడ గౌరవ సభ్యులు వ్యక్తం చేసినటువంటి రెండు విషయాలు ప్రధానంగా ఉన్నాయి. అక్కడ రైతులకు ఇది ఏ విధంగా ఉపయోగ పడుతుంది? ఇజ్రాయిల్ టెక్నాలజీ వల్ల రైతులు లబ్ధి పొందుతున్నారా లేదా అన్నది. మరి ఇటీవల గౌ. ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. అది రైతులకు ఏ విధమైన ఇబ్బంది లేని పరిస్థితిలో ఆ 3 కెఆర్ ప్రాజెక్టు ఆ కుప్పం ఏరియా ఇజ్రాయిల్ ప్రాజెక్టును కంటిన్యూ చేయాలని, ఇప్పుడు సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. అది రైతులకు ఇంకా బాగా లబ్ధి పొందే విధంగా దానికి ఏదైనా మార్పులు చేర్పులు చేయవలసిన అవసరం ఉంటే, ప్రత్యక్షంగా అవసరమైతే నేనే అధికారులను తీసుకువెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి, రైతులకు అనువైన విధంగా ఉంటే, ఈ ప్రాజెక్టును కొనసాగించే విధంగా చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటుందని గౌరవ సభ్యులకు నేను హామీ ఇస్తున్నాను. రెండవది, ఈ ప్రాజెక్టు పేరిట పెద్ద ఎత్తున కన్సల్టెన్సీ ఫీజు ఒక్కొక్క ఎకరానికి రూ.22 వేలు ఇచ్చారు. ఇదెంత వరకూ న్యాయం? దీనికి ఎవరినైనా టెండర్సు పిలిచారా? ఇది ఇజ్రాయిల్ కంపెనీయేనా? వాళ్లకు అనుభవం ఉందా? అని అనేకమైన ప్రశ్నల పరంపర వాళ్లు అడుగుతున్నారు. That point will be looked into. గౌరవ సభ్యులకు తెలిపేది, దానిని గురించి కూడా ఒక సీనియర్ అధికారితో ఏ విధంగా జరిగింది అనేది నేను ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది.

SRI D. SRIDHAR BABU: Mr. Speaker, Sir, the Hon'ble Minister for Agriculture has just now stated that they have been paying only Rs. 11,000/- whereas towards consultancy on an average per acre towards drip irrigation was paid up to rs. 21,600/-. Therefore, I request the Government as to what is the actual cost which was incurred per acre for cultivation under the drip irrigation.

Secondly, Mr. Speaker, sir. ఈ ఆంధ్రరాష్ట్రం భౌగోళికంగా పెద్ద రాష్ట్రం. The technology which was being used for drip irrigation, I really appreciate, because in vast areas where there is a scarcity of water, this technology is of most useful. In this regard, I personally appreciate the efforts put in by the former Chief Minister, Sri N. Chandrababu Naidu garu. I request this Government to kindly take care of the backward areas particularly the remotest areas which are so far not covered and which are so far not concentrated and which are so far neglected for a variety of reasons. Any technology, it should be wide spread so that there will be every scope for equal distribution of wealth and assets.

SRI N. KIRAN KUMAR REDDY: Mr. Speaker, Sir, this is a certified copy of the Registrar of Companies. మంత్రి గారూ, ఆన్సర్ ఇవ్వాలి . కంపెనీలు రిజిస్టరు కాకముందే క్యాబినెట్‌లో ఒక సంవత్సరం ముందే ఎలా ఇచ్చారు? రెండవది, Sir, the Director's Report is also a certified copy from the Registrar of Companies. దీనిలో ఫస్టు రిపోర్టులో క్లియర్‌గా నేను మంత్రి గారికి చదివి పంపిస్తాను. Mr. Speaker, Sir, during the first year, i.e. on 31st March, 1997, the Directors have contacted the Government of Andhra Pradesh and apprised that all possible efforts are being made in the direction of implementation of the Project in about 10,000 acres of land in Kuppam, Chittur District..

MR. SPEAKER: You kindly pass onto here.
ఉ.11.50

Due to certain constraints in obtaining large areas of land, your company has entered into a Memorandum of Understanding on 13-5-1997 with the Government of Andhra Pradesh to implement the Demo project of 202 Acres which is available. అధ్యక్షా, క్లియర్‌గా ప్రభుత్వం నీకు 10 వేల ఎకరాలు ఇస్తున్నామని హామీ ఇచ్చినట్టు కనిపిస్తున్నది. కంపెనీ ఫార్మ్ కాకముందే క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నది. బెల్లిరావు 450 ఎకరాలు ఐఎంజికి ఇచ్చినాయనకు ఈ ప్రభాకరరావుకు దీనికి ఏమి సంబంధం ఉన్నది. ఖచ్చితంగా సమాధానం ఇవ్వవలసిందని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు డ్రిప్పు ఇరిగేషన్‌కి ఎకరాకు ఎంత ఇస్తున్నారని అడిగారు. కన్సల్‌టెన్సీ ఫీజుతో సంబంధం లేకుండా ఎకరానికి 33 వేలరూపాయలు ఇస్తున్నారు. 11 వేల రూపాయలు కంపెనీ వాళ్లు రైతుకి రెంటుగా ఎకరానికి చెల్లిస్తున్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు క్యాబినెట్‌లో 1995లోనే బిహెచ్‌సి ఆగ్రోవాళ్లకి ఇవ్వాలని డిసిషన్ తీసుకున్నారు కదా, ఆ కంపెనీ రిజిష్టర్ జరిగింది, ఆ కంపెనీ ఉద్భవించింది 1996లో కదా? ఏ విధంగా సాధ్యం అవుతుంది అంటున్నారు. అటువంటి వివరాలు నా దగ్గర లేవు గౌరవ సభ్యులు ఆ వివరాలు నాకు అందచేసినట్లయితే తప్పకుండా ఐవిల్ గెట్ ఇట్ ఎంక్వైరీ .ఎందుకు జరిగింది,ఏమి జరిగింది, తరువాత ఈ వేల ఎకరాలకు హామీ లేదు అంటున్నారు కదా?నా దగ్గర డాక్యుమెంటు ఉన్నాయి, 10 వేల ఎకరాలకు వాళ్లు తయారు అవుతున్నట్లు ఆ వివరాలు గౌరవ సభ్యులు ఇచ్చినట్లయితే తప్పకుండా దానిమీద నేను రిపోర్టు తెప్పించుకొని గౌరవ సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. అదే విధంగా ఈ కంపెనీ వాళ్లకి ఇక్కడ ఏవో భూములు పంచుకున్నట్లు వీళ్లకి సంబందం ఏమిటి అడుగుతున్నారు. ఆ వివరాలు గౌరవ సభ్యుల దగ్గర వుంటే దానికి ఎంక్వైరి చేయిస్తాను.

MR.SPEAKER: This will be passed on to the Government.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, అవి కంపెనీ ఆఫ్ రిజిష్టర్ దగ్గర తెచ్చిన డాక్యుమెంట్స్. There cannot be any mistake in the documents. క్లియర్‌గా ఆ రోజు గవర్నమెంటు వీరికి ఫేవరిటిజం చూపించింది. ఇజ్రాల్ టెక్నాలజీ రూపంలో లూటి చేయాలని ఇది వారికి ఇవ్వడం జరిగింది. వారికి ఈ ఐఎంజికి ఏమి సంబంధం అండీ, ఈ ప్రభాకరరావు, బెల్లిరావు ఓన్ బ్రదర్స్. వారికి కూడ 450 ఎకరాలు, సిటిలో ఎకరా 40,50 వేలరూపాయలకు ఇచ్చారు అంటే అప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు కుమ్మక్కై ఇవ్వడం జరిగింది తప్ప ఇంకా ఏమి లేదు. దీంట్లో చాల ఫ్రాడ్ వుంది. ఖచ్చితంగా జుడిషియల్ ఎంక్వైరి వేయాలని కోరుతున్నాను.

( శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారు తమ దగ్గర ఉన్న వివరాలు మంత్రిగారికి పంపించారు)

శ్రీ ఎన్.రఘువీరారె డ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు తమ దగ్గర ఉన్న వివరాలు ఇచ్చారు. నేను తప్పకుండా ఎంక్వైరి చేయిస్తాను. దీని మీద ఏమి జరిగింది మీ దృష్టికి తీసుకొని వస్తాను.

(INTERRUPTIONS FROM SRI N.KIRAN KUMAR REDDY)

MR.SPEAKER: You have given the documents just now. It will be examined and enquired. The Government has given an assurance. They said that they will get it examined. Let us leave it here. ప్రభుత్వం ఎంక్వైరీ చేస్తామన్నారు అండీ.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, ఖచ్చితంగా క్లియర్‌గా ఫేవరిటిజమ్ చూపించారు, డబ్బులు లూటి చేశారు. ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడంలేదు. వారు చేసిన తప్పులు మనం ఎందుకు కాపడవలసిన అవసరం ఏముంది. ఖచ్చితంగా జుడిషియల్ ఎంక్వైరీ వేయండి. వారు లూటి చేసిన డబ్బును ఖచ్చితంగా మనం రికవరీ చేయవలసిన అవసరం వున్నది. ఇది బాగా లేదు, ఇది మంచి పద్ధతి కాదు. హౌస్ కమిటి కాని జుడిషయల్ ఎంక్వైరి ఖచ్చితంగా వేయాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Minister Garu, do you have to add anything more? The demand is for judicial enquiry. Do you feel an enquiry is enough or do you have anything more to add?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:అధ్యక్షా, గౌరవ సభ్యులకు మరొకసారి నేను హామీ ఇస్తున్నాను. ఎందుకంటే ఇది మిస్‌అప్రొప్రియేషన్ అయినదా లేక ఈ అగ్రిమెంట్స్ లేకపోతే క్యాబినెట్ నిర్ణయాలకు వీటి అన్నిటికి చాల భిన్నంగా వున్నది అనే అటువంటిది అంటున్నారు. అయినా ఎంక్వైరీ అయిన తరువాత దీనికి బాధ్యులు ఎవరు? ఎవరైనా కూడా ఉపేక్షించే సమస్యే లేదు. ప్రభుత్వం చాలా బాద్యాతాయుతంగా చర్యలుతీసుకోవడం జరుగుతుంది. నిజంగా ఎక్సెస్ పేమెంటు చేసి ఉంటేనో లేకపోతే పార్టీజాన్‌తో చేసినప్పటికి ఏ విధంగా ప్రభుత్వం సొమ్ము చెల్లించినా అది రికవరీ చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని నేను తెలియచేస్తున్నాను.

(INTERRUPTIONS)

MR.SPEAKER: That is enough. The Government has no more on this. The Government has assured that they will enquire into it. The Government has come forward for an enquiry. Now, please take your seats. I am sorry.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, ఇంత క్లియర్‌గా ఫేవరిటిజం చూపించారనేది , మిస్ అప్రొప్రియేషన్ ఖచ్చితంగా కనబడతావున్నది, ఎందుకు వెనుకకు పోతున్నారో నాకు అయితే అర్ధం కావడం లేదు. జుడిషియల్ ఎంక్వైరీ వేయండి, లేక

పోతే హౌస్ కమిటి వేయండి. వాస్తవాలు బయటకు వస్తాయి.    ఎందుకు చింతపడాల్సిన అవసరం ఏమి వున్నది. వాస్తవాలు అవి బయటకు రానియండి. క్యాబినెట్‌లో ఒక సంవత్సరం ముందర వారికి ఇచ్చారు. అంటే ఏ విధంగా మిసెఅప్రొప్రియేట్ అయిందో అర్ధం అవుతుంది.  ఖచ్చితంగా జుడిషియల్ ఎంక్వైరీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, నేను హామీ ఇచ్చినప్పటికి కూడా సభ్యులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.  రెండు పార్టులు ఉన్నాయి అక్కడ ఉన్నటువంటి రైతులకు  సంబంధించి ఆ ప్రాజెక్టు కంటిన్యూ  అవుతుంది.  ఆ స్కీమ్ ఆగే సమస్యే లేదు. వాళ్లతోనే చేయిస్తామో లేక ప్రభుత్వ మెకానిజంతో చేయిస్తామో , ఏ విధంగా చేస్తాము అనేది  అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడిన తరువాత అన్ని విషయాల్లో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ఎవ్వరికి అనుమానాలు ఉండవలసిన అవసరం లేదు. మిగిలినది ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయినది లేకపోతే టెండర్లో ఇంకొటో లేకుండా ఏ విధంగా ఇచ్చినారు. వాళ్లు  అంతా ఎలిగేషన్సు చేస్తున్నారు.  ఇప్పుడు కొన్ని డాక్యుమెంట్సు కూడా ఇవ్వడం జరిగింది.  అది కూడా ప్రొటక్టు  చేయవలసిన బాధ్యత వున్నది.  నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మిగిలిన పార్టీ వాళ్లు ఉన్నారు. వాళ్లు అందరు ఖచ్చితంగా జుడిషియల్ ఎంక్వైరి వేయాలంటే ఎటువంటి అబ్జక్షన్ లేదు. కాకపోతే ప్రభుత్వం ఎవరిని దాచడానికి ప్రొటక్టు చేయడానికి తయారుగా లేదని మీకు  నేను తెలియచేస్తున్నాను.

మ.12.00

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:  ఇక్కడ రెండు ఇస్యూస్ ఉన్నాయి.  అక్కడ ఉన్న రైతుల బాగుకోసం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఈ టెక్నాలజి కొనసాగుతుంది.  కావాలంటే గవర్నమెంట్ తరపున మినిస్టర్‌గారు అక్కడకు వెళ్లి వస్తామన్నారు. మిస్అప్రొప్రియేషన్ అనేది రెండవ విషయం.  మిస్అప్రొప్రియేషన్ జరిగిందా, లేదా అనేది ఎంక్వైరీ చేపిస్తామని అన్నారు.  If there is any need,  they will look into the issue of constituting a judicial enquiry. సీనియర్ అధికారితో ఎంక్వైరీ చేపిస్తామని అన్నారు కదా?  కూర్చోండి. Now Question No.1871, Minister for Finance.

(అంతరాయం)

You wait for the enquiry. If there is a need,  you can then ask for a judicial enquiry.

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా, ఇది ట్రెజరీ బెంచెస్‌నుండి వచ్చిన ప్రశ్న.  గతంలో మీరు (మిస్టర్ స్పీకర్) కూడా హౌస్‌లో ఉన్నారు.  దీనిపై  కోకొల్లలుగా విషయాలు వచ్చాయి, చర్చించాము.  ఇది రైతాంగానికి వర్కౌట్ కాలేదు.  ఆదర్శంగా ఉంటుందంటే లేదు.  అగ్రికల్చర్ యూనివర్సిటీకి సంబంధించిన వారు సమగ్రమైన సమాచారం, సూచనలు ఇచ్చారు.  దాన్ని పాటించటానికి వీలైతే ఆలోచన చేయాలి.  చిన్నారెడ్డిగారికి అగ్రికల్చర్‌లో డాక్టరేట్ ఉన్నది.  ఆయన ఇది ఆదర్శవంతంగా ఉంటుంది, పనికి వస్తుందని అంటున్నారు.  ఇన్ని కోట్లు ఖర్చుపెట్టిన తరువాత ఇతర ప్రదేశాలకు కూడా ఉపయోగపడేందుకై సింప్లిఫై చేయటానికి ఏరకమైన వీలుందో చెప్పండి.  ఇది మొదటి అంశం.  రెండవ అంశం ఏమంటే ప్రశ్న వేసిన మిత్రులు దీంట్లో అవకతవకలు జరిగాయని అంటున్నారు. గవర్నమెంట్ దీనిపై స్వచ్ఛందంగా విచారణ జరిపిస్తామని అంటున్నారు.  ఏరకమైన విచారణ చేస్తారో, ఎంతకాలంలోపల చేస్తారో చూద్దాం.  టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టి రిపోర్ట్ అడుగుదాము.  మూడు నెలలు పెడదామా, ఆరు నెలలు పెడదామా అనేది చెప్పండి.  తరువాత కూడా It is not barred for any discussion.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి:  అధ్యక్షా, ఇజ్రాయెల్ టెక్నాలజి మొట్టమొదటగా చిత్తూరు జిల్లాలోని కుప్పం ప్రాజెక్ట్‌లో గతంలో చేపట్టటం జరిగింది.  గతంలో పి.ఎ.సి. కమిటి తరపున చిత్తూరు జిల్లాకు పర్యటనకు వెళ్లినప్పుడు దీనిని చూడటం జరిగింది.  ఇజ్రాయెల్ టెక్నాలజి, అక్కడ కొన్నటువంటి మెషినరి మొదలగున్నవి తరువాత ఇక్రిశాట్‌లో కూడా కంపేర్ చేయటం జరిగింది.  ఆవిధంగా చేసినప్పుడు చాలా వేరియేషన్ ఉందని తెలిసింది.  కన్‌సల్టెన్సీలకు ఫీజుల రూపంలో  కోట్ల రూపాయలు

ముట్టచెప్పటం జరిగిందని ఆనాడు కూడా అభిప్రాయపడటం జరిగింది. ఆ తరువాత ఇదే శాసనసభలో రూల్.74 క్రింద క్వశ్చన్ ఇచ్చి మాట్లాడినప్పుడు కూడా ఆరోజు చాలా దూరం అన్ని విషయాలు చర్చించాము. ఆనాడు ఉన్న ప్రభుత్వం ఎటువంటి ఎంక్వైరీకి ముందుకురాలేదన్న విషయం మనందరకు తెలుసు. ఈరోజు ఇంకా ఎక్కువ డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో ఈ ప్రాజెక్ట్‌లో కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిందని రికార్డెడ్ ఎవిడెన్స్‌తో ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చిన తరువాత దీని మీద జుడిషిల్ ఎంక్వైరీగాని, హౌస్‌కమిటీగాని వేయటానికిగాని ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుందో నాకు అర్థంకావటంలేదు. స్ట్రైట్‌గా మంత్రిగారిని మీద్వారా కోరేదేమంటే ఎవరో చేసిన పాపాన్ని మనం భుజానవేసుకోవటం ఎందుకు? జరిగిన తప్పులు నిగ్గుతేల్చటానికి ఖచ్చితంగా జుడిషియల్ ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

ఈ ప్రాజెక్ట్‌లో కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగిందనేది వినవస్తున్నప్పటికీ దీనిని ఆదర్శంగా తీసుకుని ఇంకొక మూడు జిల్లాలకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. కన్సల్టెంట్స్‌ను కేవలం ఆ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాల్లో కూడా పెట్టి ఈ కార్యక్రమాన్ని విస్తరించి కోట్ల రూపాయలు ఖర్చుచేయటానికి ఆనాడు ప్రభుత్వం ప్రయత్నం చేసిందనే విషయం చాలా స్పష్టంగా ఉంది. ఖచ్చితంగా జుడిషియల్ ఎంక్వైరీకి ఒప్పుకోమని చెప్పండి. దీంట్లో ఎలాంటి భేషజాలకుపోవద్దు. గత ప్రభుత్వం చేసిన పాపాన్ని మీరు మోయవద్దని ఖచ్చితంగా విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, రిపీటెడ్‌గా నేను చెబుతున్నాను. ఎవరినీ దాచే సమస్యే లేదని అంటున్నాను. ఒక్క రూపాయి అయినా అక్కడ దుర్వినియోగం అయితే ప్రొటెక్ట్‌చేయటానికి రెడీగా ఉన్నాము.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE TREASURY BENCHES)

MR.SPEAKER: Now Question No.1871. సీనియర్ అధికారితో ఎంక్వైరీ చేపిస్తామని అన్నారు. Whatever they have to say, they have said. Let us close it here. They said they will go for enquiry. Now, no more on this. Please take your seats.

(INTERRUPTIONS)

Let the enquiry be completed. You still have the options. Minister has come forward. Already, the Government has made its stand very clear. Yes, they said that they will go for an enquiry. But it is not the end. If you feel there is a need, again you can raise your demand. Now, I am sorry. Please take your seats.

(INTERRUPTIONS FROM SRI N.KIRAN KUMAR REDDY)

MR.SPEAKER: What is that you want to add?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: క్లియర్‌గా చెప్పారు. వారు చేసిన పాపం మనం మోయవలసిన అవసరంలేదు. మన గవర్నమెంట్‌పైన అపోహలు వస్తాయి. మనం కూడా మ్యాచ్ ఫిక్సింగ్ చేసినట్లు ఆరోపణలు వస్తాయి. దయచేసి జుడిషియల్ ఎంక్వైరీకి ఒప్పుకోండి. ఇది మంచి పద్ధతి కాదని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: వాస్తవాలు వెలుగులోకి రావాలి సర్.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సర్, గౌరవసభ్యులకు నేను చెప్పాను. దయచేసి ప్రభుత్వంమీద అటువంటి అపవాదులు మోపటం సరైనది కాదు. అది కరెక్ట్ కాదు. We are sensitive. వారు react అవుతారేమోనని చూస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు కుప్పం నియోజకవర్గంను రిప్రెజెంట్ చేస్తున్నారు. ప్రతి చిన్న విషయానికి వారు మాట్లాడేవారు. దీనిపై కూడా రియాక్ట్

అవుతారేమోనని నేను వెయిట్‌చేస్తున్నాను. ఇదంతా చూస్తుంటే మౌనం అర్థాంగీకారంగా ఉన్నది. వారికి ఉండే ఇబ్బందులు వారికి ఉంటాయి. I cannot compel the Leader of the Opposition to react on this. Anyhow, ఈ ప్రాజెక్ట్ కంటిన్యూ అవుతుంది.

నోముల నర్సింహయ్యగారు చెప్పినట్లు యూనివర్సిటి వారినిగాని, మిగిలినవారందరినీ ఇన్‌వాల్వ్‌చేసి ఇంకొక ప్రాంతంవారు కూడా చూసి నేర్చుకునేట్లు ఇది ఉందా, లేకపోతే మార్చాలా అనేది చూస్తునే, రైతులకు ఉపయోగం చేస్తూనే ఈవిధంగా మరలా మమ్మల్ని అనుమానించే పరిస్థితి వస్తున్నప్పుడు మేము ఇది చేయవలసిన అవసరం లేదు. We agree for judicial enquiry. I am making it very clear, as far as వారికి ఇచ్చిన కన్‌సల్టెన్సీ ఛార్జెస్‌లో మిస్‌అప్రాప్రియేషన్ ఉన్నా, సెలెక్ట్‌చేసే విధానంలో ఉన్నా, లేకపోతే ఆ కంపెనీకి ఇచ్చేదాంట్లో ఏదైనా ఉన్నా, only on that angle, not on other issues. ప్రాజెక్ట్, రైతులకు సంబంధించిన దానిమీద కాదు, ఒక్క దానిమీదే ఎంక్వైరీ అవుతుంది. రైతులకు ఇంకా మేలైన రీతిలో ఆ ప్రాజెక్ట్ కంటిన్యూ చేయటం జరుగుతుంది.

మ.12.10

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, 5.11.2004న ఈప్రభుత్వం ఒక జి.ఒ. ఇస్యూ చేయడం జరిగింది. Israel Technology - Kuppam Project, Phase -III of Kuppam Project and the replication of the project in the districts of Vizianagaram, Mahabubnagar and Ranga Reddy - MOU for irrigation development - administrative sanction and execution of the project - review of the project - continuation of the project in phase-III of Kuppam. On termination of the replication of the project in the districts of Vizianagaram, Mahabubnagar and Ranga Reddy - Orders issued. The Government have received report of implementation of the project and decided to continue the Phase-III of the Kuppam Project as it has been found that the implementation of the Project is satisfactory. As per the terms of the MOU signed with the Company …అధ్యక్షా, ఇది నేను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇస్యూ చేసిన జి. ఒ. కాదు అధ్యక్షా . వీరి గవర్నమెంటులోనే ఇస్యూ చేసిన జి ఒ. అది. అధ్యక్షా, చాలా ఆర్టికల్స్ వస్తున్నాయి పేపర్లలో. ఏమనంటే కుప్పం కాన్స్టిట్యుయన్సీ మీద కక్ష కట్టినట్లు, అభివృద్ధి అంతా నిలిపివేస్తున్నారని, కొన్ని డిపార్ట్‌మెంట్స్‌ని అక్కడి నుండి తరలిస్తున్నారనీ, డబ్బులు ఇవ్వడం లేదనీ, గ్రాంట్స్ ఇవ్వడం లేదనీ……. ఇలా చాలా ఆర్టికల్స్ వస్తున్నాయి. మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేదేమంటే నేను ప్రతిపక్షనాయకునిగా వున్నాను కాబట్టి ఈ హౌస్‌లో మీరు ఏదైనా తప్పు చేస్తే గట్టిగా మాట్లాడుతున్నాను కాబట్టి నామీద ఏదైనా కక్ష వుంటే నామీదనే తీర్చుకోండి. కాని నాకు ఓట్లు వేసిన నా నియోజకవర్గ ప్రజల మీద తీర్చుకోవద్దని మనవి చేస్తున్నాను. ఇప్పటికే ఎంక్వయిరీలు 16 వేశారు. ఇది 17వది అవుతుంది. మీకు అధికారముంది. మీరు ఎన్ని ఎంక్వయిరీలు వేసినా నేను ఆరోజే చెప్పాను. నేను సిద్ధంగా వున్నానని. నా మీద వ్యక్తిగతంగా ఎంక్వయిరీలు వేసినా నేనేమీ మాట్లాడను. నా మీద కక్ష తీర్చుకోవడానికి నా నియోజకవర్గంలో వున్న ప్రజల మీద కక్ష కట్టడం అన్యాయం అని నేను మిమ్మల్ని కోరుకుంటున్నాను. అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు ఎంక్వయిరీ వేయాలనుకుంటే వేసుకోవచ్చు. కాని ఈ డ్రామా ఏమిటి అధ్యక్షా? ఎంత డ్రామా జరిగింది అధ్యక్షా దీని కోసం? ఎందుకు అధ్యక్షా ఈ డ్రామా? మంత్రి గారైతే ఎంక్వయిరీ వెయ్యడం ఇష్టం లేక ఈ హౌస్‌లో ఏదో సభ్యుల బలవంతం మీద వేస్తున్నట్లు…….. ముఖ్యమంత్రి గారేమో ముసి ముసి నవ్వులు నవ్వుతూ వెనకాల మాట్లాడుతుంటే ఆనందపడటం………ఏమిటిది అధ్యక్షా? మీ సమయం కూడా వృథా చేశారు. మిమ్మల్ని కూడా కష్టపెట్టారు. ఇది మీ పైన ఒత్తిడి తెస్తుందని తెలిసినా మీరు కూడా అపవాదు తెచ్చుకున్నారు. మీరు ఎంక్వయిరీ వేయాలంటే ఇంత డిస్కషన్ అవసరం లేదు. ఏ చర్య అయినా తీసుకోవచ్చు. నేనేమీ అడ్డు చెప్పడం లేదు. మీకు అధికారం వుంది. నా మీద కక్ష తీర్చుకోవడానికి మీకు పూర్తి స్వేచ్ఛ వుంది. నామీద కక్ష తీర్చుకోవడం కోసం నా నియోజకవర్గ ప్రజల మీద కక్ష తీర్చుకుని వారిని ఇబ్బందులు పెట్టే ప్రయత్నం ఇప్పటికే స్టార్ట్ అయ్యింది. కాబట్టి నా మీదకక్షతో నా నియోజకవర్గ ప్రజలను బలిపశువులను చేయవద్దని, నా నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయవద్దని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు నన్ను చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా నియమించారు. ఇటీవల అక్కడ హార్టికల్చర్ ఎగ్జిబిషన్ జరిగింది. కిరణ్ కుమార్ రెడ్డి గారితో సహాజిల్లాలోని ఎమ్ ఎల్ ఏలు అందరూ వున్నారు. అక్కడికి రైతులు వచ్చి నన్ను రెప్రజెంట్ చేయడం జరిగింది. వారుఅక్కడ ఆ కంపెనీపై ఫిర్యాదులు కూడా చేయడం జరిగింది. అంతేకాకుండా ఇంకా మేలైన రీతిలో మాకు ఈ ప్రాజెక్టును కంటిన్యూ చేయమని రిక్వెస్ట్ కూడా చేయడం జరిగింది. ఆ విషయాన్ని నేను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. కుప్పం ప్రాజెక్టును కంటిన్యూ చేయడం ఈ ప్రభుత్వ ఉద్దేశం. అంతే తప్ప రైతులకు సంబంధించి అక్కడ స్టాప్ చేయడం లేదు.కాని గౌరవ ప్రతిపక్ష నాయకులు దీనిని కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఏదో నష్టం జరగబోతుందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. సార్, మేము జుడీషియల్ ఎంక్వయిరీ వేసిందల్లా కేవలం అక్కడ జరిగి న ఆశ్రితపక్షపాతం మీద, జరిగిన అవకతవకల మీద, జరిగిననిధుల దుర్వినియోగం మీద. ఆ ప్రాజెక్టు మీద కాని, రైతుల మీద కాని, ఇంకొక కార్యక్రమం మీద కాని వేసిన జుడీషయల్ ఎంక్వయిరీ కాదు.దయచేసి అర్థం చేసుకోకుండా అక్కడి ప్రజలకు, రైతులకు ఏదో ఇబ్బంది కలిగిస్తున్నామనే ధోరణిలో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆ నియోజకవర్గ ప్రజలకు ఏవిధమైన ఇబ్బంది కలుగకుండా ఈ ప్రభుత్వం చిత్తూరు జిల్లాలోని మిగతా కాంగ్రెస్ శాసనసభ్యులకు ఏవిధమైన సౌకర్యాలు ఇస్తున్నామో ప్రభుత్వం I assure the Hon'ble Leader of the Opposition. కుప్పం నియోజకవర్గం మీ నియోజకవర్గం మాత్రమే కాదండీ. ఇది డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పరిధిలోకి వచ్చే నియోజకవర్గం. అక్కడి ప్రజలు కూడా మా ప్రజలే. వారు మీకు ఓట్లు వేశారా, మాకు ఓట్లు వేశారా అన్నది మేము చూడడం లేదు. They are our people. This Government is Andhra Pradesh people's Government. కక్ష తీర్చుకునే సమస్యే లేదు. ఇంత సేపు మీరు మౌనంగా వుండడానికి కారణం మీరు ఆడుతున్న డ్రామానా అని అడుగుతున్నాను. Forget about our thing. నేను నచ్చ చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. We have every right. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వాలు వున్నంత మాత్రాన You cannot curtail it. Is it fair? గౌరవ ప్రతిపక్షనాయకులు ఈ విధంగా తమ బాధ్యతలు విస్మరించి మాట్లాడుతున్నారు. మీరు కూడా టైం వేస్ట్ చేశారంటూ చైర్ పైనే మోటివ్స్ ఆపాదిస్తున్నారు. ఎన్నిసార్లు ఇలా చేస్తారు సర్? దీనికి ప్రత్యక్ష సాక్షులు మీరు అంటూ మిమ్మల్ని కూడా ఇందులోకి లాగాలని చూస్తున్నారు. What does he mean? Please let him withdraw it. కాబట్టి ఆయన మాట్లాడిన మాటలు విత్‌డ్రా చేసుకోవాలి. ప్రతిదానికి కూడా వక్రీకరించి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.జుడీషియల్ ఎంక్వయిరీ చేయించడం ద్వారా కుప్పం ప్రజలకు నష్టమాండీ?

ఈ విధంగా వారు పచ్చకామెర్లతో వున్నారు కాబట్టి వారికి అంతా పచ్చగానే కనిపిస్తుంది. డ్రామాలు ఆడడం వారికి వెన్నతో పెట్టిన విద్య. It is not correct. We are not like that. This is a responsible Government. డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం వేసిన జుడీషియల్ ఎంక్వయిరీవల్ల కుప్పం ప్రాజెక్టు ఏవిధంగా అమలు జరుగుతున్నదో, ఏవిధంగా అవకతవకలు జరుగుతున్నాయో ఇందాక చాలామంది గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. అదేవిధంగా నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు అలాంటి ప్రాజెక్టు లో చోటు చేసుకున్న అక్రమాలు మిగిలిన జిల్లాలో రెప్లికేట్ కాకుండా ఉండడం కోసం, అంతేకాకుండా జరిగిన తప్పుల్ని రెక్టిఫై చేయడం కోసం ఈ జుడీషియల్ ఎంక్వయిరీ తోడ్పడుతుంది. మల్లెల బాబ్జి నుండి మొదలైన మీ డ్రామాలు ఈరోజు వరకూ కొనసాగుతున్నాయి కాని మేము మీ లాగా డ్రామాలు ప్లే చేయం.

మ.12.20

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, జరిగినదంతా ప్రజలు చూస్తున్నారు. నేనేమీ మాట్లాడడం లేదు. అందులో జరిగిన అవినీతి మీద ఎంక్వైరీ వేస్తామన్నారు. వారికి పూర్తి స్వేచ్ఛ వుంది. ఎంక్వైరీ చేయవద్దని నేను చెప్పడం లేదు. నా నియోజకవర్గానికి అన్యాయం జరగదు, న్యాయమే జరుగుతుంది, అన్ని పనులు చేస్తామన్నారు. అది వారికే వదలి పెడుతున్నాను. ఏమి జరుగుతుందో భవిష్యత్తే చెబుతుంది. మీరు లాస్ట్ మూమెంట్ వరకు ఆర్గ్యూ చేశారు. అవన్నీ ఏమీ జరగలేదు, బాగానే వుందని మీరు చెప్పారు. లాస్ట్‌లో మీ వాళ్లు తెచ్చిన ఒత్తిడికి ఈల్డ్ అయ్యారు. మంత్రిగారు జుడీషియల్ ఎంక్వైరీ వేస్తామన్నారు.

రికార్డులన్నీ మీదగ్గర వున్నాయి. ఏమి చేయాలన్నది మీ ఇష్టం . అన్ని నియోజకవర్గాలను సమానంగా చూడాలన్నాం . తిరిగి మిమ్ములను బ్లేమ్ చేసే పరిస్థితి వారు వచ్చారు. అలాంటివన్నీ అనుకుంటే బాగుండదు, దాని మీద మేము ఏమాత్రం కామెంట్ చేయడం లేదు. మీరు చెప్పిన మాటలు ఏవిధంగా వుంటాయో భవిష్యత్తే నిర్ణయిస్తుంది. నా నియోజకవర్గాన్ని ఏమాత్రం ఇగ్నోర్ చేయమని చెప్పారు, చాలా సంతోషం , దానికి మనస్ఫూర్తిగా మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను, అలాగే మీ ముఖ్యమంత్రిగారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః చిత్తూరు జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలతో తక్కువ లేకుండా అక్కడ కూడా అభివృద్ధి చేయడం జరుగుతుంది.

## డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్ట ఉల్లంఘన

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.90–బి(1871-O)

Sri Gummadi Narasaiah (Yellandu)- Will the Hon'ble Chief Minister be pleased to state;

a) Whether it is a fact that for selling many kerotolytic products licence is required.
b) Whether it is also a fact that Pharmaceutical Companies and Distributors are violating Sec. 18 of the Drugs and Cosmetics Act; and
c) If so, the action taken by the Government in this regard?

MINISTER FOR FINANCE(ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER) (SRI K. ROSAIAH):

a) Yes, Sir.
b) No, Sir.
c) Does not arise.

d) శ్రీ గుమ్మడి నర్సయ్య ః అధ్యక్షా, మంత్రిగారు 'ఏ' ప్రశ్నకు సమాధానం చెబుతూ అవునండీ అన్నారు. అంటే లైసెన్సులు అవసరమని ఒప్పుకున్నారు. ఈ చట్టం లోని 18 వ విభాగాన్ని ఉల్లంఘిస్తున్న విషయం వాస్తవమేనా అంటే లేదండీ అన్నారు. అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్న ప్రజలకు సంబంధించినది. ఈ మందులు డాక్టర్ అనుమతి పొంది, అలేగా లైసెన్సు వున్న వాళ్లే అమ్మాలి. ఈ షాంపులు, లోషన్స్ మొదలైన వాటిని ప్రమాదకరమైన పదార్థాలతో తయారుచేస్తున్నారు. వీటిని తయారుచేయడానికి, అమ్మడానికి లైసెన్సులు లేకపోయినా వాటికి సంబంధించి పేపర్లలో ప్రకటనలు ఇచ్చి, ప్రజలను ప్రోత్సహిస్తూ మార్కెటులో అమ్ముతున్నారు. చుండ్రుకు సంబంధించి, తలంటుకు సంబంధించిన ఈ విధమైన లోషన్స్‌ను మహిళలు వాడడం వల్ల వారి వెంట్రుకలు ఊడిపోతున్నాయి. ప్రమాదకరమైన పదార్థాలతో తయారైన వీటిని ఉపయోగించడం వల్ల చర్మ వ్యాధులు కూడా వస్తున్నాయి. డాక్టర్ల పరీక్షలు, అనుమతులు, లైసెన్సులు లేకుండా వీటిని మార్కెటులో విక్రయిస్తున్నారు. ప్రజలు వాటిని కొనుక్కుని నష్టపోతున్నారు. లైసెన్సులు, అనుమతులు లేకుండా ఈవిధమైన ఉత్పత్తులను తయారుచేసే వాళ్ల మీద ఎంక్వైరీ చేసి సరైన చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ యాక్ట్ 1940 క్రింద అల్లోపతిలో చేసే మందులైతే మ్యాన్యుఫ్యాక్చరింగ్‌కు లైసెన్స్ తీసుకోవాలి. తిరిగి ఆ మందులను విక్రయించడానికి కూడా సెక్షన్–20 ఆర్ సెక్షన్ –బి క్రింద లెసెన్సు తీసుకోవాలి. అదే ఆయుర్వేదం ద్వారా అయితే మ్యాన్యుఫ్యాక్చరింగ్‌కు మాత్రమే లైసెన్స్ తీసుకోవాలి. సేల్ చేసుకోవడానికి వారికి ప్రత్యేకంగా లైసెన్స్ అవసరం లేదు. మీరు చెప్పిన ఉత్పత్తులకు సంబంధించి మ్యాన్యుఫ్యాక్చరింగ్ చేసే వాళ్లకు లైసెన్స్ లేదని, అమ్మకం చేసే వాళ్లు లైసెన్సులు లేకుండా చేస్తున్నారని, అవి వాడడం వల్ల వ్యాధులు వస్తున్నాయని చెప్పారు. ఈ డిపార్టుమెంటులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్

వుంటారు. వారు వెరిఫై చేస్తుంటారు. స్పెసిఫిక్‌గా ఏదైనా కంపెనీ వాళ్లు ఈవిధంగా లైసెన్స్ లేకుండా చేస్తున్నారనే సమాచారం వుంటే దయచేసి ఆ సమాచారం ఇవ్వండి, ఫర్దర్‌గా ఇన్వెస్టిగేట్ చేస్తాం .

శ్రీ గుమ్మడి నర్సయ్య ః అధ్యక్షా, ఇవి కెరోటోలైటిక్‌కు సంబంధించిన ఉత్పత్తులు . నిజాల్ షాంపూ, సిట్రిక్ యాసిడ్ వున్న చుండ్రు లోషన్స్, పౌడర్స్ లైసెన్స్ లేకుండా తయారుచేస్తున్నారు. వాటిని పరీక్షలు చేయవలసిన అవసరం వుంది, కాని ఆవిధంగా చేయడం లేదు. అవసరమైన పరీక్షలు చేసి, అనుమతులు తీసుకున్న తర్వాత వాటిని ఉత్పత్తి చేయవచ్చు, మార్కెట్‌లో విక్రయించవచ్చు . ఆ తర్వాత ప్రజలు వాటిని కొనుక్కోవచ్చు . అలాంటిదేమీ లేకుండా పేపర్లలో అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇస్తున్నారు, ప్రజలు వాటిని చూసి కొని నష్టపోతున్నారు. కావున దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కె. నగేష్ (ఆలేరు)ః అధ్యక్షా, కెరోటోలైటిక్స్ అంటే చాలా మందికి అర్థం కాదు. మన చర్మంలోని పైపొరలు మామూలుగా సాంప్రదాయబద్ధంగా నూనె, పెరుగు, పసుపు పెట్టుకుంటే పోతాయి. కాని గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్ మూలంగా చాలా కంపెనీలు ముఖంగా మంచిగా ఉండడం కోసం, తలలో వుండే చుండ్రు పోవడం కోసం తదితర వాటికి సంబంధించి తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అడ్వర్టయిజ్‌మెంట్ల ద్వారా ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. దీని మీద ఇంతవరకు సరైన మానీటరింగ్ లేదు. ఈవిధంగా తయారుచేసే కంపెనీలు మన దగ్గర దాదాపు 500 పైచిలుకున్నాయి. కాని వాటిలో పది నుంచి పన్నెండు కంపెనీలకు మాత్రమే సరైన మిషనరీ వుంది. వీధుల్లో కలెక్ట్ చేసే వాళ్ల దగ్గర నుంచి ఈ సాచెట్స్‌ను తీసుకుని మళ్లీ వాటిల్లోనే నింపుతున్నారు. మెడికల్ హాల్స్‌లో ఎక్కడా కూడా ఫార్మాసిస్ట్స్ మందులు ఇవ్వడం లేదు. మెడికల్ హాల్ ఓనర్స్ దొంగ సర్టిఫికేట్స్ పెట్టి నడుపుతున్నారు. ఈ కెరోటోలైటిక్స్ విషయంలో తయారుచేసే చోట నియంత్రణ లేదు, అమ్మకం చేసే చోట నియంత్రణ లేదు. టివి లలో రోజు ప్రకటనలు చేయడం వల్ల అమాయకులైన మహిళలు ఫేసియల్స్ రూపంలో వున్న వీటిని కొనుక్కుని ముఖాలకు వాడడం వల్ల వారి ముఖాలు నల్లబడిపోతున్నాయి. అను బ్యూటీ క్లినిక్‌కు వెళ్లిన వారు కూడా తర్వాత వచ్చి ఆ బ్రాండ్ షాంపూను ముఖానికి పెట్టుకుంటే ముఖాలు నల్లనైపోయిన వాళ్లు ఉస్మానియా ఆసుపత్రిలో పది మంది వరకున్నారు. దీన్ని నియంత్రణ చేయవలసిన అవసరం వుంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఎన్ని మెడికల్ షాపులున్నాయి, వాటికి సరిపడ డ్రగ్ ఇన్స్‌పెక్టర్లున్నారా? డ్రగ్ కంట్రోల్ డిపార్టుమెంటులో డైరెక్టర్ లెవెల్‌లో గాని, జాయింట్ డైరెక్టర్ లెవెల్‌లోగాని ఒక మెడికల్ పర్సనెల్‌ను నియమించారా? ఈ సమస్యను అధిగమించడానికి ఇక ముందైనా డిపార్టుమెంటులో డాక్టర్ కోర్సు చేసిన వాళ్లను, సరైన విద్యార్హతలున్న వారిని పెడతారా? ఈవిధంగా చేయకపోతే చాలా రకాలుగా నష్టాలు జరుగుతాయి. ప్రతిరోజు ఉదయం నిద్ర లేచిన తర్వాత నా ముఖం బాగుందా అని అద్దంలో చూసుకునే పరిస్థితులున్నాయి. గ్లోబలైజేషన్ ప్రభావం వల్ల ఈనాడు కాస్మెటిక్స్ చాలా వచ్చాయి కాబట్టి వాటి వల్ల ఏర్పడే సమస్యలను అధిగమించడానికి డ్రగ్ కంట్రోల్ డిపార్టుమెంటులో డాక్టర్లను గాని, క్వాలిఫై అయిన వాళ్లను గాని డెరెక్టర్ లెవెల్‌లో లేదా జాయింట్ డైరెక్టర్ లెవెల్‌లో నియమించవలసిన అవసరం వుంది. మెడికల్ హాల్స్‌లో తగిన క్వాలిఫికేషన్ వున్న వాళ్లే మెడిసిన్స్ ఇచ్చేలా చూడాలి. హైదరాబాదులో కూడా చాలా మంది నేరుగా మెడికల్ హాల్‌కు వెళ్లి మందులు తెచ్చుకుంటారు . ఈ మెడికల్ హాల్స్‌లో 'డి' ఫార్మసీ గాని, 'బి' ఫార్మసీ గాని చేసిన వాళ్లు ఎవ్వరూ లేరు. 24 గంటల పాటు పనిచేసే మందుల షాపులలో కూడా ఈ విద్యార్హతలున్న వారు లేరు. కావున యుద్ధ ప్రాతిపదికన ఈ మెడికల్ విషయంలో చర్యలు తీసుకుంటే ప్రజలకు న్యాయం జరుగుతుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, దీనికి సంబంధించి ఒక డిపార్టుమెంటు వుంది, వాళ్లు ఎప్పటికపుడు మానీటరింగ్ చేస్తుంటారు. చట్ట నిబంధనలకు అనుగుణంగా ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలని గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను డిపార్టుమెంటు వారికి తెలియజేసి కొంచెం యంత్రాంగాన్ని పటిష్టంగా, చురుకుగా పని చేసేలా చూస్తాం . ఈవిధంగా అక్రమంగా లైసెన్స్‌లు లేకుండా ఉత్పత్తి చేసే వాళ్ల మీద, లైసెన్స్ లేకుండా అమ్మకాలను చేసే వాళ్ల మీద, లేకపోతే స్పూరియస్ మందులను తయారుచేసే వారిపై గట్టి చర్యలు తీసుకోమని డిపార్టుమెంటుకు సూచిస్తాం .

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that as per the Proviso to Rule 41 and also Sub-Rule 7 of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to 130 Starred Questions and 26 Un-starred Questions and 16 Short Notice Questions not included in the list till 17.12.2004 are placed on the Table of the House. They shall form part of the Proceedings.

మ.12.30

They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of those starred and unstarred questions and short notice questions and notices under rules 74 and 304 which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the concerned members.

All the papers are deemed to have been laid on the Table of the House and all reports are deemed to have been presented.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy in each of the following notifications in which amendments are issued to the rules made under A.P.Excise Act, 1968, as required under Section 72(4) of Andhra Pradesh Excise Act, 1968:

1. G.O.Ms.No.151, Rev.(Excise-II) Department, dated 30.3.2002,
2. G.O.Ms.No.283, Rev.(Excise-II) Department, dated 28.5.2002,
3. G.O.Ms.No.449, Rev.(Excise-II) Department, dated 22.3.2003,
4. G.O.Ms.No.816, Rev.(Excise-II) Department, dated 22.7.2003,
5. G.O.Ms.No.835, Rev.(Excise-II) Department, dated 20.10.2004,
6. G.O.Ms.No.836, Rev.(Excise-II) Department, dated 20.10.2004,
7. G.O.Ms.No.837, Revenue (Excise-II) Department, dated 20.10.2004,
8. G.O.Ms.No. 838, Revenue,(Excise-II) Department, dated 20.10.2004,
9. G.O.Ms. No.839, Revenue (Excise-II) Department, dated 20.10.2004,
10. G.O.Ms.No.843, Revenue(Excise-III) Department, dated 25.10.2004,
11. G.O.MsNo.991, Revenue (Excise-II) Department, dated 4.12.2004.

2. A copy in each of the 13th and 14th Annual Reports of the Andhra Pradesh Beverages Corporation Limited for the years 1999-2000 and 2000-2001 respectively, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

3. A copy in each of the Appropriation Accounts and Finance Accounts for the year 2003-2004, as required under Clause(2) of Article 151 of the Constitution of India.

## ప్రభుత్వ రంగ సంస్థల సమితి నివేదికల సమర్పణ

SRI N.UTTAM KUMAR REDDY(Kodad), CHAIRMAN, COMMITTEE ON PUBLIC UNDEDRTAKINGS: Sir, with your permission, I beg to present the following Reports.

1. First Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Paras and Review appeared in the Reports of the Comptroller and Auditor General of India for the years 1995-96 (Review and Paras) (Commercial) on A.P.State Electricity Board (Review on V.T.P.S.Stage-III),

2. Second Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Paragraphs appeared in the Reports of the Comptroller and Auditor General of India for the years 1996-97 (Paras) (Commercial) on A.P.State Electricity Board,

3. Third Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Review appeared in the Reports of the Comptroller and Auditor General of India for the years 1996-97 (Review) (Commercial) on A.P.TRANSCO (Purchase of Power from Jegurupadu Power Project),

4. Fourth Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Paragraphs contained in the Report of the Comptroller and Auditor General of India for the years 1999-2000 (Review) (Commercial) on A.P.GENCO (Review on Srisailam Left Bank Hydro Electric Scheme),

5. Fifth Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Paragraphs contained in the Report of the Comptroller and Auditor General of India for the years 1997-98 and 1998-99 (Paras) (Commercial) on Andhra Pradesh State Road Transport Corporation,

6. Sixth Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Paragraphs contained in the Report of the Comptroller and Auditor General of India for the years 1998-99 and 1999-2000 (Paras) (Commercial) on A.P.Beverages Corporation Limited,

7. Seventh Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Paragraphs contained in the Report of the Comptroller and Auditor General of India for the year 1997-98 (Paras) (Commercial) on Singareni Collieries Company Limited,

8. Eighth Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Paragraphs contained in the Report of the Comptroller and Auditor General of India for the year 1999-2000 (Paras) (Commercial) on A.P.State Financial Corporation and

9. Ninth Report of the Committee on Public Undertakings (2004-2005) on the Audit Paragraphs contained in the Report of the Comptroller and Auditor General of India for the years 1997-98 and 1999-2000 (Paras) (Commercial) on A.P.Tourism Development Corporation Limited.

MR.SPEAKER: Reports presented.

## ప్రభుత్వ బిల్లు

### 1. 2004, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI N.RAGHUVEERA REDDY, MINISTER FOR AGRICULTURE: Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2004."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2004."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2004, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI KONERU RANGA RAO, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2004."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2004."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(Interruptions)

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌ః మన యొక్క ప్రాజెక్టుల టెండర్సు పైన జరిగిన డిబేటుల్లో, ఆ సందర్భంలో ప్రభుత్వం జవాబు చెబుతూ గౌరవ ముఖ్యమంత్రిగారు , ఇరిగేషన్ మినిస్టరుగారు అడ్వాన్సు గురించి రు.27 కోట్లు ఇచ్చారని చెప్పడం జరిగింది........

/అంతరాయం/

MR.SPEAKER: Yes, I will come to it. Please take your seats. Let me go through this. You have made your point clear. This is not right time. Let me go through this process. We are yet to complete Zero Hour.

శ్రీ పి. కేశవ్‌ః అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి............

MR. SPEAKER: After Zero Hour I will give you opportunity. Please take your seats. After Zero Hour I will allow you. That is the procedure. After that if you have any mention regarding any notice, that is the time to take up. తరువాత అవకాశం ఇస్తాను. అప్పుడు పూర్తిగా చెప్పండి. There is a procedure to be followed. I will give you an option. Let me go through the condolence motion. .........

/అంతరాయం/

ఎప్పుడంటే అప్పుడు చెప్పడానికి వీలు లేదు. జీరో అవర్ అయిన తరువాత మీరు ఇచ్చిన నోటీసు చదువుతాను. దటీజ్ ది ప్రాక్టీస్.

/అంతరాయం/

It is a matter relating to the condolence.

శ్రీ ఇ.దయాకర్ రావుః అధ్యక్షా, .............

/తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం/

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా...............

MR.SPEAKER: Introduction of two Bills is over. Third Bill, which has to be taken into consideration is there. There are condolence motions. I will finish condolence motion first. After that we have the Zero Hour. We have the Bill, which has to be taken into consideration and also we have the issue what you want to raise. Please take your seats.

## సంతాప ప్రతిపాదనలు

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎస్. లక్ష్మా రెడ్డి గారి మృతిపట్ల

1) This House places on record its deep sense of sorrow at the demise of Sri S.Laxma Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri S.Laxma Reddy represented Medak Assembly Constituency from 1978-83. He was also elected as Member of the then Andhra Pradesh Legislative Council from Assembly Constituency in 1964 and 1970. He was interested in welfare of educational institutions, farmers and downtrodden. He did lot of service for the development of his Constituency.

He died on 2nd August, 2004.

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బాది రెడ్డి అప్పన్న దొర గారి మృతి పట్ల

2) This House places on record its deep sense of sorrow at the demise of Sri Badireddy Appanna Dora, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Badireddy Appanna Dora represented Burugupudi Assembly Constituency of East Godavari District during 1989 to 1994. Earlier he was Chairman, Agriculture Development Bank, Rajahmundry from 1982 to 1985 and Director, District Cooperative Marketing Society, Rajahmundry from 1975 to 1978. He tried to protect the interests of agriculturists.

He was ailing for some time and passed away on 14th December, 2004. He was 62 years old.

We shall observe two minutes silence as a mark of respect to the departed souls.

(The House then observed silence nem con for two minutes)

మ.12.40

MR. SPEAKER: Now Zero Hour. D.Narendra Kumar Garu.. I am in Zero Hour. Let us finish Zero Hour. After break, when we come back then any other issue will be taken. Bills will be there. I made myself clear.

(Interruptions)

MR.SPEAKER: After Zero Hour I will allow. This is the agenda before the House. Let us take up Zero Hour. After Zero Hour we will take it up.

( Interruptions )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రెండు నిమిషాల పాటు ఓపిక పట్టమని గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. విజయవాడ కమీషనరేట్‌కి సంబంధించి మా పార్టీ నగర కార్యదర్శి, సిపిఐ., పార్టీ నాయకుడైన బాబురావు మీద పత్రికలలో వస్తున్నటువంటి విషయాలను చూస్తే ఇప్పుడు వున్న పరిస్థితులలో ........

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, వారికి ఈ రోజు కొత్త కాదు, మొత్తం తొమ్మిది రోజులలో మూడు రోజుల నుండి అదే పని. అధ్యక్షా, బాబురావు రౌడీ షీటర్ అనే పద్ధతులలో విజయవాడ కమీషనరేట్‌లో వేసినందున వారంతా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి గారు సభలో వున్నందున దానిని ఒకసారి పరిశీలన చేస్తే ఈ రకమైన అలజడులకు వ్యతిరేకంగా చేసినవి అవి. ఈ రకమైన అలజడికి ముందు......

( అంతరాయం )

MR. SPEAKER : Let him complete. వారిని పూర్తిచేయనివ్వండి. What is this?

(Interruptions)

MR. SPEAKER: Tea Break for ten minutes.

(The House then adjourned for ten minutes for Tea Break, at 12.44 p.m.)

**(టి విరామనాంతరం సభ మ. 1.12 నిముషు ములకు ప్రారంభమయ్యింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR. SPEAKER: I request all of you to kindly resume your seats.

శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, మాకు టైం ఇస్తే, రెండు నిమిషాల్లో అయిపోతుంది కదా!

MR. SPEAKER: Zero Hour is over. Now, I have to take up .........

SRI T. Devender Gound: Before that ....

MR. SPEAKER: Please take your seat. The issue ...... దయచేసి కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, నేను లేవనెత్తిన అంశం ప్రధానంగా ఈ యొక్క హౌస్‌కి సంబంధించిన విషయం.

MR. SPEAKER: This is also connected with the business of the House.

SRI T. DEVENDER GOUD: We co-operated with you. మేము ఎప్పుడూ కూడా హౌస్ యొక్క బిజినెస్‌కు అడ్డు పడలేదు. ఇది చాలా బర్నింగ్ ఇశ్యూ. కాబట్టి ఈ హౌస్ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో ఉదయం నుండి ప్రయత్నిస్తున్నాము. మీరు చూస్తున్నారు కదా!

MR.SPEAKER: Please bear with me. క్వశ్చన్ అవర్ తరువాత జీరో అవర్. జీరో అవర్ ఇశ్యూ తరువాత టీ బ్రేక్ ఇచ్చాము. The issue before the House is 304 ............

శ్రీ టి. దేవేందర్ గౌడ్: సార్, నేను చెప్పాను. It is totally related to the debate. ఆరేడు రోజుల నుండి ఈ హౌస్‌లో జరిగిన డిబేట్‌కు సంబంధించిన అంశం గురించి ఇక్కడ చెబుతున్నాను.

MR. SPEAKER: That matter has been closed.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: డిబేట్ సమయంలో 27 కోట్లని చెప్పారు. బయటేమో ..........................

MR. SPEAKER: I am sorry, that issue has been closed. I made my point very clear. Kindly understand me. I am sorry. I cannot give you.

శ్రీ ఇ. దయాకర్ రావు: ప్రభుత్వం ఎందుకు భయపడుతుంది?

మిస్టర్ స్పీకర్: నేను నిన్నే చెప్పాను. మీరు వేరే ఫార్మ్‌లో రండి. I will permit you to speak. The only thing has been closed. ఇశ్యూ క్లోజ్ అయిపోయింది. అటువైపు కాని ఇటువైపు కాని that matter is closed. క్లోజ్ అయిన ఇశ్యూ మీద మీరు మాట్లాడతానంటే I will not permit you. Let us go to the business.

శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, అనుమతివ్వండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: పర్మిట్ చెయ్యండి.

MR. SPEAKER: Devender Gound garu, you are a responsible Legislator and you know as to how the business is run. ఇప్పుడు 304, షార్ట్ డిస్కషన్ ఉన్నాయి. ఆ రెండింటిలో ఏదో ఒకటి చెప్పండి. క్లోజ్ అయిన ఇశ్యూని I cannot open. Please understand the things. నేను నిన్న మీకు చాలా స్పష్టంగా చెప్పాను. సుమారు ఏడు గంటల చర్చ, మూడు గంటల రిప్లై మొత్తం పది గంటల చర్చ అయ్యింది. దాని పైన ఇంకా ఏదైనా ఇశ్యూ ఉంటే వేరే నోటీసు ఇవ్వండని చెప్పాను. You have to come with a special notice.

శ్రీ ఇ. దయాకర్ రావు: క్వశ్చన్ అవర్ మూడు గంటలు నడిచింది.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు 304 ఉంది. షార్ట్ డిస్కషన్ ఉంది. వాటిపై మీరు మాట్లాడాలంటే చెప్పండి. I can take it.

**(" We want justice" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి స్లోగన్స్)**

MR. SPEAKER: Today is the last day. 304ని తీసుకుందాము. అంతేకాని క్లోజ్ అయిన ఇశ్యూని మాత్రం ఎలా చెయ్యను. వేరే ఫార్మ్‌లో రమ్మని చెప్పాను కదా!

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా స్లోగన్స్ చెబుతూనే ఉన్నారు)

MR. SPEAKER: Kindly understand me. జీరో అవర్ మనకు లేదు. That is over. షార్ట్ డిస్కషన్‌ని తీసుకుందాము.

(Repeated requests from the Chair were unable pacify the Telugu Desam Party Members)

MR. SPEKER : If this is the case, I am going to present statistics to the House and later adjourn it Sine Die.

(Repeated Interruptions)

## పన్నెండవ శాసనసభ రెండవ సమావేశపు గణాంక వివరములు

MR. SPEKER :Andhra Pradesh Legislative Assembly's statistics for the second meeting started from 21-06-2004 to 29-07-2004.

| | | |
|---|---|---|
| Number of days | --- | 9days |
| Number of hours | --- | 55 hours 08 minutes |
| Number of Starred Questions answered (Orally) | --- | 82 |
| Number of Unstarred Questions answered | --- | 75 |
| Number of Short Notice Questions answere | --- | 14 |
| Number of Supplementaries answered | --- | 349 |
| Notice 304 ____ and statement made by the ministers | --- | 2 |
| Number of answers to starred placed on the table of the House on 17-12-2004 | --- | 130 |
| Number of answers to Unstarred Questions placed on the table of the House on 17-12-2004 | --- | 26 |
| Number of answers to Short Notice Questions placed on the table of the House | --- | 16 |
| Number of speeches made by the members | --- | 55 |
| Number of statements made by the ministers | --- | 6 |
| Number of Bills introduced | --- | 7 |
| Number of Bills passed | --- | 5 |
| Number of Short Discussions | --- | 1 |
| Number of Committee reports laid on the table of the House | --- | 9 |
| Number of Adjournment Motions Received and Disallowed | --- | 43 |

**PARTY-WISE POSITION IN THE ASSEMBLY AS ON 29-072004:**

| | | |
|---|---|---|
| I.N.C. | --- | 185 |
| T.D.P. | --- | 46 |
| T.R.S. | --- | 26 |
| C.P.I.(M) | --- | 09 |
| C.P.I.(I) | --- | 06 |
| M.I.M. | --- | 05 |
| B.J.P. | --- | 02 |
| Janata Party | --- | 02 |
| B.S.P. | --- | 01 |
| S.P. | --- | 01 |
| Independents | --- | 11 |
| Vacant (including one To be nominated) | --- | 1 |
| TOTAL | = | 295 |

MADAM SPEAKER: With the permission of the House, I would adjourn the House *sine die*.

(The House then adjourned *sine die* at 1.25 P.M.)